పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 157 | ఆదివారం 22-3-2026 | పేజీలు 12 | వెల 5/-

## పశ్చిమాసియాలో శాంతి నెలకొనాలి

### ఇరాన్ అధ్యక్షుడితో భారత ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, మార్చి21: మీడియా టుడే



పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా చమురు, సహజవాయు మౌలిక వసతులపై దాడులు జరగటం, స్వేచ్ఛాయుత నౌకా రవాణాకు ఆటంకాలు ఏర్పడటంపై ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. వీలైనంత త్వరగా ఈ ప్రాంతంలో శాంతి, సుస్థిరత నెలకొనాలని ఆకాంక్షించారు. ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌తో మోదీ శనివారం ఫోన్‌లో మాట్లాడారు. ఆయనకు రంజాన్ పండగతోపాటు ఇరాన్ నూతన సంవత్సరం నవ్‌రోజ్ శుభాకాంక్షలు తెలిపారు. యుద్ధంలో భాగంగా చమురు, సహజవాయు క్షేత్రాలు, రిఫైనరీలు, ఇతర మౌలిక వసతులపై దాడులు చేయటాన్ని మోదీ ఖండించారు. ఈ ప్రాంతంలోని కీలకమైన చమురు రవాణా మార్గాల్లో స్వేచ్ఛాయుగ నౌకా రవాణా అత్యంత కీలకమని పెజెష్కియాన్‌కు చెప్పినట్లు మోదీ ట్వీట్ చేశారు. ఇరాన్‌లోని భారతీయులకు ఇబ్బందులు లేకుండా కాపాడుతున్నందుకు పెజెష్కియాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని సమస్యలకు చర్చలే పరిష్కారమనే విధానానికి భారత్ కట్టుబడి ఉంటుందని మోదీ స్పష్టం చేశారు. గత నెల 28న యుద్ధం ప్రారంభమైన తర్వాత ఈ ఇద్దరు నేతలు ఫోన్‌లో మాట్లాడుకోవటం ఇది రెండోసారి. ఈ నెల 12న మోదీకి పెజెష్కియాన్ ఫోన్ చేసి యుద్ధ పరిస్థితిని వివరించారు.

# డీగో గార్సియాపై గురి!

## 4 వేల కి.మీ. దూరంలోని అమెరికా, బ్రిటన్ స్థావరంపైకి ఇరాన్ క్షిపణులు

**ఇప్పటివరకూ తెలిసిన మేరకు ఇరాన్ క్షిపణుల గరిష్ఠ సామర్థ్యం 2 వేల కిలోమీటర్లే!**

**జెరూసలేంలోని అల్‌అక్సా మసీదు సమీపంలో**

**క్షిపణి దాడి.. బాగ్దాద్‌లోని అమెరికా బేస్‌లో పేలుళ్లు**

**ఇరాన్ నతాంజ్ అణుకేంద్రంపై అమెరికా దాడులు**

**ఇజ్రాయెల్ ఎఫ్-16ను కూల్చేశాం: ఐఆర్‌జీసీ**

**దాడి నిజమేగానీ విమానం కూలలేదు: ఇజ్రాయెల్**

**హోర్ముజ్‌పై సడలుతున్న ఇరాన్ పట్టు: అమెరికా**

**జలసంధిని తెరవండి.. ఇరాన్‌కు 22 దేశాల విజ్ఞప్తి**



దుబాయ్,మార్చి 21: మీడియాటుడే

అమెరికా, యూకేల ఉమ్మడి ప్రతిష్ఠాత్మక సైనిక స్థావరం డీగో గార్సియాపైకి ఇరాన్ రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. అందులో ఒకటి మధ్యలోనే కూలిపోగా, మరొకదానిని క్షిపణి రక్షణ వ్యవస్థలు అడ్డుకుని, ధ్వంసం చేశాయి. అమెరికా రక్షణ శాఖ ఉన్నతాధికారులను ఉటంకిస్తూ వాల్‌స్ట్రీట్ జర్నల్ ఈ అంశంపై కథనం ప్రచురించింది. బ్రిటన్ కూడా ఈ క్షిపణి దాడులను ధ్రువీకరించింది. ఇరాన్ క్షిపణులు ప్రయోగించడం కొత్తేమీ కాకపోయినా ఏకంగా 4 వేల కిలోమీటర్ల దూరం వెళ్లే సామర్థ్యం ఉండటం కలకలం రేపుతోంది. ఇప్పటివరకు తెలిసిన మేరకు ఇరాన్ క్షిపణుల గరిష్ఠ సామర్థ్యం 2 వేల కిలోమీటర్లే కావడం గమనార్హం. ఈ క్షిపణి దాడులతో పశ్చిమాసియాలోని యుద్ధం హిందూ మహాసముద్రానికీ విస్తరించినట్టేనన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. హిందూ మహాసముద్రం మధ్యలో ఉన్న డీగో గార్సియా స్థావరం అత్యంత కీలకమైనది. అక్కడ అమెరికాకు చెందిన ప్రతిష్ఠాత్మక బీ-2 బాంబర్లు సహా అత్యాధునిక మిలిటరీ, రక్షణ వ్యవస్థలు ఉన్నాయి. ఇప్పటి వరకు ఇరాన్ వద్ద ఉన్న క్షిపణుల్లో ఖోరామ్‌షెహర్-4 క్షిపణి అత్యధికంగా 2 వేల కిలోమీటర్ల వరకు లక్ష్యాలను ఛేదించగలదనే డేటా మాత్రమే ఉంది. అవి మొత్తం పశ్చిమాసియాతోపాటు తూర్పు యూరప్‌లోని కొన్ని దేశాల వరకు చేరుకోగలవని అంచనా. కానీ డీగో గార్సియాపైకి ప్రయోగంతో.. ఇరాన్ క్షిపణుల అసలు సామర్థ్యం ఎంత అనే చర్చ జరుగుతోంది. భారతదేశానికి దక్షిణంగా హిందూ మహాసముద్రం మధ్యలో ఉన్న డీగో గార్సియా దీవి (చాగోస్ ఐలాండ్స్‌లో భాగం) ఇరాన్ నుంచి సుమారు 4 వేల కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇరాన్ క్షిపణి అక్కడి వరకు చేరుకుందంటే.. అది ఇంటర్మీడియట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణి (ఐఆర్‌బీఎం) అని విశ్లేషకులు చెబుతున్నారు. అంటే ఈ క్షిపణి అటు బ్రిటన్‌లోని లండన్ వరకు చేరుకోగలదని, చాలా వరకు యూరప్ దేశాలపై దాడి చేయగలదని అంటున్నారు. నిజానికి ఇరాన్ ఇటీవలి కాలంలో అంతరిక్ష ప్రయోగాల్లో పురోగతి సాధించింది. రాకెట్లతో ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపింది. ఆ రాకెట్ సాంకేతికతలను వినియోగించుకుని.. 4, 5 వేల కిలోమీటర్లకుపైగా సామర్థ్యమున్న ఖండాంతర క్షిపణులను (ఐసీబీఎం)లను ఇరాన్ అభివృద్ధి చేస్తోందని అమెరికా గతంలోనే పేర్కొంది కూడా.

**ఇరాన్‌ది అవివేకపూరిత చర్య: యూకే**

డీగో గార్సియాపై ఇరాన్ క్షిపణి దాడులను యూకే ఖండించింది. అది అవివేకపూరిత చర్య అని మండిపడింది. ఆ దాడులు విఫలమయ్యాయని పేర్కొంది. యూకే స్థావరాలపై ఇరాన్ దాడులు, హోర్ముజ్ జలసంధి మూసివేత వంటివి బ్రిటన్‌కు, మిత్ర దేశాల ప్రయోజనాలకు నష్టకరమని పేర్కొంటూ యూకే రక్షణ శాఖ ప్రకటన విడుదల చేసింది. అయితే ఆ క్షిపణులు ఎంత సమీపంలోకి వచ్చాయి? ఎలా కూల్చారు? ఏమైనా నష్టం జరిగిందా అన్న వివరాలను వెల్లడించలేదు. ఇరాన్‌పై యుద్ధంలో యూకే నేరుగా పాల్గొనకపోయినా.. తమ దేశంలోని బేస్‌లను, ఉమ్మడి స్థావరమైన డీగో గార్సియాను ఇరాన్‌పై దాడికోసం వినియోగించుకునేందుకు ఇటీవలే అమెరికాకు అనుమతించింది. ఈ క్రమంలో డీగో గార్సియాపై ఇరాన్ క్షిపణి దాడులకు ప్రయత్నించింది.

## 6 గ్యారంటీలపై ప్రైవేటు బిల్లు పెడతాం: కేటీఆర్

హైదరాబాద్, మార్చి 21 మీడియా టుడే



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు కోసం ప్రైవేటు మెంబర్ బిల్లును ఉభయసభల్లో పెట్టడానికి బీఆర్ఎస్ సన్నద్ధమైంది. మాజీ అడ్వకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సారథ్యంలో ఆ పార్టీ నేతలు సోమ భరత్, మోహన్‌రావు, వినోద్ కుమార్, ప్రొఫెసర్ శ్రవణ్ శనివారం తెలంగాణ భవన్‌లో సమావేశమయ్యారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల అమలుపై విఫలమైనందుకే ప్రైవేటు బిల్లును శాసనసభ, శాసన మండలిలో ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికే ప్రైవేటు బిల్లును ప్రవేశ పెడుతున్నట్లు కేటీఆర్ మీడియాకు చెప్పారు.

## రేపు అసెంబ్లీ ముట్టడి: బీజేపీ

హైదరాబాద్, మార్చి21:

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ సోమవారం అసెంబ్లీ ముట్టడి నిర్వహించనున్నట్లు బీజేపీ వెల్లడించింది. ఇందులో నిరుద్యోగులు, రైతులు, పేదలు పాల్గొంటారని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్‌గౌడ్, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య తెలిపారు. ప్రజాహక్కుల సాధన కోసం దీనిని చేపట్టినట్లు పేర్కొన్నారు. శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వారు మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్యం చూపుతోందన్నారు. కేంద్ర పథకాలకు రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడం లేదని ఆరోపించారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలకు సైతం నిధులివ్వడం లేదన్నారు.



# ఫాంహౌస్ కేసులో డ్రగ్స్ సప్లయర్ అరెస్ట్!

**శనివారం తెల్లవారుజామున హైదరాబాద్‌లో అదుపులోకి.. రహస్యంగా విచారణ!**

**రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌కు 24 సార్లు డ్రగ్స్ సరఫరా చేసినట్లు ప్రాథమికంగా వెల్లడి**

**డ్రైవర్ శరత్, అభిషేక్ మధ్య సాన్నిహిత్యం.. డ్రగ్స్ మూలాలపై లోతుగా సిట్ దర్యాప్తు**

**ఈ కేసులో మిగతా ఆరుగురు నిందితులనూ శనివారం రాత్రిదాకా విచారించిన సిట్**

**రోహిత్‌రెడ్డి ఫాంహౌస్ సీజ్‌కు రంగం సిద్ధం చేసిన రెవెన్యూ అధికారులు**

**అసైన్డ్ భూమి కొని ఫాంహౌస్ నిర్మాణం.. రికార్డుల్లో ఇప్పటికీ అసైనీ జంగయ్య పేరే**



రంగారెడ్డి, మార్చి 21 : మీడియా టుడే

మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ పార్టీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. నిందితులకు డ్రగ్స్ సరఫరా చేసిన సప్లయర్ అభిషేక్ సింగ్‌ను పోలీసులు హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు. శనివారం తెల్లవారుజామున అతణ్ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అయితే అతని అరెస్టును పోలీసులు అధికారికంగా ఇంకా ధ్రువీకరించలేదు. రహస్య ప్రాంతంలో అతణ్ని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో అరెస్టయిన మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి స్నేహితుడు కౌశిక్ రవి.. డ్రగ్స్‌ను తానే సిమ్లా నుంచి కొనుగోలు చేసి ఇక్కడకు తీసుకొచ్చినట్లు ఇంతకుముందు చెప్పాడు. అయితే తరువాత జరిగిన విచారణలో ఈ డ్రగ్స్‌ను హైదరాబాద్‌లోనే అభిషేక్ సింగ్ అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నుంచి కొనుగోలు చేసినట్లు బయటపడింది. డ్రగ్స్ పార్టీ జరిగిన రోజు రోహిత్‌రెడ్డి డ్రైవర్ సిల్వేరి శరత్ ఔటర్ రింగురోడ్డు సమీపంలో అభిషేక్ సింగ్‌ను కలిసి డ్రగ్స్ తీసుకొచ్చినట్లు విచారణలో వెల్లడైంది. దీంతో అభిషేక్ సింగ్‌కు రోహిత్‌రెడ్డి డ్రైవర్ శరత్‌కు సన్నిహిత సంబంధాలున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ తరుచూ ఫోన్‌లో మాట్లాడుకున్నట్లు కాల్ డేటా ద్వారా తేల్చారు. కాగా, ఈ నెల 14న జరిగిన పార్టీకి మాత్రమే కాకుండా.. అభిషేక్ సింగ్ ఇప్పటికి 24 సార్లు రోహిత్‌రెడ్డి ఫాంహౌస్ లో జరిగిన పార్టీలకు డ్రగ్స్ సరఫరా చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో నిర్ధారణ అయింది. ప్రస్తుతం సిట్‌తోపాటు ఎస్‌వోటీ బృందం కూడా అభిషేక్ సింగ్ నుంచి సమాచారం రాబడుతున్నట్లు, అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా కొన్ని టీమ్‌లు విచారణ నిమిత్తం పలు ప్రాంతాలకు వెళ్లినట్లు తెలిసింది. మరోవైపు ఈ కేసులో మిగతా నిందితులైన ఆరుగురిని శనివారం రాత్రి వరకు శంషాబాద్‌లో సిట్ బృందం విచారించింది. అభిషేక్ సింగ్ నుంచి ఇంకా ఎవరెవరు డ్రగ్స్ కొనుగోలు చేశారనే విషయంపైనా సిట్ దృష్టి సారించింది. ఈ మేరకు అభిషేక్ సింగ్ సెల్‌ఫోన్ డేటాను విశ్లేషిస్తున్నారు. మొయినాబాద్ ఫాంహౌస్ కాల్పులు, డ్రగ్స్ కేసు విచారణలో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నారు. గతంలో ఎమ్మెల్యేల కొనుగోలు కేసు కూడా ఈ ఫాంహౌస్ కేంద్రంగానే నడిచింది. కాగా, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేసు నమోదు చేసి విచారణకు ఆదేశించింది. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం విదేశాల నుంచి తీసుకొచ్చిన ఫోన్ ట్యాపింగ్ పరికరాలను కొన్నింటిని ఈ ఫాంహౌస్‌లోనే దాచినట్లు ఆరోపణలు రావడంతో నామమాత్రపు సోదాలు చేశారు. అయితే ఇప్పుడు డ్రగ్స్ కేసు విచారిస్తున్న పోలీసులు ఫోన్ ట్యాపింగ్ పరికరాలపై కూడా మళ్లీ ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా.. కాల్పులు, డ్రగ్స్ కేసులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ప్రధాన నిందితుడు రోహిత్‌రెడ్డితోపాటు రితీశ్‌రెడ్డి, నమిత్ శర్మల కస్టడీ కోరుతూ పోలీసులు వేసిన పిటిషన్‌పై ఉప్పరిపల్లి కోర్టు సోమవారం తీర్పు వెలువరించనుంది. ఈ పిటిషన్‌పై గత బుధవారం వాదనలు జరగగా.. తీర్పును కోర్టు రిజర్వు చేసింది. అయితే కస్టడీకి అనుమతి రాగానే విచారణ వేగవంతం చేసేందుకు సిట్ బృందం సిద్ధంగా ఉంది. కాగా, మొయినాబాద్ డ్రగ్స్ పార్టీకి కేంద్ర బిందువుగా ఉన్న తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌ను సీజ్ చేసేందుకు రెవెన్యూ అధికారుల రంగం సిద్ధం చేశారు. ఫాంహౌస్‌కు సంబంధించిన భూమి వివరాలు ఇవ్వాలని పోలీసులు ఇటీవలే రెవెన్యూ అధికారులను కోరగా.. వారు రికార్డులను పరిశీలించి నివేదిక సిద్ధం చేశారు. మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ రెవెన్యూ సర్వే నంబర్ 177/33లో 3-39 ఎకరాల్లో రోహిత్‌రెడ్డి ఫాంహౌస్ ఉంది. అయితే ఈ భూమిని అజీజ్‌నగర్‌కు చెందిన అంతంగారి జంగయ్యకు ప్రభుత్వం 1961-62 సంవత్సరంలో 3-29 ఎకరాలు అసైన్ చేసింది. దీనిని 2006లో రోహిత్‌రెడ్డి కొనుగోలు చేసి తన తండ్రి విఠల్‌రెడ్డి పేరిట రిజిస్ట్రేషన్ చేయించాడు. కానీ, అది అసైన్డ్ భూమి కావడంతో రిజిస్ట్రేషన్ జరిగినా మ్యుటేషన్ కాలేదు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డుల్లో (భూభారతి పోర్టల్‌లో సైతం) అసైనీ అంతంగారి జంగయ్య పేరే ఆ భూమి ఉందని రెవెన్యూ అధికారులు తెలిపారు. మరోవైపు ఫాంహౌస్ సీజ్ చేస్తే న్యాయపరమైన చిక్కులు రాకుండా అందుకనుగుణంగా నివేదిక సిద్ధం చేసినట్లు సమాచారం. సిట్ నుంచి లేఖ వచ్చిన వెంటనే ఫాంహౌస్‌ను సీజ్ చేయడం ఖాయమని అధికారులు చెబుతున్నారు. నేడో రేపో ఆదేశాలు వస్తాయని అంటున్నారు. ఫాంహౌస్‌ను ఇప్పటికే పోలీసులు అధీనంలోకి తీసుకున్నారు.

## మా శ్రమ ఫలితమే.. నర్మెట్టలో పామాయిల్ ఫ్యాక్టరీ : హరీశ్

సిద్దిపేట, మార్చి 21 మీడియా టుడే



తమ శ్రమ ఫలితంగానే సిద్దిపేట జిల్లా నర్మెట్టలో రూ.300 కోట్లతో పామాయిల్ ఫ్యాక్టరీ సిద్ధమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అన్నారు. "మాదేమో శ్రమ ఫలితమైతే మీదేమో శిలాఫలకాల వంతా?" అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఆదివారం ముఖ్యమంత్రి సిద్దిపేట పర్యటన నేపథ్యంలో శనివారం హరీశ్‌రావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిద్దిపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులను రద్దు చేశారని, రుణమాఫీ, రైతుభరోసాలో లోపాలున్నాయని వివరిస్తూ.. ఆయన బహిరంగ లేఖను విడుదల చేశారు. తన లేఖకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.

# వచ్చే కార్పొరేషన్ ఎన్నికలు సెమీ ఫైనల్

**అసెంబ్లీ ఎన్నికలు ఫైనల్**

**మూడు కార్పొరేషన్లపై కాషాయ జెండా ఎగురవేయాలి**

**డివిజన్ అధ్యక్షుల సమావేశంలో బీజేపీ నేతల పిలుపు**



హైదరాబాద్ మార్చి 21 మీడియాటుడే

రానున్న హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల ఎన్నికలు బీజేపీకి సెమీ ఫైనల్ అని, వచ్చే అసెంబ్లీ ఎన్నికలు ఫైనల్ అని బీజేపీ నేతలు అన్నారు. మూడు కార్పొరేషన్ల ఎన్నికలను పార్టీ చాలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, మూడుచోట్లా కాషాయ జెండా ఎగురవేసేలా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు లక్ష్యం కావాలన్నారు. శనివారం సికింద్రాబాద్‌లోని క్లాసిక్ గార్డెన్‌లో జీహెచ్ఎంసీ పరిధిలోని జిల్లాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, పదాధికారులు, క్రియాశీల సభ్యులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, పార్టీ నిర్వాహక కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు డాక్టర్ లక్ష్మణ్, ఈటల రాజేందర్, రఘునందనరావు తదితరులు పాల్గొన్నారు. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలని, బస్తీలు, కాలనీల సమస్యలను గుర్తించి పరిష్కారానికి పనిచేయాలని నాయకులు సూచించారు. వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో టికెట్లు ఆశించేవారిపై సర్వే చేయిస్తామని చెప్పారు. ప్రజల్లో ఆదరణ, అభిమానం ఉండి, గెలిచే అభ్యర్థులకే టికెట్ కేటాయిస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రోహింగ్యాలు, బంగ్లాదేశ్ వంటి ఇతర దేశాల నుంచి అక్రమంగా వచ్చిన వారు ఓటు నమోదు చేయించుకున్నారని, ఒక్కో ఇంటిలో 30 నుంచి 40 ఓట్లు ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. కార్పొరేషన్, అసెంబ్లీ ఎన్నికల నాటికి గ్రేటర్ హైదరాబాద్‌లో దొంగ ఓట్లు లేని ఓటర్ల జాబితా ఉండేలా చూడాలని సూచించారు.

# రాష్ట్రాభివృద్ధిలో మహిళా సాధికారతే కీలకం

## -మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 21 :**
రాష్ట్ర అభివృద్ధిలో మహిళా సాధికారతే అత్యంత కీలకమని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శనివారం తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న వివో భవనం పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూమహిళా సాధికారతపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న రేవంత్ ప్రభుత్వం మహిళా గ్రూపులకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నదని, ఇప్పటి వరకు మూడు పర్యాయాలు వడ్డీ లేని రుణాలు అందించినట్టు చెప్పారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం బడ్జెట్లో మహిళా సంఘాలకు పెద్ద పీట వేసిందన్నారు. రాష్ట్రంలో కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్హోత్ర, పర్లపల్లి గ్రామ సర్పంచ్ సూరం స్వప్న మహేందర్, ఉప సర్పంచ్ గొట్టుముక్కుల సంపత్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ శ్రీలత,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదగోని లక్ష్మీనారాయణ గౌడ్, పర్లపల్లి గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు కాసర్ల సంపత్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, గోగూరి నరసింహారెడ్డి, మామిడి అనిల్ కుమార్, బుదారపు శ్రీనివాస్, పిట్టల రవి తదితరులు పాల్గొన్నారు.

**బ్యాంక్వేట్ హాల్ ప్రారంభం**
తిమ్మాపూర్ మండలం ఇందిరానగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పీసీఆర్ బ్యాంక్వేట్ హాల్ ను శనివారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మండల రమేష్, కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, బుదారపు శ్రీనివాస్, మామిడి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి రంజాన్ ప్రతీక



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 21 :**
ముస్లింల పవిత్ర మాసంలో జరుపుకునే రంజాన్ పండుగ లౌకికవాదానికి,మత సామరస్యానికి ప్రతీక అని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం ఈద్ - ఉల్ - ఫితర్ రంజాన్ సందర్భంగా ఆయన మానకొండూర్ మండల కేంద్రంలో ముస్లిం సోదరులను కలిసి అలయ్ బలయ్ తీసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ మత సామరస్యంతోనే హిందు, ముస్లింలలో పరస్పర శాంతి, సహనం, సౌభ్రాతృత్వం, ప్రేమాభిమానాలను వెల్లివిరుస్తాయన్నారు. ఇందుకు రంజాన్ పండుగ దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు క్రమశిక్షణతో చేసే ప్రార్థనలు, దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. . ఈ పండుగ ప్రతి ఇంటా ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని, అల్లాహ్ కరుణా కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, మైనార్టీ నాయకులు ఇర్ఫాన్, తాజ్, మహమూద్, ఆసిఫ్, ముఖీద్, జావిద్, అఫ్జల్, అంకూస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుపు ప్రేమ్ కుమార్, తాళ్లపల్లి నరేష్, కోండ్ర శ్రీనివాస్ రెడ్డి,ఆర్ తిరుపతి, కానిగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్స్ "గో యాత్ర 2026 - మిషన్ హిల్స్" ను

# ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో ప్రారంభిస్తోంది



**మీడియా టుడే షాద్ నగర్ మార్చి21**
స్థానిక దేశీ గోవులను రక్షించడం మరియు గ్రామీణ జీవనోపాధిని స్థిరంగా అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తున్న గోపాల్స్ సంస్థ, గో యాత్ర 2026 – – మిషన్ హిల్స్ ను ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో మార్చి 14 నుండి మార్చి 22, 2026 వరకు నిర్వహిస్తోంది.ఈ యాత్ర యొక్క ప్రధాన లక్ష్యం హిల్స్ అనే భావనపై అవగాహన కల్పించడం.హీల్ అంటే సహజ వైద్యం, పర్యావరణ పరిరక్షణ, సహజ వ్యవసాయం,సహజ జీవన విధానం. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ప్లాస్టిక్ రహిత గ్రామాలు, స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం, మరియు గోమయ ఆధారిత ఉత్పత్తుల వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం గోపాల్స్ లక్ష్యంగా పెట్టుకుంది.ఈ యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశ్యం గో చేతన ఉద్యమాన్ని బలోపేతం చేయడం మరియు గో గ్రామాలు గోవుల ఆధారిత గ్రామాలు అభివృద్ధి చెందేలా ప్రోత్సహించడం. ఇది పర్యావరణ సమతుల్యత, సాంప్రదాయ జ్ఞానం మరియు గ్రామీణ సాధికారతకు దోహదం చేస్తుంది.... ఇందులో భాగంగా మోతీగనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ సహజ జీవన విధానం, గో అధరిత వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, సహజ వైద్యం అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది....

**శ్రీ జగద్గురు పంచాచార్య వీరశైవ ఆగమ పాఠశాల**
కిషన్ నగర్ లో వేదం చదివే విద్యార్థులకు శ్రీశ్రీ సంగయ్య గురువు గారి ఆధ్వర్యంలో గోమయ్య భస్మం తయారు చేయు విధానం గురించి నేర్పిస్తూ విరిజ హోమం నిర్వహించడం జరిగింది.గోపాల్స్ సంస్థ అధ్యక్షులు శ్రీ రామసుబ్రహ్మణ్యం, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శివకుమార్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు గడ్డల మల్లేష్ తోట శివశంకర్ మరియు శివాజీ యూత్ మోతీగనాపూర్ యువకులు పాల్గొనడం జరిగింది....

# ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా అమెరికా యుద్ధాలు, నిరంకుశత్వాలపై నిరసన

## -ఘనంగా కరీంనగర్‌లో ప్రపంచ కవితా దినోత్సవం




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 21. :**
అమెరికా సామ్రాజ్య వాదం పెచ్చు పెరిగిపోయిందని, భూగోళ వినాశనానికి కంకణం కట్టుకుందని, యుద్ధాలను కవ్విస్తూ పంచభూతాలను నాశనం చేస్తోందని, మానవత్వాన్ని మరిచి అమానుష్యంగా ప్రవర్తిస్తోందని, ఇజ్రాయిల్ తొ కలిపి ఇరాన్ పై దాడి చేసి, పశ్చిమాసియాను చమురు సంపదలను అతలాకుతలం చేసిందని శనివారం నాడు కరీంనగర్ లో కోటా హైస్కూల్ లో జరిగిన ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు తమ నిరసనలను వ్యక్తం చేస్తూ కవిత్వాలు చదివారు. విశ్వ సాహితీ కళా వేదిక, శరత్ సాహితీ కళా స్రవంతిల సంయుక్తాధ్వర్యంలో జరిగిన కవి సమ్మేళనానికి ముఖ్య అథితులుగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు సిహెచ్. విజయకుమార్, ప్రముఖ ఆర్కిటెక్ట్ కోల అన్నారెడ్డి, కోటా గ్రూప్స్ విద్యాసంస్థల అధినేత డా. డి. అంజిరెడ్డి హాజరై, కవులకు ప్రపంచ కవితా దినోత్సవ శుభాకాంక్షలు అందజేశారు. డా. విజయకుమార్ మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్య వాదాన్ని ఖండిస్తూ, సర్వమానవ సౌభాతృత్వం వెల్లి విరియాలని, ప్రజాస్వామ్య పంథాలో అన్ని దేశాలు నడవాలని, ప్రపంచ శాంతి వర్థిలాలని కోరుతు కవితను వినిపించారు. కవిసమ్మేళనానికి ప్రముఖ కవి, విశ్వసాహితీ కళా వేదిక అధ్యక్షులు వెలుమల జైపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. పలువురు పాల్గొన్న ఈ కవిసమ్మేళనానికి శరత్ సాహితీ కళాస్రవంతి అధ్యక్షుడు డా. సబ్బని లక్ష్మీనారాయణ, కార్యదర్శి సంకేపల్లి నాగేంద్రశర్మలు గౌరవ అతిథులుగా హాజరై, తమ కవితలను వినిపించారు. 1999 లో మార్చి 21వ తేదీన ప్రపంచ కవితా దినోత్సవం జరపుకోవాలని యునెస్కో పిలుపునిచ్చింది. 27వ ప్రపంచ కవితా దినోత్సవం సందర్భం గొప్పదని కళావేదిక గౌరవ అధ్యక్షులు డా. సబ్బని లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కవి సమ్మేళన కార్యక్రమంలో సాహితీవేత్తలు అన్నాడి గజేందర్ రెడ్డి, డా. మిరియాల శ్రీనివాస్, కమటం రమేష్ , యువ కవులు తరిగొప్పుల కుమారస్వామి, పోరండ్ల రాజేశం, కొత్తకొండ మంజుల, గుగ్గిళ్ళ జనారధనాచారి, నారాయణ రెడ్డి,అంజయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కవిత చదివిన కవులకు నిర్వాహకులు శాలువాతో సత్కరించి, సర్టిఫికేట్లను ప్రదానం చేశారు.

# ముస్లిం సోదర సోదరిమణులకు రంజాన్ శుభాకాంక్షలు

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



**నల్లగొండ, మార్చి 21 (మీడియా టుడే):**
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నల్లగొండ పట్టణంలోని మునుగోడు రోడ్డు ప్రార్థన మందిరం ఈద్గాను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈద్గా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రార్థన మందిరాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకునేందుకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రజలందరూ పరస్పర సహకారంతో శాంతి భద్రతలను కాపాడాలని ఆయన సూచించారు. నెల రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఆచరించి రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు జిల్లా ఎస్పీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పవిత్ర సందర్భంగా ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# పాలవరం: తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు

## సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్



**మీడియా టుడే ప్రతినిధి కృష్ణ మార్చి 21 కోదాడ అనంతగిరి**
అనంతగిరి మండలం పాలవరం గ్రామంలో వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్ తెలిపారు. ఇందులో భాగంగా గ్రామంలోని ప్రధాన పైపులైన్లకు మరమ్మతులు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. గ్రామస్థులు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు

# చీదెళ్ల అనిల్ లక్ష్మి దంపతులు బుల్లెట్ బైక్ కైవసం

**( మీడియా టుడే గరిడేపల్లి )**



హుజూర్నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని నేరేడుచర్ల ఫిల్టర్ కాఫీ వారు ఉగాదికి నిర్వహించిన లక్కీ డ్రా లో దిసించర్ల గ్రామానికి చెందిన శ్రీ సాయి హనుమాన్ రైస్ ఇండస్ట్రీస్ వారు చీదెళ్ల అనిల్ లక్ష్మీ దంపతులైన వారు బుల్లెట్ బైక్ గెలవడం జరిగినది నేరేడుచర్ల ఫిల్టర్ కాఫీ యాజమాన్యం నిర్వహించిన కార్యక్రమంలో వారికి నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి చీదెళ్ల అనిల్ లక్ష్మీ దంపతులను ఘనంగా శాలువాతో సత్కరించి బుల్లెట్ బైక్ అందజేయడం జరిగింది నేరేడుచర్ల ఫిల్టర్ కాఫీ యాజమాన్యం నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ తో పాటు కుటుంబ సభ్యులు రాజకీయ నాయకులు రైస్ఇండస్ట్రీ వారు నేరేడుచర్ల ఫిల్టర్ కాఫీ యాజమాన్యం అనిల్ లక్ష్మి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# సీఎం సహాయనిధి నిరుపేదలకు భరోసా

## శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 21**



కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన గొడుగు కృష్ణయ్య కు 54 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుశాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ చేతుల మీదుగా వారి కుటుంబానికి అందించారు.వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు పెద్దవరం అని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ గొడుగు బాల్ చందర్, గొడుగు ఆదర్శ్, గొడుగు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ యువ నాయకుడు తుమ్మల యుగంధర్




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : చలివేంద్రం ప్రారంభంజెడ్పీ సెంటర్ లో మా ఆటో రెగ్జిన్ వర్క్ ప్రొప్రైటర్ యాసిన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా చలివేంద్రం గ్రాండ్ గా ఓపెనింగ్ చేయడం జరిగింది.దీనిలో భాగంగా ముఖ్యఅతిథిగా తుమ్మల యుగేందర్, డిసిసి కార్పొరేషన్ చైర్మన్ దీపక్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో జెడ్పీ సెంటర్ నందు ప్రతిరోజు రద్దీగా ఉంటుందని అక్కడ ప్రజలు బాగా దాహంతో ఉంటారని ప్రజల దాహం తీర్చేందుకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ డిసిసి సెక్రెటరీ ముక్రమ అలీ ఖాన్ రాక్, జానీ, స్థానికులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

### ఎన్నారై రాఘవేందర్ గౌడ్



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 21**

కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తొంట పరిషరాములు తండ్రి బచ్చన్న అనారోగ్యంతో బాధపడుతు సొంత ఇల్లు కూడా లేక వారి పరిస్థితి అయోమయంగా మారడంతో పరుశరాములు స్నేహితుడు వారికి ఒక రూమ్ ఇల్లు కట్టడానికి.ఎన్నారై లో ఉంటున్న పరశురాములు క్లాస్మెంటు వేముల రాఘవేందర్ గౌడ్ 50వేల రూపాయలను సింగం విజయ్ గౌడ్ ద్వారా పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్, డైరెక్టర్ శివ కళ్యాణ్, గౌడుగు బాల్ చందర్,తాళ్ల సురేష్ గౌడ్, వార్డ్ నెంబర్లు బి మాణిక్యరావు, ఎండి యూసుఫ్, గౌడుగు తిరుపతయ్య, పేరే కృష్ణయ్య, వర్గాల దేవయ్య, గౌడుగు ఆదర్ష్, శివ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు,

## భక్తిశ్రద్ధలతో రంజాన్

### ఈద్గాలో ప్రార్థనలు

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**



పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించి ముస్లిం సోదరులు తొగాపూర్ మరియు సర్దఖాన్ పేట్ శివారులో ఉన్న యూసుఫ్ షా ఖాద్రి దర్గా దగ్గర ఉన్న ఈద్గాలో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. నెల రోజులు కఠిన ఉపవాస దీక్షలు ముగిసిన తర్వాత ఈ పండుగను జరుపుకుంటారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనము చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తొగాపూర్ గ్రామ సర్పంచ్ బోయిని శ్రీనివాస్ ఈద్గా చేరుకొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మజీద్ కమిటీ సభ్యులకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రంజాన్ పవిత్రమైన పండగ

### ఎస్సై రమేష్ కుమార్

### దైవచింతన సోదర భావానికి ప్రతీక రంజాన్



**మీడియా టుడే మధిర:**

దైవచింతన సోదర భావానికి ప్రతిరూపం రంజాన్ పండుగని ఎస్ఐ రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో శనివారం నిర్వహించిన రంజాన్ పండుగలోపాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పవిత్ర పండుగ మనందరి జీవితాల్లో సుఖశాంతులు ఆయురారోగ్యాలు మరియు అష్టైశ్వర్యాలు సిద్ధించాలని ఆయన అల్లాను వేడుకున్నారు. కార్యక్రమంలో ఎస్ కే జానీ పాషా, మత పెద్దలు, ముస్లిం సోదరులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ కమిటీ నియామకం పట్ల కృతజ్ఞతలు

### మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : జిల్లా కాంగ్రెస్ కమిటీని ప్రకటించినందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు. సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా కీలకమైన జిల్లా కాంగ్రెస్ కమిటీని విస్తరించినందుకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ అనాదికాలం నుండి పార్టీలో కష్టపడుతున్న అన్ని కుల,మత,వర్గాల వారీగా,ఎన్నికల వాగ్దానం బి సి డిక్లరేషన్ మేరకు ,సామాజిక, రాజకీయ నియమాలను పాటిస్తూ జాబితా తయారు చేయడమైనద ని ఆ న్నారు. ఈ సందర్భంలో జిల్లా లోని అన్ని నియోజకవర్గాల నుండి మరికొందరు ఆశావాహులు,కాంగ్రెస్ పార్టీ కొరకు మొదటి నుంచి పనిచేసినవారు ఉన్నారని ముఖ్యంగా యువకులు,మహిళలను మరొక జాబితాగా తీసుకోవాలని టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచించారు, వారి సూచన మేరకు కొద్ది రోజులలో ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి,శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి ల సలహా సూచనల మేరకు రెండవ జాబిత్ తయారు చేసి టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు పంపుతామని, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. అదే విధంగా ఈ కమిటీ ఏర్పాటుకు సహకరించిన ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మట్టా రాగమయి లకు కృతజ్ఞతలుతెలిపారు,ముందు ముందు వారి సహాయ,సహకారం ఇలాగే ఉండాలని ఆకాక్షించారు.

# కాంగ్రెస్‌లో చేరిన పర్లపల్లి సర్పంచ్ సూరం స్వప్న

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 21 :**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామ సర్పంచ్ సూరం స్వప్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ కు చెందిన స్వప్న, ఆమె భర్త మహేందర్ రెడ్డి, 1వ వార్డు సభ్యురాలు గొట్టిముక్కుల స్వరూప, 8వ వార్డు సభ్యురాలు వీరేంద్ల రజిత, 11వ వార్డు సభ్యురాలు కరివేద రవళి తోపాటు రెడ్డి సంఘం అధ్యక్షుడు గునుకుల మల్లారెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం పర్లపల్లి గ్రామంలో వివో భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేయడానికి ముందు వీరికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు స్వప్న మహేందర్ రెడ్డి ప్రభృతులు చెప్పారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేష్, బ్లాక్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, మాజీ ఎంపీపీ రాజేందర్ రెడ్డి, పర్లపల్లి ఉప సర్పంచ్ గొట్టముక్కల సంపత్ రెడ్డి, పార్టీ నాయకులు బుదారపు శ్రీనివాస్ ,గోగూరు నరసింహారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, వరాల అనిల్, పోతుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు 'ఉగాది పురస్కారాలు - 2026'

### అర్హుల నుండి దరఖాస్తులకు ఆహ్వానం - తెలుగు రాష్ట్రాల జర్నలిస్టులకు ఇది సువర్ణావకాశం

**దరఖాస్తుకు చివరి తేదీ: 04-05 -2026**

**అమరావతి/హైదరాబాద్:**

ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ, అక్షరాయుధాలతో సమాజాన్ని చైతన్యపరుస్తున్న జర్నలిస్టులను గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు పేర్కొన్నారు. ఉగాది పండుగను పురస్కరిం చుకుని, రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతిభావంతులైన జర్నలిస్టులకు ఉత్తమ తెలుగు జర్నలిస్టు పురస్కారాలు అందజేయనున్నట్లు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రంగనాయకులు మాట్లాడుతూ.. "కేవలం నిరసనలు, పోరాటాలకే పరిమితం కాకుండా, వృత్తిపరంగా జర్నలిస్టులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో 2023లో ఈ పురస్కారాల ప్రక్రియను ప్రారంభించాం. గత మూడేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, విజయవాడ నగరాల్లో విజయవంతంగా కార్యక్రమాలను నిర్వహించాం. అదే స్ఫూర్తితో ఈ ఏడాది (2026) కూడా ఈ వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించబోతున్నాం" అని వెల్లడించారు. సమాజాన్ని తన అక్షరాస్త్రాలతో చైతన్యపరిచే కలం యోధులకు ఈ పురస్కారాలు ఎంతగానో ప్రోత్సాహకరంగా ఉంటాయని అశాభావం వ్యక్తం చేసిన ఆయన రెండు తెలుగు రాష్ట్రాలలోని జర్నలిస్టులు ఈ సువర్ణావకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెండు రాష్ట్రాల నుంచి 40 విభాగాలలో వివిధ రకాల ఉత్తమ తెలుగు జర్నలిస్టులను ఎంపిక చేసి పురస్కారాలు అందించ బడ తాయని, అందుకు అర్హులైన తెలుగు జర్నలిస్టుల నుండి నామినేషన్ పత్రాలు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. అందిన దరఖాస్తులను ప్రత్యేక స్క్రీనింగ్ కమిటీ పరిశీలించి, అర్హులైన వారిని విజేతలుగా ఎంపిక చేయనున్నట్లు వివరించారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రముఖుల చేతుల మీదుగా ఈ పురస్కారాలను అందజేయబోతున్నట్లు తెలిపారు. ఆసక్తి గల జర్నలిస్టులు తమ దరఖాస్తులను, సంబంధిత ఆధారాలను జత చేస్తూ.. వాట్సప్ ద్వారా గానీ, ఇమెయిల్ ద్వారా గానీ, పోస్టల్ చిరునామా ద్వారా గానీ, ఏప్రిల్ 05, 2026 సాయంత్రం 7 గంటల లోపు పంపాల్సి ఉంటుందన్నారు. అలాగే దరఖాస్తుదారులు తాము ఏ విభాగానికి పోటీ పడుతున్నారో నామినేషన్ పత్రం పై స్పష్టంగా రాయాలని సూచించారు. వృత్తి పట్ల నిబద్ధత, అంకిత భావం కలిగిన జర్నలిస్టులకు ఈ పురస్కారాలు మరింత ఉత్తేజాన్నిస్తాయని రంగనాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



ఇట్లు..,
మీడియా కోఆర్డినేటర్,
తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం.
ఆంధ్రప్రదేశ్ ఌ తెలంగాణ. 7036602022.

# జమలాపురం శ్రీవారి ఆలయానికి పోటెత్తిన భక్తులు



**మీడియా టుడే మధిర:**

వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు శనివారం శ్రీవారి ఆలయానికి అధిక సంఖ్యలో వచ్చి మొక్కలు చెల్లించుకున్నారు.ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం 5 గంటలకు ప్రాతఃకాల అర్చనలు అభిషేకం నిర్వహించి, అనంతరం గోపూజ నిర్వహించారు. ఉదయం 9 గంటలకు స్వామివారికి కలిసిస్థాపచేసి పాదములకు అష్టోత్తర కలశాభిషేకం చేశారు. శ్రీవారి కొండపై వెలసిన అనుటకు సాక్షిభూతమైన పరమ పవిత్ర పాదములకు పంచామృతములు పండ్ల రసములతో అభిషేకం చేశారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదానం గావించారు. సాయంత్రం నాలుగు గంటలకు పురుష సూక్త ,శ్రీ సూక్తం హోమములు జరిపి సాయంత్రం 6 గంటల నుండి పద్మావతి అలివేలు మంగాసమేతుడై శ్రీవారు అశ్వవాహనంపై ఊరేగింపుగా భక్తులు, గ్రామస్తులు మరియు కోలాటం బృందములు గోవింద నామస్మరణ మధ్య గిరిప్రదక్షిణ అత్యంత వైభోగంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ్ దేవశర్మ,ఆలయ వేద పండితులు రామదాసు విజయకృష్ణ, వెంపటి సాయి అభిలాష్, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్, ఉప ప్రదాన అర్చకులు మురళీమోహన్ శర్మ, అర్చకులు రాజీవ్ శర్మ, అర్చకులు, సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు విరివిగా పాల్గొన్నారు

# భార్య మృతినీ తట్టుకోలేక ఎస్సై చంద్రశేఖర్ ఆత్మహత్య



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 21:**
భార్య మృతిని తట్టుకోలేక భర్త ఆత్మహత్యకు పాల్పడటం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం సీతంపేట గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.
వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ టూటౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పని చేస్తున్న చంద్రశేఖర్ యాదవ్ జమ్మికుంట మండలం సీతంపేటలోని అత్తగారింటికీ వచ్చి ఉరి వేసుకుని బలవర్మరణానికి పాల్పడటం పోలీసులను విస్మయనికి గురిచేసింది. చంద్రశేఖర్ యాదవ్ భార్య తల్లిగారింటికి వచ్చిన అనంతరం డ్రెస్ మార్చుకుంటానని చెప్పి గదిలోకి వెళ్లి ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు పలుమార్లు పిలిచినా ఉలుకు పలుకు లేకపోవడంతో తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూడగా ఆయన అప్పటికే ఉరివేసుకుని మృతిచెందినట్లు గుర్తించారు. వెంటనే జమ్మికుంట పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటనాస్థలికి చేరుకునీ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు స్పష్టం చేశారు.

**భార్య ఆత్మహత్యతో మానసిక వేదనకు గురై...**
రెండు రోజుల క్రితం చంద్రశేఖర్ యాదవ్ భార్య దివ్య కడుపునొప్పిని తట్టుకోలేక గన్నేరు పప్పు నూరుకొని తిని ఆత్మహత్యయత్నముకు పాల్పడగా చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనతో ఇరువురి కుటుంబం మొత్తం ఇప్పటికే తీవ్ర విషాదంలో మునిగిపోయింది. భార్య మృతిని తట్టుకోలేక తీవ్ర మనస్తాపానికి గురైన ఎస్సై చంద్రశేఖర్ యాదవ్ ఈ ఘాతుకానికి పాల్పడి ఉండవచ్చునని కుటుంబ సభ్యులు తెలిపారు. భార్య అంత్యక్రియల కోసం అత్తగారింటికి వచ్చిన ఆయన గత రెండు రోజులుగా ఆయన మౌనంగా ఉండటం, ఎవరితోనూమాట్లాడకపోవడం గమనించామని బంధువులు తెలిపారు. తీవ్ర మానసిక వేదనకు కుంగిపోయిన ఆయన తన సగభాగమైన అర్ధాంగి తను చాలించడంతో తను జీవించడం వ్యర్థం అనుకొని ఈ దారుణ నిర్ణయం తీసుకున్నట్లు పలువురు భావిస్తున్నారు.

**అనాథలైన ఇద్దరు చిన్నారులు..**
కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండాల్సిన తల్లిదండ్రులు ఇద్దరు మృతి చెందడంతో వారి సంతారమైన ఇద్దరు పిల్లలు ఒంటరిగా (అనాధలుగా) మారారు. రెండు రోజుల వ్యవధిలో భార్యాభర్తలు ఇద్దరు బలవన్ మరణానికి పాల్పడడంతో స్థానికంగానే కాకుండా జిల్లాలోనే తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తుంది. పెద్ద దిక్కున కోల్పోయిన ఇద్దరు చిన్నారుల భవిష్యత్తు పై కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషాద ఘటనపై స్థానికులు, పోలీసు ఉన్నతాధికారులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేసి, పోలీసుల కుటుంబ పరిస్థితులు, మానసిక ఒత్తిడి వంటి అంశాలపై కూడా విచారణ చేయాలని, ఇలాంటి సంఘటనలు మరోసారి ఎక్కడ జరగకుండా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిపుణులు భావిస్తున్నారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పోలీస్ తనిఖీలు

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : నేరాల నియంత్రణలో భాగంగా అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఏటియం సెంటర్లు, బ్యాంకుల పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించారు. అర్ధరాత్రి వేళలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను, వాహనాలను తనిఖీ చేశారు. అదేవిదంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా ఇసుక, గంజాయి , రేషన్ బియ్యం వంటి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన ధ్రువీకరణ పత్రాలు లేని వాహానాలపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. అదేవిధంగా మద్యం మత్తులో వాహనాలు వాహానాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథంలో డ్రంక్ అండ్ తనిఖీలు ముమ్మరం చేశారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేశారు.



దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానిత వ్యక్తులు గాని, వాహనాలు గాని తారసపడితే వాటి గురించి పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు.

## తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమానికి

# పైసా కేటాయించని రేవంత్ రెడ్డి

**సర్కార్ బట్టలు చించుకొని బలిసాకులు మేస్తూ వినూత్న రీతిలో**

**నిరక్షణ తెలియజేసిన భారత వికలాంగుల బృందం గిద్దె రాజేష్**



**మీడియా టుడే ప్రతినిధి కృష్ణ మార్చి 21 కోదాడ (మునగాల)**
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క శుక్రవారం ప్రవేశపెట్టిన 2026- 27 బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించని తీరు నిరసిస్తూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నేతృత్వంలో సూర్యాపేట జిల్లా మునగాల మండలం బరాఖత్ గూడెం లో వికలాంగులు బట్టలు చింపుకొని, బలుసు ఆకులు తింటూ బడ్జెట్ పత్రాలను దగ్ధం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 'అభయహస్తం' మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగుల పట్ల తీవ్ర వివక్ష ప్రదర్శిస్తోందని ముఖ్యంగా అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే వికలాంగులకు రూ. 6,000 పెన్షన్ ఇస్తామని ఆర్టీసీ బస్సుల్లో 100% రాయితీతో వికలాంగులకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీ చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖ ను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా కొనసాగిస్తామని అనేక హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీల అమలకై బడ్జెట్ లో పైసా కూడా కేటాయించకుండా వికలాంగుల సమాజాన్ని మోసం చేసిన తీరు బాధాకరమని ముఖ్యంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క తను ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వెంటనే సవరించి 3000 కోట్లతో వికలాంగుల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ ను ప్రవేశపెట్టాలని గత రెండేళ్లుగా కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల హామీల అమలు కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న వికలాంగుల ఆశలపై బట్టి బడ్జెట్ నీళ్లు చల్లిందని వెంటనే బడ్జెట్ మంత్రి బట్టి తన ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సవరించి అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేలా వికలాంగుల సంక్షేమానికి పాటుపడేలా 3,000 కోట్లతో ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య, బాబు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధు యాదవ్, జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ సుధాకర్, సంఘం మునగాల మండల అధ్యక్షుడు గోపిరెడ్డి, మదన్మోహన్ రెడ్డి, వెగ్గలం సత్యం, కీసర సక్కుబాయి, ఉరుముల ఆదయ్య, నరసమ్మ, ఊటుకూరి పద్మ, ముత్తమ్మ కొల్లూరి నాగరాజు, పబ్బు శంకర్, తదితరులు పాల్గొన్నారు

# తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం

**ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ఆధ్వర్యంలో..**

**ఉత్తమ తెలుగు జర్నలిస్టు - 2026 పురస్కారాలు**

తెలుగు రాష్ట్రాల్లోని జర్నలిస్టుల ప్రతిభను గుర్తించి, వారిని గౌరవిం చేందుకు మొత్తం 40 విభాగాలలో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము. ఆయా విభాగాల వివరాలు మరియు అర్హతలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

**పురస్కార విభాగాలు అర్హతలు:**
1. సామాజిక స్పృహ, బాధ్యత, భద్రత: సమాజం పట్ల బాధ్యతతో హక్కుల రక్షణ కోసం కృషి చేస్తూ, బాధితులకు భద్రత కల్పించిన జర్నలిస్టులు. 2. అగ్రికల్చర్ జర్నలిజం: వ్యవసాయ రంగంపై ప్రత్యేక కథనాలు, విశ్లేషణలు అందించే విలేకరులు. 3. విద్యా జర్నలిజం: విద్యార్థులకు స్టడీ మెటీరియల్, బోధనా అంశాలు మరియు పరీక్షల సన్నద్ధతపై కథనాలు రాసేవారు. 4. వైద్య విభాగం (కంటెంట్ రైటర్స్): పేదలకు ఉచిత వైద్య సలహాలు, ఆరోగ్య అవగాహన కల్పించే కథనాలు రాసే వైద్యులు/రచయితలు. 5. క్రైమ్ జర్నలిజం: నేర సంబంధిత వార్తలు కవర్ చేస్తూ ప్రమాదాలు, ఇబ్బందులు ఎదుర్కొన్న జర్నలిస్టులు. 6. ఫోటో జర్నలిజం: గుర్తింపు పొందిన ప్రెస్ ఫోటోగ్రాఫర్లు (ప్రచురితమైన ఫోటోల ఆధారంగా ఎంపిక ఉంటుంది). 7. సినిమా జర్నలిజం: ఫిల్మ్ రివ్యూలు, కంటెంట్ రైటర్లు మరియు సామాజిక సందేశాత్మక షార్ట్ ఫిల్మ్ తీసేవారు (=చీ× కార్డు తప్పనిసరి). 8. క్రీడా జర్నలిజం:క్రీడాకారులను ప్రోత్స హిస్తూ, క్రీడారంగంపై ప్రత్యేక కథ నాలు అందించే వారు. 9. స్ట్రింగర్/గ్రామీణ విలేకరి: గ్రామీణ సమస్యలపై ప్రత్యేక కథనాలు రాసే ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా విలేకరులు. 10. చిన్న పత్రికల ప్రోత్సాహం: =చీ× గుర్తింపు కలిగి, సామాజిక బాధ్యతతో నడుస్తున్న డైలీ, వీక్లీ, పక్ష, మాస పత్రికలు. 11. సామాజిక చైతన్యం: కళల ద్వారా సమాజాన్ని చైతన్యపరుస్తున్న జర్నలిస్టులు. 12. జంతు సంరక్షణ ఌ బాలకార్మికుల నిర్మూలన: జంతువుల రక్షణ, బాలకార్మికుల విముక్తిపై కథనాలు రాసిన జర్నలిస్టులు. 13. మహిళా జర్నలిస్ట్ ప్రత్యేక గుర్తింపు: కనీసం 5 ఏళ్ల అనుభవం ఉండి, ప్రస్తుతం మీడియాలో కొనసాగుతున్న మహిళా జర్నలిస్టులు. 14. సీనియర్ వీడియో జర్నలిస్ట్: 5 ఏళ్లకు పైగా అనుభవం ఉండి, కీలక వార్తా కథనాలు షూట్ చేసిన వీడియో జర్నలిస్టులు (×ణ కార్డు తప్పనిసరి). 15. తెలుగు న్యూస్ వెబ్‌సైట్: సొంతంగా వెబ్‌సైట్ నిర్వహిస్తూ కనీసం ఇద్దరు కంటెంట్ రైటర్లకు ఉపాధి కల్పిస్తున్న వారు. 16. యూట్యూబ్ ఛానల్ (సీనియర్ జర్నలిస్ట్): గతంలో సీనియర్ జర్నలిస్టులుగా పనిచేసి, ప్రస్తుతం సొంతంగా న్యూస్ యూట్యూబ్ ఛానల్ నడుపుతున్న వారు. 17. మానవీయ కోణంలో కథనం: పాఠకుల మనసులను తట్టి, ఆలోచింపజేసే మానవీయ కథనాలను రూపొందించిన వారు. 18. జర్నలిజంలో బహుముఖ ప్రజ్ఞాశాలి: జర్నలిస్టుగా ఉంటూనే కవి, రచయిత, ఎనలిస్ట్ వంటి బహుముఖ నైపుణ్యాలు కలిగిన వారు. 19. ఎడిటోరియల్ విభాగం: RNI గుర్తింపు పొందిన పత్రికల్లో సంపాదకీయాలు, ఎడిట్ పేజీ వ్యాసాలు రాసేవారు. 20. ప్రజాదరణ పొందిన పత్రిక: ఆడిట్ బ్యూరో సర్క్యులేషన్ మరియు ప్రజల ఆదరణ కలిగిన పత్రికలు. 21. పరిశోధనాత్మక పాత్రికేయులు: వ్యవస్థల్లోని అవినీతిని, దాగి ఉన్న నిజాలను వెలికితీసే ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టులు. 22. వెటరన్ జర్నలిస్ట్: జర్నలిజం రంగంలో అపారమైన అనుభవం, పట్టు కలిగిన సీనియర్లు. 23. న్యూస్ రీడర్: కేబుల్/న్యూస్ ఛానల్స్‌లో వార్తలు చదివే విధానంలో ప్రత్యేకత కలిగిన వారు. 24. ట్రావెల్ జర్నలిజం: చారిత్రక కట్టడాలు, కొత్త ప్రాంతాల విశేషాలను సోషల్ మీడియా/మీడియా ద్వారా అందించే వారు. 25. పౌర జర్నలిజం: వృత్తిపరమైన జర్నలిస్టులు కాకపోయినా, న్యూస్ యాప్స్ ద్వారా ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చిన పౌరులు. 26. ఆర్ట్స్ జర్నలిజం: కార్టూన్స్, పెయింటింగ్, గ్రాఫిక్స్ మరియు సాంస్కృతిక విభాగాల్లో పనిచేసే వారు. 27. పొలిటికల్ రిపోర్టింగ్: రాజకీయ అంశాలను ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే రిపోర్టర్లు (3 క్లిప్పింగ్స్ జతచేయాలి). 28. పర్యావరణ పరిరక్షణ: పర్యావరణాన్ని కాపాడే దిశగా కథనాలు రాసిన వారు (3 క్లిప్పింగ్స్ జతచేయాలి). 29. టాబ్లాయిడ్ జర్నలిజం: ప్రధాన పత్రికల అనుబంధ విభాగాల్లో (వసుంధర, ఫ్యామిలీ, చెలి వంటివి) ప్రత్యేక కథనాలు రాసేవారు. 30. స్టింగ్ ఆపరేషన్ జర్నలిజం: రహస్య కెమెరాల ద్వారా అవినీతిని, అక్రమాలను సాహసోపేతంగా బయటపెట్టిన వారు. 31. సమీక్షా జర్నలిస్టులు: ప్రధాన వార్తలను లోతుగా విశ్లేషిస్తూ సోషల్ మీడియా/ఛానల్స్ ద్వారా వివరించే వారు. 32. బిజినెస్/ఎకనామిక్ జర్నలిజం: ఆర్థిక అంశాలు, స్టాక్ మార్కెట్, బడ్జెట్ విశ్లేషణ చేసే నిపుణులు. 33. డేటా జర్నలిజం: గణాంకాలు, ఇన్ఫోగ్రాఫిక్స్ ద్వారా వార్తలను విశ్లేషించే వారు. 34. ఫ్యాక్ట్ చెకింగ్ ఌ సైన్స్: తప్పుడు వార్తలను అరికట్టే వారు మరియు సైన్స్ ఌ టెక్నాలజీ అంశాలను వివరించే వారు. 35. జర్నలిస్ట్ కథా రచయిత జర్నలిస్ట్ అయ్యుండి, ప్రత్యేక విషయాలు, సంఘటనలు,చారిత్రక కథనాలు మరియు వార్తా కథనాలు బై లైన్ ఆధారంగా ప్రచురణ కాబడి ఉన్నవారు. 36. ది బెస్ట్ న్యూస్ ఎడిటర్ (కేబుల్ టీ.వి):కేబుల్ టీవీ రంగంలో సిటీ కేబుల్,ఇతర కేబుల్ టి.వి లలో న్యూస్ ఎడిటర్స్ కొరకు, న్యూస్ బులెటిన్స్ ఆధారంగా ఎంపిక. 37. మహిళలకు ప్రత్యేక ఎంపిక న్యూస్ యాంకర్, న్యూస్ ప్రెజెంటర్,వాయిస్ ఓవర్. 38. ది బెస్ట్ న్యూస్ డిబేట్ నిర్వాహకులు సామాజిక విషయాలపై మంచి మంచి డిబేట్స్ నిర్వహించే ఛానల్స్. 39. ది బెస్ట్ ప్రెస్ క్లబ్: జర్నలిస్టుల సంక్షేమం కోసం వివాద రహితంగా పనిచేస్తున్న రిజిస్టర్డ్ ప్రెస్ క్లబ్‌లు. 40. జీవిత సాఫల్య పురస్కారం: 25-30 ఏళ్ల నిరంతర సేవ, మచ్చలేని వ్యక్తిత్వం మరియు కొత్త తరానికి మార్గదర్శకులుగా నిలిచిన వారు.
నామినేషన్ చివరి తేదీ: 05 ఏప్రిల్ 2026 వెబ్‌సైట్: www.tjss.co.inనామినేషన్ పత్రాలు పంపించండి :పూర్తి చేసిన నామినేషన్ పత్రాలు వాట్సప్ ద్వారా గానీ, ఇమెయిల్ ద్వారా గానీ, పోస్టల్ అడ్రస్ కు గానీ పంపించగలరు. చగద్దం సత్యనారాయణజ/ా తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ప్లాట్ నంబర్. 81, రోడ్డు నంబర్. 2, శుభోదయ కాలనీ, కుంట్లూర్ రోడ్డు, హయత్ నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ501505. ఫోన్9505021222వాట్సప్7036602022ఇమెయిల్ ఐడి tjss6602022@gmail.com

# ఆనందోత్సవంలో రంజాన్ వేడుకలు



**( గరిడేపల్లి మీడియా టుడే మార్చ్ 21 )**
మండలంలోని అన్ని గ్రామాల్లో రంజాన్ పండుగను శనివారం భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ప్రత్యేక నమాజ్‌లతో ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించి, శాంతి, సామరస్యాల కోసం ప్రార్థించారు. పండుగ సందర్భంగా మసీదులు సందడిగా మారగా, చిన్నారుల నుంచి పెద్దల వరకు కొత్త దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పేదలకు జకాత్, ఫిత్రా రూపంలో సహాయం అందిస్తూ దాతృత్వాన్ని చాటుకున్నారు.

## జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం

# నిర్వహించిన మల్టీ జోన్ - x ఐజీపీ  చంద్రశేఖర్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 21:**
జిల్లాకు విచ్చేసిన మల్టీ జోన్ – x ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి కి  జిల్లా పోలీస్ అధికారులు పూల మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సాయుధ బలగాలచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి,సర్కిల్ వారీగా శాంతి భద్రతల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు భద్రతాభావం కలిగేలా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు.పోలీస్ అధికారులు,సిబ్బంది చట్టాలపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలని, నమోదు అయిన కేసులలో దర్యాప్తు నాణ్యతను మెరుగుపరుస్తూ ప్రజలకు వేగవంతమైన న్యాయం అందేలా పోలీస్ యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు.అన్ని పోలీస్ స్టేషన్లలో 5ం లో బాగంగా రికార్డుల నిర్వహణను సక్రమంగా ఉంచాలని,జిల్లాలో ప్రోయాక్టివ్, విజిబుల్, కమ్యూనిటీ పోలీసింగ్ పై దృష్టి సారించాలని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై, గంజాయి వంటి మాదకద్రవ్యాలపై నిఘాను కఠినతరం చేయాలని ఆదేశించారు ఇంటి నుండి బయటకు వెళ్లిన ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరే లక్ష్యంతో చేపట్టిన “అరైవ్ అలైవ్” కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక”లో భాగంగా అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారుఈసమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు శ్రీనివాస్,నాగేశ్వరరావు, వెంకటేష్,వెంకటేశ్వర్లు,రవి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి,సురేష్,పాల్గొన్నారు.

# 2026-27 తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అద్భుతం- మహాద్భుతం

**రైతులకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే.**

**-నూతి సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ, ఖమ్మం జిల్లా అధ్యక్షులు**

**-కలవకుంట్ల గోపాల్రావు కాంగ్రెస్ పార్టీ, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
2026–27 తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అత్యంత అద్భుతంగా ఉందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కలవకుంట్ల గోపాల్రావు అన్నారు. తెలంగాణ బడ్జెట్ అనంతరం ఆయన మాట్లాడుతూ ఇది అత్యంత ప్రజల, ప్రజాస్వామిక బడ్జెట్ అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 3,24,234 కోట్లు అని ఆయన తెలిపారు.సంక్షేమం : 3,769 కోట్లు, విద్యారంగం: 26,674 కోట్లు, వైద్య, ఆరోగ్య రంగం 13,679 వ్యవసాయ, సహకార రంగం 23,179 కోట్లు, బి.సి. సంక్షేమం 12,511 కోట్లు, ఎస్.సి. సంక్షేమం 11,784 కోట్లు, గిరిజన సంక్షేమం 7,937 కోట్లు, మైనారిటీ కోట్లు, గృహ నిర్మాణ రంగం 7,430 కోట్లు, పంచాయితీరాజ్ శాఖ 33,688 కోట్లు, పౌరసరఫరాల శాఖ: 7,366 కోట్లు, శక్తి వనరులు: 21,285 కోట్లు, పురపాలక, పరిపాలన : 17,907 కోట్లు, రవాణా, రోడ్లు, భవనాలు: 12,789 కోట్లు, రాజీవ్ యువకాశం : 6,000 కోట్లు, కార్మికశాఖ: 998 కోట్లు, మహిళా శిశు సంక్షేమశాఖ : 3,143 కోట్లు, విద్యుత్శాఖ: 21,285 కోట్లు, పశు సంవర్ధకశాఖ : 1,529 కోట్లు, 11,907 5, 3,490, 875 కోట్లు, చేనేత : 258 కోట్లు, పర్యాటకశాఖ : 1,224 కోట్లుప్రజా ధనానికి మేము, కాంగ్రెస్ కాపలదారుల పార్టీ అని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కలవకుంట్ల గోపాల్రావు అన్నారు. గొప్పలకోసం వట్టి మాటలు చెప్పే పార్టీ కాంగ్రెస్ పార్టీ కాదని, ప్రజలకు జవాబుదారి తనం వహించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన పేర్కొన్నారు. రేషన్ కార్డులకు జీవిత భీమా పథకం ద్వారా 1 కోటి 15 లక్షల కుటుంబాలకు కవరేజి ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని ఆయన తెలిపారు. 5 లక్షల భీమా ఇస్తున్నామని తెలిపారు. ఇంకా పాఠశాల విద్యార్థులకు బ్రేక్ఫాస్ట్ ఇస్తుంది. ప్రజా ప్రభుత్వం అని ఆయన తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఇస్తుందన్నారు. ఉద్యోగ ప్రమాద బీమా లకు 12 కోట్లు చేయూత పెన్షన్లకు అదనంగా 2 లక్షల మంజూరు చేశారు అన్నారు. ఈ బడ్జెట్ విద్యారంగంలో రంగంలో వెలుగు లు పసరిస్తాయి అని ఆయన పేర్కొన్నారు ఇంకా ఉద్యోగాలు ఉపాధ్యాయులు పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలు రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు సేవలు ఇలా అన్ని రంగాలలో అన్ని వర్గాల ప్రజలకు అన్నదండగా ఉండేది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి కల్వకుంట గోపాలరావు అన్నారు.

# కెనాల్ వద్ద నైట్ డ్యూటీ చేస్తూ లస్కర్ ఉద్యోగి మృతి

**-మృతుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతోపాటు 50లక్షలు పరిహారం ఇవ్వాలి**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 21 :**
కెనాల్ వద్ద రాత్రి సమయంలో డ్యూటీ చేస్తూ లస్కర్ అనే ఉద్యోగి మృతి చెందిన విషాద సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే చిగురుమామిడి ఎస్సై పృథ్వీధర్ గౌడ్,మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం  చొప్పదండి మండలం చాకుంట గ్రామానికి చెందిన తడిగొప్పుల మల్లయ్య(55) అనే వ్యక్తి చిగురుమామిడి మండలం చిన్న ముల్కనుర్,పీచుపల్లి గ్రామంలోని కెనాల్ కాల్వ మీద తాళ్ల అనిల్ తో కలిసి ఎప్పటిలాగే లస్కర్ డ్యూటీ చేస్తున్నాడు.డ్యూటీలో భాగంగా ఇద్దరు కలిసి రాత్రి అక్కడే పడుకున్నారు. తెల్లవారుజామున అనిల్ లేచి చూసేసరికి మల్లయ్య కనిపించకపోవడంతో  చుట్టుపక్కల వెతకగా గూడ తిరుపతి పొలంలోని మోటర్ నీళ్లు పోసే దగ్గర పడి మృతి చెంది ఉన్నాడని తెలిపారు. మృతుడు మల్లయ్య చిన్న కుమార్తె జంగపల్లి స్రవంతి తన తండ్రి గుండెపోటుతో గాని, ఇతర కారణాలతో గానిమృతి చెంది ఉంటాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. పేద కుటుంబానికి చెందిన మల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఆయనకు 50 లక్షల ఎక్సగ్రేషియా ఇవ్వడమే కాకుండా,వారి కుటుంబానికి చెందిన ఒకరికి ఉద్యోగం కల్పించాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా డ్యూటీ చేసే ప్రదేశంలో కనీసం ఉండడానికి రూము కూడా లేదని,రాత్రి వేళలో చెట్ల కింద పడుకునే వారని కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు





**నేలకొండపల్లి మార్చ్ 21 మీడియా టుడే**
పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాలలో ముస్లిం సోదరులు స్థానిక ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తమ ఇళ్ల వద్ద ప్రత్యేకంగా తయారు చేసిన సేమియా పాయసాన్ని చుట్టుపక్కల వారికి పంపిణీ చేస్తూ మతసామరస్యాన్ని చాటుకున్నారు. కుల,మత, ప్రాంతాలు ,రాజకీయాలకతీతంగా మతసామరస్యం ఉట్టిపడేలా రంజాన్ వేడుకలలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఆనందంగా గడిపారు. రంజాన్ మాసం చివరి రోజు కావడంతో నేలకొండపల్లి, చెరువుమాదారం, బోదులబండ, కోరట్లగూడెం ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు వందలాదిమంది పాల్గొని నమాజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు కొరట్లగూడెంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్స్ పర్సన్ బచ్చలకూరి నాగరాజు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపి వారితో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి సహనంతో అపార విశ్వాసం, అత్యంత భక్తి శ్రద్దలతో నెలరోజులపాటుగా కఠోర ఉపవాస దీక్షలు చేయడం అల్లా పట్ల వారికున్న భక్తిశ్రద్ధలకు త్యాగాలకు ప్రత్యేక నిదర్శనమన్నారు. త్యాగాలకు చివరి అంకమైన ఈద్–ఉల్–ఫితర్ సర్వ మానవాళిలో సోదరభావం, సమానత్వం, సమైక్యత, దాతృత్వ స్ఫూర్తిని నింపుతుందని తెలిపారు. అనంతరం స్పోక్స్ పర్సన్ గా నియమితులైన నాగరాజును ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సలీం, మహబూబ్ పాషా, సోహెల్, అజీద్, సైధు, రియాన్, పాషా, నాగుల్ పాషా, జానీ, షేక్ సలీం, రియాజ్, సైదా, బోదులు, అక్బర్, భాష, లాల్ పాష, సైద, నజీర్, ముస్లిం మైనార్టీ నాయకులు అహ్మద్, ఎస్కే సుభాన్, సదర్, ఎండి మహబూబ్ అలీ, పఠాన్ ఖాన్, షాకీర్, అహ్మద్, సోందుమియా, రసూల్, మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సంఘ అభివృద్ధికి విరాళం



**రాయికల్–మీడియా టుడే–మార్చి 21:**
రాయికల్ మండలం భూపతిపూర్ పద్మశాలి సేవాసంఘం అభివృద్ధికి జగిత్యాల శ్రీ మిత్ర హాస్పిటల్  డాక్టర్ వాసాల శ్రీధర్ శనివారం లక్ష రూపాయల విరాళం సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ స్వగ్రామమైన భూపతిపూర్  పద్మశాలి సేవా సంఘ అభివృద్ధికై మా తండ్రి స్వర్గీయ వాసాల లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం విరాళం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కటుకం సతీశ్, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, సంఘ పెద్ద మనుషులు మామిడాల నర్సయ్య, బోగ సత్తయ్య, వాసాల రమేష్, బండి గంగాధర్, కటుకం భూమనందం, వాసాల రాములు, బోగ లక్ష్మీనారాయణ, జక్కుల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

**మాజీ కో ఆప్షన్ సభ్యులు యూసఫ్ అధ్యక్షతన ఘన వేడుకలు .**

**హాజరైన పలువురు నాయకులు, అధికారులు,మత పెద్దలు .**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
తల్లాడలో రంజాన్ పర్వదిన వేడుకలను శనివారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా తల్లాడకు చెందిన షేక్ మెహరాజ్ రోబో స్వగృహానికి పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు.ప్రత్యేక సేమియాలను ఆరగించి ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు చిన్నబ్బాయి, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, తల్లాడ నాయకులు గుంటుపల్లి వెంకటయ్య,దగ్గుల శ్రీనివాసరెడ్డి,దుండేటి వీరారెడ్డి,రాయల రాము,ధూపాటి భద్రరాజు, పొన్నం కృష్ణయ్య,చల్లా నాగులు తదితరులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ 30 రోజులు పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి పండుగను జరుపుకోవడం సంతోషకరమన్నారు. పలువురు మీడియ మిత్రులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## ముత్తారం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి ఉప ముఖ్యమంత్రి కి ఆహ్వానం



**మీడియా టుడే ముదిగొండ :**
ముదిగొండ మండలం, ఖమ్మం జిల్లా ముత్తారం గ్రామం ఈనెల 27 రాత్రి 7.00 గంటలకు జరుగు  శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం నకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నీ ఈరోజు ది 21.03.2026 శనివారం నాడు హైదరాబాద్ ప్రజా భవన నందు జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లెల అజయ్ నాయకత్వంలో కలిసి వారికి సాదరంగా ఆహ్వానం పలికారు బడ్జెట్ సమావేశాల వలన వత్తిడి ఉన్నా తప్పకుండా ఈసారి ముత్తారం సీతారాముల కళ్యాణానికి తప్పక వస్తానని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ లంజపల్లి మమత, దేవాలయ చైర్మన్ లతా, వనం వారి కృష్ణాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు పొదిలి తిరపయ్య, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు లంజపల్లి బుచ్చయ్య,మాజీ చైర్మన్ తుళ్లూరి జీవన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్ట వీరయ్య, ముప్పారపు రంగారావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రంజాన్ వేడుకలు



**రాయికల్–మీడియా టుడే–మార్చి 21:**
రాయికల్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా శనివారం ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి, సోదరభావానికి ప్రతీక అని అన్నారు. మండలంలోని ఇటిక్యాల గ్రామంలో షీర్ ఖుర్మా పంపిణీ చేశారు. అందరితో కలిసి పండగ జరుపుకోవాలని ఉద్దేశంతో షీర్ ఖుర్మా పంపిణీ చేసినట్లు తెలిపారు. ?ఈ వేడుకల్లో ముస్లిం పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు మొండి చెయ్యి చూపిన రేవంత్ సర్కార్

**(భైస సంగీత, అధ్యక్షురాలు, మహిళా జర్నలిస్టుల సంఘం)**




బడ్జెట్లో జర్నలిస్టుల అంశాలపై ఎలాంటి ప్రస్తావన లేదు. వివిధ విభాగాలకు బడ్జెట్ లో కేటాయింపు చేసింది. సమాచార శాఖకు ఎటువంటి బడ్జెట్ లో కేటాయింపు లేదు. మీడియా అకాడమీని విస్మరించినట్టు అర్థమవుతుంది. జర్నలిస్టులకై ఈ బడ్జెట్ ఎటు వంటి స్థానం లేకపోవడం ఎలాంటి ప్రకటన చేయకపోవడం జర్నలిస్టులు అందరు ఆలోచించదగ్గ విషయం. వాటిపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం ఆందోళన కరమైన విషయం. తెలంగాణ ప్రభుత్వం కాని ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండే ప్రెస్, మీడియాకు తెలంగాణ గవర్నమెంట్ ఎటువంటి బడ్జెట్ కేటాయించలేదు. మరి మొన్న మహిళా దినోత్సవం రోజు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన వాఖ్యలు 'నీటి మీది రాతలు' అని ఆయనకు జర్నలిస్టులపై ఎటువంటి బాద్యత, ప్రేమ లేదని ఈ బడ్జెట్ తో అర్థమవుతుంది. ఇండ్ల స్థలాల సంబంధించిన ఎ సంక్షేమమైన కేటాయింపుపై కూడా ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం ఎంతో బాధకరమైన విషయం. ప్రభత్వం ఏ పనులు చేసినా ప్రజలవరకు చేరవేసే మీడియా, అలాంటి మీడియా మీదే నిర్లక్ష ధోరణి ప్రత్యక్షంగా కనబరుస్తుంది. జర్నలిస్ట్ సంక్షేమం మాట కనుమరుగైంది. ప్రభుత్వం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని, కనీసం అక్రిడిటేషన్స్ కూడా మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేయాలి. బడ్జెట్లో నిధుల కేటాయింపు లేకుండా జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలను ఎలా అమలు చేస్తారని ప్రశ్నించక తప్పదు. రెండేళ్లుగా అక్రిడిటేషన్ గడువును పొడిగిస్తున్నారు. ఇది జర్నలిస్టులకు ఇబ్బందులు కలిగిస్తోంది. డిజిటల్ హెల్త్ కార్డులకై ఎన్ని జర్నలిస్ట్ సంఘాలు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన ఎక్కడి గొంగలి అక్కడే.! ప్రభుత్వానికి జర్నలిస్టులపై ఎందుకు ఇంత చిన్న చూపు.?చిత్తశుద్ధి అస్సలే లేదని, జర్నలిస్టుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని అర్థం అవుతుంది. దీనిని మహిళా జర్నలిస్ట్ ల సంఘం తీవ్రంగా ఖండిస్తుంది. ఈ ప్రభుత్వానికి నిజంగా జర్నలిస్టులపై చిత్తశుద్ధి ఉంటే వారి సంక్షేమానికి పాటుపడాలి.

# బచ్చలకూరినిఘనంగా సన్మానించిన ముస్లిం సోదరులు



**నేలకొండపల్లి మార్చి 21 మీడియా టుడే**

నేలకొండపల్లి మండల పరిధిలోని కొరట్లగూడెం గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్స్ పర్సన్ బచ్చలకూరి నాగరాజు.వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి వారితో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి సహనంతో-అపారవిశ్వాసంతో అత్యంత భక్తి శ్రద్దలతో నెలరోజులపాటుగా కఠోర ఉపవాస దీక్షలు చేస్తారని ఆయన అన్నారు. త్యాగాలకు చివరి అంకమైన ఈద్-ఉల్-ఫితర్ఈ సర్వ మానవాళిలో సోదరభావం, సమానత్వం, సమైక్యత, దాతృత్వ స్ఫూర్తిని నింపుతుందని ఆయన తెలిపారు.అనంతరం స్పోక్స్ పర్సన్ గా నియమితులైన నాగరాజు ను ముస్లిం సోదరులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సలీం మహబూబ్ పాషా, సోహెల్,అజీద్,సైధు, రియన్, పాషా,నాగుల్ పాషా,జానీ,షేక్ సలీం రియాజ్ సైదా బోదులు అక్బర్ భాష లాలు సైద నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు



**రాజేంద్రనగర్ మీడియా టుడే ప్రతినిధి మర్చి21**

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని రంజాన్ పండగ సందర్భంగా మైనార్టీ సోదరులకు ఆహ్వానం మేరకు. రాజేంద్రనగర్ లోని శంషాబాద్ బండ్లగూడ ఎల్బీనగర్ కాళీ మందిర్ ప్రాంతాల్లో మర్యాదపూర్వకంగా కలిసి ముస్లిం సోదరులకుశుభాకాంక్షలు తెలియజేసిన సిపిఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా సోదరులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులు సిపిఐ రాష్ట్ర నాయకుడు పనుగంటి పర్వతాలు మరియు శంషాబాద్ మండల సిపిఐ కార్యదర్శి నర్రగిరి ముస్లింలు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ అల్పాహారంలో పాల్గొని ఇలాంటి పవిత్రమైన రంజాన్ పండుగ ఒక ముస్లిం సోదరులకు గౌరవప్రదమైన పండుగని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకుడు పానుగంటిపర్వతాలతో పాటు. శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి సిపిఐ కార్యకర్తలు ప్రవీణ్ కుమార్ గౌడ్ రాజేందర్ గౌడ్, రవి నాయక్ శంకర్ మైనార్టీ సోదరులు మాము జుబేర్ మహమ్మద్ ఇంతియాజ్ గుమ్మర్ జాయిన్ ఎండి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ బడ్జెట్ ఓ అంకెల గారడీ

**ఆరు గ్యారంటీలు కాదు, ఆరు మోసాలు.**

**మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ కేవలం కాగితాలకే పరిమితమైందని, ఇది పూర్తిగా అంకెల గారడీతో కూడుకున్నదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం ఖమ్మం జిల్లా బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఆరు మోసాలుగా, 420 హామీలు 420 అబద్ధాలుగా మిగిలిపోయాయని ఆయన దుయ్యబట్టారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఖర్చుకు, బడ్జెట్ కేటాయింపులకు ఎక్కడా పొంతన లేదని, రెండు గంటల పాటు చదివిన బడ్జెట్ ప్రసంగంలో సామాన్యుడికి ఒరిగిందేమీ లేదని ఆయన విమర్శించారు. నిరుద్యోగులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బంది.. ఇలా సకల వర్గాలను ఈ బడ్జెట్ మోసం చేసిందని ఆయన ఆరోపించారు.

**సంక్షేమానికి కోత- అప్పుల ఊబిలోకి రాష్ట్రం**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా మారిందని బీజేపీ నాయకులు విశ్లేషించారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర అప్పులు రూ. 8,05,840 కోట్లుగా ఉండగా, అది రాబోయే ఏడాదికి రూ. 9 లక్షల కోట్లకు చేరుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మూలధన వ్యయం కేవలం 20 శాతానికే పరిమితం కావడంతో రాష్ట్రంలో ఆస్తుల కల్పన జరగడం లేదని విచారం వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీల అమలుకు రూ. 50 వేల కోట్లు కేటాయించినట్లు చెబుతున్న ప్రభుత్వం, మరోవైపు రూ. 58,713 కోట్ల రెవెన్యూ లోటును చూపిస్తోందని, దీనిని బట్టి సంక్షేమ పథకాలు అటకెక్కినట్లేనని స్పష్టం చేశారు. విద్యా రంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని బీజేపీ డిమాండ్ చేస్తే, కేవలం 8 శాతానికే పరిమితం చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో విద్యకు 14 నుంచి 18 శాతం వరకు నిధులు కేటాయిస్తున్నారని గుర్తుచేశారు. దళిత, గిరిజన సంక్షేమానికి ఈ బడ్జెట్లో భారీ కోత పడిందని విమర్శించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ సంక్షేమానికి రూ. 40,234 కోట్లు కేటాయించగా, ఈసారి దాన్ని రూ. 11,784 కోట్లకు (75 శాతం కోత) తగ్గించారని, అలాగే ఎస్టీ సంక్షేమానికి గతంలో రూ. 17,169 కోట్లు ఇస్తే, ఇప్పుడు కేవలం రూ. 7,937 కోట్లకు (50 శాతం పైగా కోత) పరిమితం చేశారని, ఇది అణగారిన వర్గాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.

**కేంద్ర నిధులతో గొప్పలు-- హిందూ ధర్మంపై వివక్ష**

రాష్ట్ర అభివృద్ధికి నిధులన్నీ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆ పథకాలను కాపీ కొడుతూ తామేదో ఉద్ధరిస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటోందని నెల్లూరి కోటేశ్వరరావు ఆరోపించారు. కేంద్రం స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగుతుంటే, కాంగ్రెస్ సర్కార్ మాత్రం 'తెలంగాణ ఉదయిస్తోంది' అంటూ ప్రగల్భాలు పలుకుతోందన్నారు. గోదావరి పుష్కరాలను కుంభమేళా స్థాయిలో నిర్వహిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం, తీరా బడ్జెట్లో కేవలం రూ. 500 కోట్లు మాత్రమే కేటాయించడం చూస్తుంటే, హిందూ ధర్మంపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న వివక్ష స్పష్టమవుతోందని వారు ఆరోపించారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని కూడా ప్రభుత్వం గాలికొదిలేసిందని విమర్శించారు.

**ఖమ్మం జిల్లాకు తీవ్ర అన్యాయం**

ఈ వార్షిక పద్దులో ఖమ్మం జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని బీజేపీ నాయకులు మండిపడ్డారు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, అభివృద్ధి పనులకు తగిన ప్రాధాన్యం దక్కలేదన్నారు. సీతారామ ప్రాజెక్టు, మున్నేరు మరమ్మతులు, తీగల వంతెన వంటి కీలక ప్రాజెక్టులకు బడ్జెట్లో ఎలాంటి ప్రత్యేక కేటాయింపులు లేకపోవడం స్థానికుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోందన్నారు. జిల్లాలో లక్షలాది మంది రైతులు రుణమాఫీ కోసం రెండేళ్లుగా ఎదురుచూస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. ఇటీవల వెలుగుమట్ల ప్రాంతంలో భూ బాధితుల ఇళ్ల కూల్చివేత ఘటన అత్యంత దారుణమని, బాధితులందరికీ సరైన పునరావాసం కల్పించకుండా పక్షపాతంగా వ్యవహరించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**హామీలు నెరవేర్చే వరకు రాజీలేని పోరాటం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా తీరు పూర్తిగా విఫలమైందని బీజేపీ నేతలు ఆక్షేపించారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రభుత్వ ఉద్యోగులతో 'తన వద్ద ఒక్క రూపాయి కూడా లేదు' అని స్వయంగా ముఖ్యమంత్రి అనడం ఆయన చేతకానితనానికి నిదర్శనమన్నారు. పరిపాలన చేతకాకపోతే తక్షణమే పదవి నుంచి తప్పుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందని, ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు రవి గౌడ్ , శాసనాల సాయిరాం, మణికంఠ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భీమన్నను దర్శించుకున్న మల్టీ జోన్ -1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 21:**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి,శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఐజీపీ కి ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వామివారి శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి పోలీసు అధికారులతో మాట్లాడుతూ, దక్షిణకాశిగా పేరుగాంచిన వేములవాడకు దేశం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివస్తారని అన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆలయ పరిసర ప్రాంతాల్లో గస్తీ పెంచాలని సూచించారు. అలాగే



అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆలయ ఈవో ఎల్. రమాదేవి, వేములవాడ మరియు సిరిసిల్ల డీఎస్పీలు శ్రీనివాస్, నాగేంద్రచారి, సిఐ లు, ఆర్ఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శంషాబాద్ మండలం

# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దిద్యాల శ్రీనివాస్



**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మార్చ్ 21**

శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద తుప్పర గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలియజేసిన శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్. ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా అందరి జీవితాల్లో కొత్త వెలుగు నింపాలని సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకం సుమలత రాజు యాదవ్ ఉప సర్పంచ్ దివ్య శేఖర్ వార్డు సభ్యులు దిద్యాల నరేష్ కుమార్ బి స్రవంతి శివకుమార్ దిద్యాల రాజు చెన్నకేశవ అశోక్ పాక్స్ సభ్యుడు డి గౌతమ్ గ్రామ ఉప అధ్యక్షుడు జే రాజు సీనియర్ నాయకులు ఏం బాలయ్య యాదవ్ కుమార్ యాదవ్ కే అరవిందు బి.ప్రకాష్ కె లక్ష్మణ్ బి సాయికుమార్ డి శేఖర్ డి ప్రవీణ్ మరియు గ్రామస్తులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా అమెరికా యుద్ధాలు, నిరంకుశత్వాలపై నిరసన

**-ఘనంగా కరీంనగర్ లో ప్రపంచ కవితా దినోత్సవం**

**కరీంనగర్ మార్చి 21 :**

అమెరికా సామ్రాజ్య వాదం పెచ్చు పెరిగిపోయిందని, భూగోళ వినాశనానికి కంకణం కట్టుకుందని, యుద్ధాలను కవ్విస్తూ పంచభూతాలను నాశనం చేస్తోందని, మానవత్వాన్ని మరిచి అమానుష్యంగా ప్రవర్తిస్తోందని, ఇజ్రాయిల్ తొ కలిపి ఇరాన్ పై దాడి చేసి, పశ్చిమాసియాను చమురు సంపదలను అతలాకుతలం చేసిందని శనివారం నాడు కరీంనగర్ లో కోటా హైస్కూల్ లో జరిగిన ప్రపంచ కవితా దినొత్సవం సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు తమ నిరసనలను వ్యక్తం చేస్తూ కవిత్వాలు చదివారు. విశ్వ సాహితీ కళా వేదిక, శరత్ సాహితీ కళా స్రవంతిల సంయుక్తాధ్వర్యంలో జరిగిన కవి సమ్మేళనానికి ముఖ్య అథిథులుగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు సిహెచ్. విజయకుమార్, ప్రముఖ ఆర్కిటెక్ట్ కోల అన్నారెడ్డి, కోటా గ్రూప్స్ విద్యాసంస్థల అధినేత డా. డి. అంజిరెడ్డి హాజరై, కవులకు ప్రపంచ కవితా దినోత్సవ శుభాకాంక్షలు అందజేశారు. డా. విజయకుమార్ మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్య వాదాన్ని ఖండిస్తూ, సర్వమానవ సౌభాతృత్వం వెల్లి విరియాలని, ప్రజాస్వామ్య పంథాలో అన్ని దేశాలు నడవాలని, ప్రపంచ శాంతి వర్ధిలాలని కోరుతు కవితను వినిపించారు.

# దశదిన కర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మార్చి-21 మంథని**

: మంథని పట్టణంలోని పోచమ్మ వాడకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు పెరుగు సతీష్ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే, సింగరేణి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ చందుపట్ల రమణకుమార్ రెడ్డి, కౌన్సిలర్లు ఎల్లంకి వంశీ, మద్దికట్ల స్రవంతి రమేష్ బాబు, పెద్దపల్లి జిల్లా మీడియా ఇంచార్జ్ అరెల్లి కిరణ్, పెరుగు తేజ, రాకేష్, నాయకులు కౌటం నారాయణ, సాయి కిరణ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ సిపీ కి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కార్పోరేటర్ సుదగోని



**మార్చి 21( కరీంనగర్)**

పవిత్ర మాసమైన రంజాన్ పండుగ పురస్కరించుకొని 19వ డివిజన్లోని సాలెహునగర్ ఈద్గా కు నమాజ్ కు విచ్చేసిన కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ అలాం కు స్వాగతం పలికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు 19వ డివిజన్ కార్పొరేటర్ సుధగోని.మాధవి-కృష్ణ గౌడ్ మత పెద్దలకు డివిజన్ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు..

# కార్మికులపై కక్షసాధింపు ఆరోపణలు

## అధికారిణిపై మంత్రికి ఫిర్యాదు



**మార్చి-21పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**

జిల్లా కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. కార్మికులకు న్యాయం చేయాల్సిన కార్మిక అధికారిణి హేమలత వ్యవహారశైలిపై కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్మికులపై కక్షసాధింపు చర్యలు కొనసాగుతున్నాయని ఆరోపిస్తూ శనివారం చెన్నూర్ నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక వెంకటస్వామికి దళిత బహుజన లేబర్ అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు.అసోసియేషన్ అధ్యక్షుడు బొంకూరి కైలాసం మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి కార్మికులకు రావాల్సిన ఆర్థిక సహాయాన్ని కార్మిక అధికారి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన బెనిఫిట్ బిల్లులను వరుసగా తిరస్కరిస్తూ, అనవసర కారణాలతో కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి మార్పు కనిపించలేదని అన్నారు. గతంలో మంథని ప్రాంతంలో విధులు నిర్వహించిన సమయంలో కూడా కార్మికుల తరపున మాట్లాడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు సహా పలు తప్పుడు కేసులు నమోదు చేయించారని ఆరోపించారు. దీంతో కార్మికుల్లో భయాందోళనలు నెలకొన్నాయని వివరించారు. కార్మికుల హక్కులను కాపాడాల్సిన అధికారిణి చర్యలు విరుద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. కార్మిక అధికారిణిని తక్షణమే బదిలీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రయోజనాలను కార్మికులకు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు తదితరులు పాల్గొన్నారు.

# చౌదరి గూడలో వీధి కుక్కల వీరంగం

**దూడలపై విరుచుకుపడుతున్న వీధి కుక్కలు - వీధి కుక్కల పై చర్యలు తీసుకోవాలని స్థానికులు**

**నిత్యం ఏదో ఒక వీధిలో, ఎవరో ఒకరు కుక్క కాటుకు గురవుతూనే ఉన్నారు**



**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే మార్చి 19,**

పొలం వద్ద ఉన్న లేగ దూడల పై వీధి కుక్కలకు దాడి చేయడంతో లేగ దూడల మృతి చెందిన ఘటన శంషాబాద్ మండలం చౌదర్ గూడ లో చోటు చేసుకుంది. గత కొన్ని రోజుల నుండి వీధుల్లో ఆడుకునే చిన్నారులపై, వృద్ధులపై విచక్షణారహితంగా దాడి చేసిన వీధి కుక్కలు ఇప్పుడు పశువులపై కూడా దాడి చేస్తున్నాయి. తాజాగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పరిధిలోని చౌదర్ గూడ గ్రామానికి చెందిన మల్చలం మహేష్ గేదెలు పెంచుతూ వాటి తో వచ్చే పాల వ్యాపారం చేసుకుని జీవనం చేస్తూఉండేవారు. గురువారం ఉదయం పొలం వద్ద ఫామ్ లో లేగ దూడలను కట్టేసి గేదలను మేత కోసం బయటకు తీసుకెళ్లాడు. మధ్యాహ్నం తన పొలంలో ఫామ్ దగ్గరకి గేదెలను తీసుకొని వెళ్ళాడు. అక్కడ లేగ దూడలను నాలుగు వీధి కుక్కలు దాడి చేసి చంపి తింటుండగా చూసి కుక్కలను తరిమికొట్టాడు. ఇప్పటికే లేగ దూడ చనిపోయినట్టు అయన గుర్తించాడు. పొలం పనులు చేసుకుంటూ పాల వ్యాపారం చేసుకుని జీవించే వీరు... లేగ దూడ మృతి చెందడంతో వారు కన్నీటి పర్యాతంమయ్యారు. గత పది రోజుల కిందట చౌదర్ గూడ గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులకు వీధి కుక్క దాడికి గురయ్యారు. గత నాలుగు రోజుల క్రిందట చౌదర్ గూడ పక్కన ఉన్న నర్కుడ గ్రామానికి చెందిన ఓ రైతు శనివారం రాత్రి పొలం వద్ద పాడి గేదెలను లేగ దూడలను కట్టేసి ఇంటికి వెళ్లి ఆదివారం ఉదయం పొలానికి వేళ్లే సరికి వీది కుక్కలు నాలుగు లేగ దూడలను పై దాడి చేసి చంపడం జరిగింది.నిత్యం ఏదో ఒక వీధిలో , ఎవరో ఒకరు కుక్క కాటుకు గురవుతూనే ఉన్నారు. పిల్లలు, పెద్దలు, ఆడ, మగ అని తేడా లేకుండా కనిపించిన వారిని కనిపించిన చోట పగబట్టినట్టే వీధి కుక్కలు వెంటాడుతూనే ఉన్నాయి, కరుస్తూనే ఉన్నాయి. మరి ఈ సమస్యలకు అంతమే లేదా? పరిష్కార మార్గాలు తెలిసినా, ఎందుకు వీధి కుక్కలను అరికట్టలేకపోతున్నారు? అసలు లోపం ఎక్కడుంది? ఏం చేస్తే ఈ సమస్య నుంచి ప్రజలను కాపాడవచ్చు?అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి వీధి కుక్కలను పూర్తిగా పట్టుకుని ఇక్కడి నుంచి తరలించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి

**రాయికల్-మీడియా టుడే-మార్చి 21:**

విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి చెందిన సంఘటన రాయికల్ మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ధర్మాజీపేట్ గ్రామానికి చెందిన గుగ్గులావత్ చిరంజీవి (40) శనివారం గ్రామంలోని లక్కం గుంటకు చేపలు పట్టడానికి వెళ్లాడు. పొలాలకు విద్యుత్ సరపరా చేయు కరెంటు తీగను కర్రకు అమర్చి కుంటలో చేపలు పడుతూ....కర్రను ఒడ్డుపై పెట్టి నీటిలో దిగి



చేపలు తీసుకుంటుండగా ప్రమాదవశాత్తూ కర్ర ఒడ్డు మీద నుండి జారి నీటిలో పడగా కరెంట్ షాక్ తగిలి పడిపోయాడు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు హుటహుటిగా రాయికల్ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య గూగులవత్ చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై దేవేందర్ తెలిపారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన

# కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ రెడ్డి



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మార్చ్ 21:**

పవిత్ర రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగను పురస్కరించుకుని చందానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ముస్లిం సోదరులకు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.చందానగర్ డివిజన్ పరిధిలోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో ముఖ్య అతిథిగా చందానగర్ కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి గారు పాల్గొన్నారు.ముస్లిం సోదరులతో కలిసి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం,అందరినీ ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు పంచుకున్నారు.ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ సినియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ శాంతి,ఐక్యత మరియు సోదరభావానికి నిదర్శనమని కొనియాడారు.సమాజంలోని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని, అభివృద్ధి పథంలో సాగాలని నేను మనస్ఫూర్తిగా ప్రార్థించాను.పవిత్ర రంజాన్ మాసంలో ప్రజల్లో కనిపించే క్రమశిక్షణ,ఐక్యతా భావం ఎంతో అభినందనీయం," అని పేర్కొన్నారు.మత సామరస్యాన్ని కాపాడుతూ, శాంతియుత మరియు అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణానికి ఇలాంటి పండుగలు స్ఫూర్తినిస్తాయని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రవీందర్, రాఘవరావు,ప్రీతమ్,మరియు ఇతర పార్టీ కార్యకర్తలు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు

**ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత అనిల్ కుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మార్చి 21:**

రంజాన్ పవిత్ర పండుగను పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్.శనివారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించిన ఆయన, ముస్లిం సోదరుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పండుగ శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ. "రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి మరియు సోదరభావానికి ప్రతీక అని, నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు.ముస్లిం సోదరులు ఆయనను సాదరంగా ఆహ్వానించి, పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**రాయికల్-మీడియా టుడే-మార్చి 21:**

రాయికల్ మండలం మూటపల్లి గ్రామానికి చెందిన పంచాయతీ రాజ్ సీనియర్ అసిస్టెంట్ ఇమ్మనేని వెంకటేశ్వర రావు తల్లి సత్తెమ్మ... పట్టణంలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గుర్రాల వేణు తల్లి అనసూయ.... మండలంలోని కుర్మపల్లి గ్రామానికి చెందిన నాయకులు పుల్ల గంగారెడ్డి, కొమురయ్యల తల్లి లింగమ్మలు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పరామర్శించారు. వీరి వెంట ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులున్నారు.

### నుమోనియా బారిన పడిన చిన్నారుల్లో

# కనిపించే లక్షణాలు ఇవే..



ప్రపంచ వ్యాప్తంగా, భారతదేశంలో ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలు న్యుమోనియా అనే ప్రాణాంతక ఇన్ఫెక్షన్ ను ఎదుర్కొంటున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కారణంగా శ్వాస తీసుకోవడం కష్టతరంగా మారుతుంది. ఇది దాదాపు 30 మిలియన్ల మంది పిల్లలను ప్రభావితం చేస్తుందని గణంకాలు చెబుతున్నాయి. ఈ ఇన్ఫెక్షన్ కూడా అధిక మరణాల రేటును కలిగి ఉంది. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలలో 14 శాతం మంది మరణాన్ని ఎదుర్కోవచ్చు. బ్యాక్టీరియా, వైరస్ లు ఈ న్యుమోనియాకు ప్రధాన కారణాలు. న్యుమోనియా కారణంగా ఊపిరితిత్తులు బలహీనపడడంతో పాటు మొత్తం రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. కనుక పిల్లలల్లో న్యుమోనియాను ముందుగానే గుర్తించడం అవసరం.

**కఫంతో కూడిన దగ్గు..**

న్యుమోనియా లక్షణాలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స ఇవ్వడం వల్ల పిల్లలల్లో మరణాల రేటును కూడా తగ్గించవచ్చు. న్యుమోనియా బారిన పడినప్పుడు పిల్లలల్లో కొన్ని సంకేతాలు, లక్షణాలు కనిపిస్తాయి. వీటిని చాలా మంది గుర్తించరు. సాధారణ జలుబు, దగ్గుగా భావిస్తూ ఉంటారు. కనుక పిల్లల్లో న్యుమోనియా లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. నిరంతరం పొడి దగ్గు రావడం లేదా క?ఫంతో కూడిన దగ్గు రావడం శరీరంలో న్యుమోనియా ఉందని చెప్పడానికి ఒక సంకేతం. ఈ దగ్గు ఊపిరితిత్తుల్లో వాపు , అవి శ్లేష్మం లేదా ద్రవంతో నిండడం వల్ల వస్తుంది. ఈ శ్లేష్మాన్ని లేదా ద్రవాన్ని బయటకు పంపడానికి పిల్లలకు దగ్గు వస్తుంది. సాధారణ దగ్గులా కాకుండా న్యుమోనియా వల్ల వచ్చే దగ్గు బొంగురుగా ఉంటుంది, తీవ్రమైన నొప్పిని కలిగిస్తుంది. న్యుమోనియా ముఖ్య లక్షణాల్లో వేగంగా శ్వాస తీసుకోవడం కూడా ఒకటి.

**శరీర ఉష్ణోగ్రతలో మార్పులు..**

ఊపిరితిత్తుల్లో ద్రవం పేరుకు పోవడం వల్ల ఆక్సిజ?న్ సరఫరాలో ఇబ్బందులు త?లెత్తుతాయి. పిల్ల?ల ఛాతిని చూసి ఈ ల?క్ష?ణాన్ని గమనించాలి. వైద్యులు కూడా ఎక్కువగా పిల్ల?ల ఛాతిని గమనించి న్యుమోనియాను గుర్తిస్తారు. న్యుమోనియా ఉన్న పిల్ల?ల?ల్లో ఛాతి నొప్పి లేదా ఛాతిలో అసౌక?ర్యం ఉంటుంది. ఊపిరితిత్తులు వాటి ప?నుల?ను స?రిగ్గా నిర్వ?హించ?క?పోవ?డం వ?ల్ల ఈ అసౌక?ర్యం తలెత్తుతుంది. శ్వాస తీసుకోవడానికి ప్ర?య?త్నించిన?ప్పుడు ఈ అసౌక?ర్యం లేదా నొప్పి మ?రింత తీవ్ర?త?రం అవుతుంది. వైద్యులు ఛాతి ఎక్స్ రేను బ?ట్టి కూడా న్యుమోనియాను నిర్ధారిస్తారు. మ?నం ఏదైనా ఇన్ఫెక్ష?న్ కు గురి అయిన?ప్పుడు స?హ?జంగానే శ?రీరం జ్వ?రాన్ని అభివృద్ది చేస్తుంది. చ?లి, జ్వ?రం అనేది సాధార?ణ ఇన్ఫెక్ష?న్ కు గుర్తులు. పిల్ల?ల శ?రీరం బ్యాక్టీరియా లేదా వైర?స్ ల?ను చంప?డానికి శ?రీర ఉష్ణోగ్ర?త?ను పెంచ?డం వ?ల్ల ఇది జ?రుగుతుంది. ఇన్ఫెక్ష?న్ ను స?మ?ర్థ?వంతంగా ఎదుర్కోవడానికి శ?రీరం అధిక ఉష్ణోగ్ర?త?ను చేరుకునే క్ర?మంలో చ?లి అభివృద్ధి అవుతుంది. చ?లితో అధిక జ్వ?రంతో బాధ?ప?డుతుంటే వారిలో తీవ్రమైన ఇన్ఫెక్షన్ ఉందని వారికి తక్షణ వైద్యం అవసరమని అర్థం.

**ఆక?లి ఉండదు..**

ముఖ్యంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలు చలితో, జ్వరంతో బాధపడుతుంటే వారిలో బ్యాక్టీరియల్ న్యుమోనియా ఉందని అర్థం చేసుకోవాలి. అలాగే న్యుమోనియా ఉన్న పిల్లలల్లో అలసట, బలహీనత సర్వసాధారణం. ఇన్ఫెక్షన్ వల్ల పోరాడడం వల్ల శరీరం అలసిపోతుంది. వారి రోజువారీ కార్య?క?లాపాలు కూడా మంద?గిస్తాయి. చికిత్స అందిన త?రువాతే వారిలో శ?క్తి సామ?ర్థ్యాలు తిరిగి వ?స్తాయి. అదేవిధంగా న్యుమోనియా బారిన ప?డిన? పిల్ల?ల్లో ఆక?లి త?గ్గుతుంది. తిన?డానికి, తాగ?డానికి కూడా వారు నిరాక?రిస్తారు. ఇన్ఫెక్ష?న్ వల్ల, శ?రీరానికి ఆక్సిజ?న్ స?ర?ఫ?రా త?గ్గ?డం వ?ల్ల ఆక?లి త?గ్గుతుంది. న్యుమోనియాతో బాధ?ప?డే 60 శాతం మంది పిల్ల?ల్లో ఆకలిలేదని ఒక అధ్యయనంలో తేలింది. ఇక శరీరంలో ఆక్సిజన్ సరఫరా త?గ్గడం వ?ల్ల పెదవులు, గోర్లు నీలి రంగులోకి మార?తాయి. న్యుమోనియాను తెలియ?జేసే తీవ్ర?మైన ల?క్ష?ణాల్లో ఇది ఒక?టి. ఊపిరితిత్తుల్లో ద్రవం చేర?డం వ?ల్ల ఆక్సిజ?న్ స?ర?ఫ?రా త?గ్గుతుంది. దీంతో పెద?వులు, గోర్లు నీలంగా మార?తాయి. పిల్ల?ల్లో ఇటువంటి ల?క్ష?ణాలను గ?మ?నించిన వెంట?నే ఆసుప?త్రికి తీసుకెళ్లి తగిన చికిత్స అందించాలి. ఈ ల?క్షణాల?ను అస్స?లు నిర్ల?క్ష్యం చేయ?కూడదు. వీటిని నిర్ల?క్ష్యం చేయ?డం వ?ల్ల ప్రాణాల?కే

# విధాన వైకల్యాలలో భారత దౌత్యనీతి

భారత విదేశాంగ విధానం ఎవరి పర్యవేక్షణలో అమలు అవుతున్నది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని స్ఫుటంగా వ్యక్తీకరించడంలో, గట్టిగా సమర్థించడంలో ప్రభావదాయక పాత్ర నిర్వహిస్తోన్న విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నది ఆ ప్రశ్నకు స్పష్టమైన సమాధానంగా కనిపిస్తోంది. అయితే సౌత్ బ్లాక్ (విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ నెలవు) విధానాలను నిర్ణయిస్తున్నది, నిర్దేశిస్తున్నది ఎవరు అని జైశంకర్ సైతం ఆశ్చర్యపోక తప్పని పరిణామాలు సంభవిస్తున్న రోజులివి. బంగ్లాదేశ్?తో సంబంధాల విషయంలో నెలకొన్న దౌత్యపరమైన గందరగోళ పరిస్థితులే అందుకొక తాజా నిదర్శనం. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలీదా జియాకు నివాళు లర్పించేందుకు జైశంకర్ 2025 డిసెంబర్ 31న ఢాకా వెళ్లారు. ఖలీదా మృతిపట్ల సంతాపం తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాసిన ఒక వ్యక్తిగత లేఖను ఆమె కుమారుడు తారిక్ రెహమాన్‌కు జైశంకర్ అందజేశారు. బంగ్లాదేశ్ భావి ప్రధాని అని అందరూ విశ్వసిస్తున్న తారిక్ రెహమాన్‌తో జైశంకర్ కరచాలనం చూస్తే, క్షీణించిన భారత్–బంగ్లాదేశ్? ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడే సూచనలు కనిపించాయి. ఇది జరిగిన రెండు రోజులకే బంగ్లాదేశ్ స్టార్ క్రికెటర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను తాను కాంట్రాక్ట్ తీసుకున్న క్రీడాకారుల జాబితా నుంచి తొలగించాలని ఇండియన్ ప్రీమియర్? లీగ్? (ఐపీఎల్?) ఫ్రాంచైజీ కోల్?కతా నైట్? రైడర్స్? (కేకేఆర్?)ను భారత్? క్రికెట్? నియంత్రణ మండలి (బీసీసీఐ) ఆదేశించింది. ఆ ప్రైవేట్? ఫ్రాంచైజీ మరో ఆలోచన చేయకుండా ఆ ఆదేశాన్ని శిరసావహించింది. దీనిపై బంగ్లాదేశ్? ప్రభుత్వం తీవ్రంగా ప్రతిస్పందించింది. ముస్తాఫిజుర్? రెహమాన్? తొలగింపునకు నిరసనగా తాము టీ 20 మ్యాచ్?లు భారత్?లో ఆడబోమని బంగ్లాదేశ్? క్రికెట్? బోర్డ్? ప్రకటించింది. సహజంగానే ఒక ప్రశ్న అనివార్యమవుతోంది: కేవలం 48 గంటల వ్యవధిలో––అత్యున్నత స్థాయి దౌత్య సమావేశం, ఒక క్రికెటర్?ను లక్ష్యంగా చేసుకున్న ఒక నిష్కారణ నిర్ణయం తీసుకోవడానికి మధ్య ఏమి జరిగింది? బంగ్లాదేశ్? ఆగ్రహపూరిత ప్రతిస్పందనను ప్రేరేపించింది ఏమిటి? చోటుచేసుకున్న మార్పుకు కారణమేమిటి? అంటే, హిందూత్వ తీవ్రవాదులు బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా ప్రారంభించిన ప్రచారోద్యమమేనని చెప్పక తప్పదు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఢాకాలో ఎటువంటి రాజీ లేకుండా కఠిన వైఖరితో వ్యవహరించాలని మోదీ ప్రభుత్వాన్ని ఈ హిందూత్వ శక్తులు గట్టిగా డిమాండ్? చేశాయి. కేకేఆర్?పై ఉత్తరప్రదేశ్?కు చెందిన బీజేపీ శాసనసభ్యుడు సంగీత్? సోమ్? తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రత్యేకించి దాని యజమాని, బాలీవుడ్? సూపర్?స్టార్? షారుఖ్? ఖాన్?ను తీవ్రంగా తప్పుపట్టారు. ముస్తాఫిజుర్? రెహమాన్?తో కాంట్రాక్టు కుదుర్చుకున్న షారుఖ్? ఖాన్?ను 'దేశ ద్రోహి' అని సంగీత్? సోమ్ ఆరోపించారు. అయితే కేకేఆర్?కు షారుఖ్? ఖాన్? ఒక్కడే యజమాని కాదని, ఇంకా ఇద్దరు యజమానులున్నారని, వారు బాలీవుడ్? నటి జూహీ చావ్లా, ఆమె భర్త జై మెహతా అనే విషయాన్ని సంగీత్? సోమ్? తెలివిగా విస్మరించారు. మీ పేరులో ఖాన్ అని ఉంటే చాలు హిందూత్వ తీవ్రవాదుల కోపావేశాలకు మీరు తప్పక లక్ష్యమవుతారు సుమా! సాధారణ సమయాల్లో వివేచనాయుతమైన ప్రభుత్వం హిందూత్వ తీవ్రవాదుల వీరాలాపాలను విస్మరించి ఉండేది. అయితే 'న్యూ' ఇండియాలో ఈ అప్రధాన హిందూత్వ శక్తులే 'ప్రధాన స్రవంతి'గా భాసిల్లుతున్నాయి! విషపూరిత మతతత్వ రాజకీయాలకు వత్తాసునిస్తున్న ప్రభుత్వం, తనకు సంపూర్ణ మద్దతుదారులు అయిన సామాజిక మాధ్యమాలలో చెలరేగిపోయే సంఘ్? పరివార్? శ్రేణుల డిమాండ్లను విస్మరించలేదు. మరి ఈ సామాజిక మాధ్యమాలలో వ్యక్తమవుతున్న ఆగ్రహావేశాలు విదేశాంగ విధాన నిర్ణయాలను ప్రభావితం చేయడం ఒక అవాంఛనీయ పరిణామం. అది చాలా ప్రమాదకరమైనది. విదేశాంగ విధానానికి ప్రధాన బాధ్యులలో ఒకరైన విదేశాంగ మంత్రి స్వయంగా ఢాకా వెళ్లి బాధ్యతాయుత నాయకులు, అధికారులతో చర్చలు జరపడాన్ని పరిగణనలోకి తీసుకోవల్సిన విషయం కాదన్నట్టుగా బీజేపీ మద్దతుదారులు వ్యవహరించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? రాజకీయ ప్రయోజనాల కోసం, మొరటు రాజకీయాలతో సంబంధంలేని ఒక క్రికెటర్?తో సహా బంగ్లాదేశీయుల పట్ల వ్యతిరేకతను రెచ్చగొట్టడం సరైన విషయమేనా? రాజకీయాల నుంచి క్రీడా రంగాన్ని వేరు చేయాలి. నిజమే. ఇదొక సర్వసాధారణమైన వాదన. అయితే భారత ఉపఖండంలో క్రీడలు, మరీ ముఖ్యంగా క్రికెట్? భారతీయ 'సాఫ్ట్? పవర్?' (ఒక దేశ సంస్కృతి, రాజకీయాల, విదేశాంగ విధాన ప్రభావశీలత)కు స్పష్టమైన నిదర్శనంగా ఉన్నప్పుడు రాజకీయాల నుంచి క్రీడలను వేరు చేయడం అంత సులువు కాదు. ప్రపంచ క్రికెట్? వ్యవహారాలను, బీసీసీఐని నిర్దేశిస్తున్నది– అంతర్జాతీయ క్రికెట్? మండలి చైర్మన్?గా ఉన్న జై షా (కేంద్ర హోం మంత్రి అమిత్ షా కుమారుడు). క్రికెట్? జగత్తులో ఇప్పుడు ఆయనే మహా శక్తిమంతమైన వ్యక్తి. ఆసియా కప్? మ్యాచ్? ముగిసిన అనంతరం పాకిస్థానీ క్రికెటర్లతో కరచాలనం చేసేందుకు భారతీయ క్రికెటర్లు నిరాకరించడమైనా, బంగ్లాదేశ్? స్టార్? క్రికెటర్? కాంట్రాక్టు రద్దు చేయడమైనా భారతీయ క్రికెట్? అధిపతుల మాటే తుదిమాట అన్నది స్పష్టమయింది. క్రికెట్? ప్రపంచంలో తనకు లభించిన 'సూపర్? పవర్?' హోదాను భారత్? దుర్వినియోగం చేస్తోందని చెప్పి తీరాలి. భారత ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న రాజకీయ పార్టీ అలా వ్యవహరించడం గర్హనీయం. ముస్తాఫిజుర్? రెహమాన్?ను తొలగించాలన్న నిర్ణయం, ఐపీఎల్? బాధ్యులతో సంప్రదించిన తరువాత తీసుకున్నది కాదు. రాజకీయ నాయకత్వం తమకు జారీ చేసిన ఆదేశాన్ని ఎటువంటి ఆలోచన లేకుండా వెన్వెంటనే తీసుకున్నది అనడంలో సందేహం లేదు. ఇది, మళ్లీ మనలను అసలు ప్రశ్న వద్దకు తీసుకువస్తుంది: భారత విదేశాంగ విధానాన్ని నిర్ణయిస్తున్నది ఎవరు? అనుభవజ్ఞులైన దౌత్య అధికారులా? కేంద్ర హోం మంత్రి, బీజేపీ సంఘ్? పరివార్? శ్రేణులా? కెరీర్? దౌత్యవేత్తలు తమ విధుల నిర్వహణలో తరచూ క్లిష్ట పరిస్థితుల నెదుర్కోవడం కద్దు. అయితే ఓర్పు, నేర్పుతో వారు ఆ అననుకూలతలను అధిగమించి, విస్తృత వ్యూహాత్మక లక్ష్యాల పరిధిలో జాతీయ ప్రయోజనాలను కాపాడతారు. దౌత్యవేత్తలకు భిన్నంగా నాయకులు, వారి మద్దతుదారులు వ్యవహరిస్తారు. రాబోయే నెలల్లో అసోం, పశ్చిమ బెంగాల్?లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ దృష్ట్యా బంగ్లాదేశ్? వ్యతిరేక భావోద్వేగాలను రెచ్చగొట్టడం ఓట్లను కైవసం చేసుకునే మార్గంగా వారు భావిస్తున్నారు. బంగ్లాదేశ్?లో హిందువులపై దాడులను వివేచనాయుతమైన దౌత్య విధానం తప్పక ఖండిస్తుంది. అయితే ఆ ఖండన మండనలు మీడియాలో పతాక శీర్షికలు కాకుండా సంయమనం పాటిస్తుంది. రాజకీయ పార్టీల నాయకులు అనుక్షణం వార్తల్లో ఉండేలా వ్యవహరిస్తారు. ఎన్నికలలో ప్రయోజనం పొందడమే లక్ష్యమైనప్పుడు అలా కాకుండా మరోలా వారు ఎందుకు వ్యవహరిస్తారు? పర్యవసానాల విషయం వారికి పట్టదు. ఢాకాతో స్నేహ వారధుల నిర్మాణానికి వారి వైఖరి తోడ్పడదు. పైగా మన పట్ల అపనమ్మకాన్ని పెంపొందిస్తుంది. ఆగ్రహాన్ని కలిగిస్తుంది. ఇప్పటికే క్లిష్టమైన పరిస్థితులను మరింత సంక్లిష్టం చేస్తుంది. బంగ్లాదేశ్?లోని ఇస్లామిక్? ఛాందసవాదులు మరింత తెంపరితనంతో వ్యవహరించేలా ప్రోద్బలిస్తుంది. క్రికెట్? ఆడేందుకు భారత్?కు రాకుండా, తమకు 'భద్ర'మైన మరో పొరుగుదేశం శ్రీలంకలో ఆడేందుకే బంగ్లాదేశ్? నిర్ణయం తీసుకున్న పక్షంలో అది మనకు ఎంతగా ఇబ్బంది కలిగిస్తుందో ఊహించండి. విదేశీ వ్యవహారాలలో పరిమిత ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తూ, తాత్కాలిక ప్రాతిపదికన తీసుకొంటున్న విధానపరమైన నిర్ణయాలు మనకు ప్రతికూలంగా పర్యవసిస్తున్నాయనే దానికి బంగ్లాదేశ్?తో బెడిసిన సంబంధాలు మాత్రమే ఏకైక నిదర్శనం కాదు. 2024లో మాల్దీవులతోనూ ఇలాంటి పరిస్థితే వాటిల్లింది. పూర్తిగా నివారింపదగిన పొట్లాటే అయినప్పటికీ, ఇరువైపులా కలహశీల ట్వీట్ల వెల్లువకు కారణమయింది. అంతిమంగా మన దౌత్య దురంధరులు వివేకవంతమైన నిర్ణయాలు తీసుకోవడంతో ఆ దౌత్య వివాదం ముగిసిపోయింది. గత ఏడాది మోదీ ప్రభుత్వం ఆపరేషన్? సిందూర్? సందర్భంగా విమానాశ్రయాల వ్యవహారాలకు సంబంధించి టర్కిష్? సంస్థ నొకదానికి భద్రతాపరమైన అనుమతులను ఉపసంహరించుకున్నది. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవడం అనివార్యమయిందని మోదీ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. గత వేసవిలో వాటిల్లిన యుద్ధంలో భారత్?కు వ్యతిరేకంగా పాకిస్థాన్?కు అంకారా మద్దతునిచ్చిందనే నెపంతో టర్కిష్? సంస్థకు అనుమతులను రద్దు చేశారు. ఇది ఉన్నపాటున తీసుకున్న నిర్ణయం. మన విదేశాంగ విధానం మరింత అర్థవంతమైనది అయివుంటే అంకారాతో దౌత్య ఘర్షణను నివారించి ఉండేది. 2020లో గల్వాన్? ఘర్షణలు చోటుచేసుకున్న వెన్వెంటనే బీజింగ్?కు వ్యతిరేకంగా న్యూఢిల్లీ చేపట్టిన చర్యలు సామాజిక మాధ్యమాల (బాధ్యతారహిత) యోధులు మన విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేసిన తీరుకు స్పష్టమైన నిదర్శనమనడంలో సందేహం లేదు. గల్వాన్? ఘర్షణల కారణంగా టిక్?––టాక్?పై నిషేధం విధించారు. చైనా సరుకులను బాయ్?కాట్? చేయాలని సంఘ్? పరివార్? శ్రేణులు పదే పదే డిమాండ్? చేశాయి. సరిహద్దుల్లో ఘర్షణలు మరింతగా పెచ్చరిల్లిపోయేలా మోదీ సర్కార్? తక్షణమే తగు చర్యలు చేపట్టాలనీ డిమాండ్? చేశాయి. ఆ చర్యలు ఎంతగా తీసుకున్నా విస్తరణవాద ఉన్మాదంలో ఉన్న చైనాను అవి ఎంతమాత్రం నిరోధించేవి కానే కావు. ఐదు సంవత్సరాల అనంతరం భారత పర్యటనకు వచ్చిన చైనా కమ్యూనిస్ట్? పార్టీ ప్రతినిధి బృందానికి బీజేపీ––ఆరెస్సెస్? నాయకత్వం ఆతిథ్యమిచ్చింది. మరి బీజింగ్? రాజకీయ శ్రేణులతో కాంగ్రెస్? పార్టీ చర్చలకు పూనుకున్నప్పుడు––జాతీయ ప్రయోజనాలను కాంగ్రెస్? పూర్తిగా ఉపేక్షిస్తోందని బీజేపీ శ్రేణులు గొంతులు చించుకున్నాయి, గుండెలు బాదుకున్నాయి. ఇప్పుడు తామే చైనా కమ్యూనిస్టులకు ఆతిథ్యమివ్వడం ఒక యథావిధి కార్యక్రమమని అంటున్నాయి. ఎంత నయవంచన!

# ఇలా..యుద్ధాలతో నశిస్తామా..

యుద్ధాలు లేకపోతే, ఉద్రిక్తతలు అంతరిస్తే ప్రపంచం ఎంతో అందంగా మారిపోతుంది, ఆర్థికంగా కళకళలాడుతుంది. ప్రపంచ జీడీపీ ఒక్కసారిగా అయిదు శాతం వరకూ ఎగబాకుతుంది. 2021లో చేసిన ఒక అధ్యయనం ప్రకారం యుద్ధాలు, ఘర్షణలే లేకపోతే– కృత్రిమ మేధ (ఏఐ), బయోటెక్నాలజీ, ఇంధన రంగాలు చాలా ఏళ్లక్రితమే మానవాళికి అందుబాటులోకొచ్చేవి. ఆకలి, అనారోగ్యం, దారిద్ర్యం అంతమయ్యేవి. మానవజాతి ఇంకా ఎంతో ప్రగతి సాధించి, ఆనందదాయక ప్రపంచం ఏర్పడి ఉండేది. చరిత్రలో నమోదైన తొలి రాజ్య విస్తరణ యుద్ధం క్రీస్తు పూర్వం 336––323 మధ్య జరిగింది. వ్యూహం, ఎత్తుగడల్లో ఆరితేరిన అలెగ్జాండర్? సాగించిన యుద్ధమది. అతడిని గ్రీకువీరుడిగా, జగజ్జేతగా నిలబెట్టడానికి ఆ యుద్ధం తోడ్పడి ఉండొచ్చుగానీ, అందులో మరణించిన సైనికులు, ప్రజల సంఖ్య లక్షల్లో ఉండవచ్చని అంటారు. ఇక దానివల్ల వచ్చిపడిన కరువు కాటకాలు, అంటువ్యాధుల సంగతి చెప్పనవసరం లేదు. ప్రపంచ జనాభా అప్పటికి దాదాపు 10 కోట్లకు మించదు. చాలా సమాజాలు ఈ యుద్ధం తర్వాత నిర్మానుష్యంగా మారడం లేదా బానిసలుగా పరాయి దేశాలకు పోవడం జరిగాయంటే జన నష్టం ఎంతగా జరిగి ఉంటుందో ఊహించుకోవచ్చు. అటుతర్వాత ప్రపంచవ్యాప్తంగా జరిగిన అనేకానేక యుద్ధాలు, వాటి పర్యవసానాలు లక్షలమంది ఉసురుతీశాయి. ఆధునిక ప్రపంచానికి పూర్వదశలో 1618––1648 మధ్య యూరప్?లో మూడు దశాబ్దాలపాటు సాగిన నిరంతరాయ యుద్ధాలు దాదాపు 80 లక్షల మందిని బలిగొన్నాయి. ఇందులో ఆ యుద్ధాలు తెచ్చిన కరువు, వ్యాధుల కారణంగా అకాల మరణం చెందిన వారు కూడా ఉన్నారు. అప్పటికి ప్రపంచ జనాభా దాదాపు 60 కోట్లు. ఇక ఇరవయ్యో శతాబ్దానికి వస్తే––యుద్ధతంత్రం, మారణాయుధాల విన్యాసం కొత్త పోకడలు పోయాయి. మొదటి ప్రపంచయుద్ధ సమయానికి ప్రపంచ జనాభా 200 కోట్లయితే, ఆ యుద్ధంలో దాదాపు 2 కోట్లమంది మరణించారు. రెండో ప్రపంచ యుద్ధం వల్ల సాగిన నరమేధంతోపాటు అది సృష్టించిన కరువు కాటకాలు, విరుచుకుపడిన వ్యాధుల వల్ల మృతి చెందినవారి సంఖ్య 8.5 కోట్లు! ఇది చరిత్రలో నమోదైన అతిపెద్ద ఉత్పాతం. ప్రస్తుతం సాగుతున్న రష్యా––ఉక్రెయిన్? యుద్ధంలో ఇప్పటికే లక్షలాది మంది మరణించారు. గాజాలో ఇజ్రాయెల్? జన హననం, ఇతరేతర యుద్ధాలు ఈ సంఖ్యను మరిన్ని లక్షలకు పెంచాయి. వరుస యుద్ధాలు, ఘర్షణలు మానవ జీవితాన్ని ఇక్కట్లపాలు చేస్తూ, కోలుకోలేని నష్టాలు కలగజేస్తు న్నాయి. సాధించుకున్న అభివృద్ధినంతా నీరుగారుస్తూ దశాబ్దాలూ, శతాబ్దాలూ వెనక్కి తీసుకెళ్తున్నాయి. చరిత్ర నేర్పిన గుణపాఠాలు ఈ పరీక్షా సమయంలో సమష్టితత్వాన్ని బోధిస్తున్నాయి. యుద్ధాల పర్యవసానంగా కలిగే నష్టాలను కనిష్ఠ స్థాయిలో ఉంచాలని, ప్రపంచ పౌరుల రక్షణకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరుతున్నాయి. విని, జీవితాలను నిలబెట్టుకోవడమా విస్మరించి నశించిపోవడమా అన్నది తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ధరిత్రి చరిత్రలో ఇంతవరకూ అయిదుసార్లు జీవుల సమూల నిర్మూలనలు జరిగాయంటారు. వాటిని 'బిగ్? ఫైవ్?'గా పిలుస్తారు. తొలిసారి 44.4 కోట్ల సంవత్సరాల క్రితం, ఆ తర్వాత 36 కోట్ల సంవత్సరాల క్రితం, ఆ తర్వాత 25 కోట్ల సంవత్సరాల క్రితం, దరిమిలా 20 కోట్ల సంవత్సరాల క్రితం, మరలా 6.6 కోట్ల సంవత్సరాల క్రితం డైనోసార్ల వంటి అభివృద్ధి చెందిన జీవులు సమూలంగా అంతరించాయని ఆ సిద్ధాంతం చెబుతోంది.

మీడియా టుడే

ఆదివారం, మార్చి 22, 2026

# ఎన్నికల సంస్కరణలపై చర్చించే దమ్ముందా ?

పార్లమెంట్ బృహత్తర బాధ్యతను నిర్వహించాల్సిన సమయం వచ్చింది. సమగ్ర ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. దీనిపై పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలి. అప్పుడే ఎన్నికల సంస్కరలప చర్చకు అర్థం ఉంటుంది. రాజ్యాంగం గురించి గొప్పగా మాట్లాడుతున్న వారు అప్పుడు రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల సంఘంపై విమర్శలు చేయకుండా చూడాలి. అలా చేస్తే శిక్షార్హులు అయ్యేలా చేయగలగాలి. సర్‌పై చర్చకు అనుమతించినందున పార్లమెంటులో ఈ అంశాలన్నీ చర్చించాలి. అనేకానేక అంశాలు చర్చ చేయాలి. దేశానికి గుదిబండగా మారిన గవర్నర్ వ్యవస్థ, మండలి వ్యవస్థ, ఒకే వ్యక్తి వరుసగా చట్టసభలకు ఎన్నికవ్వడం, డబుల్ పెన్షన్లు పొందడం వంటివన్నీ ఈ ఎన్నికల సంస్కరణలపై జరిగే చర్చలో భాగం కావాలి. అప్పుడే ప్రభుత్వ చిత్తశుద్ధి కూడా బయట పడుతుంది. అలాగే విపక్షాల నిజాయితీ కూడా ప్రజలకు తెలుస్తుంది. ఎన్నికల సంస్కరణలపై తూతూ మంత్రంగా చర్చించకుండా ఈ అంశాలను చర్చించాలి. విపక్షాల సూచనలనలు పరిగణించాలి. అంతా కలసి సమగ్ర ఎన్నికల విధానం రూపొందించాలి. అలాగే ఇటీవల పదవీ విరమణ చేస్తూ..సుప్రీం ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ చేసిన వ్యాఖ్యలను కూడా చర్చించాలి.ఎస్సీల్లో క్రిమీలేయర్ వర్తింప చేయాలన్న సూచనలు సభముందు చర్చించాలి. ఇకపోతే... ఇంతగా టెక్నాలజీ పెరిగినా..దానిని కేంద్ర ఎన్నికల సంఘం వినియోగించుకోవడం లేదేమో అని అనిపిస్తోంది. ఓటర్ల జాబితా మొదలు, ఓటరు నమోదు ప్రక్రియన సులువుగా చేయడం, లేని ఓట్లను తొలగించడం అన్నది సులువుగా జరగాలి. కానీ అలా జరగడం లేదనడానికి సర్ ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు రుజువు చేస్తున్నాయి. ఇటీవల ఉడాయ్ 2కోట్ల ఆధార్ కార్డులన నంబర్లను తొలగించింది. ఎక్కడా గందరగోళ రాలేదు. కాన ఓటు వషయంలో మాత్రం గందరగోళం ఏర్పడుతోంది. పక్కాగా ఓటు నమోదు, జాబితా రూపకల్పన, ఓటు అడ్రస్ మార్చుకోవడం అన్నది కంప్యూటర్ ముందు కూర్చుంటే అయిపోవాలి. నకిలీ ఓటు నమోదయితే కఠిన శిక్షలు అమలు కావాలి. మనదేశంలో తప్పులకు కఠిన శిక్షలు లేకపోవడం వల్లనే నేరాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం ఈ తరహాలో ఆలోచన చేయాలి. ఓటును ఆధార్‌తో అనుసంధానం చేయడమే గాకుండా పక్కా ఓటరు కార్డు, జాబితాను రూపొందించాలి. సర్ లాంటి ప్రక్రియను ప్రతి ఎన్నికలకు ముందు జరపాలి. దొంగ ఓట్లను, చనిపోయిన వారి ఓట్లను నిరంతరం తొలగించేలా వ్యవస్థను రూపొందించాలి. ఇకపోతే భారత ఎన్నికల సంఘం 12 రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్‌ఐఆర్, దాని అమలు విధానం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో భవిష్యత్‌లో ఇలాంటి వివాదాలు రాకుండా పక్కాగా లక్ష్యాలను నిర్దేశించేలా పార్లమెంట్ చట్టాలను ఆమోదించాలి. కేరళ, తమిళనాడు, పశ్చిమ



బెంగాల్‌తోపాటు గుజరాత్‌లో సర్‌పై వివాదాలు రాకుండా చేయగలగాలి. ఇకపోతే బిఎల్‌ఓల మృతి వార్తలను దీనికి ఆపాదిస్తూ అసలు వ్యవస్థ పనిచేయకుండా చేయాలన్న మమతా బెనర్జీ లాంటి వారికి గట్టిగా సమాధానం చెప్పాలి. బీహార్‌లో ప్రారంభమైన ఎస్‌ఐఆర్ పక్రియ రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు విచారించింది. ఇసి నుంచి వివరాలు తీసుకుంది. అయినా వివాదాలు సృష్టించేందకు విపక్షాలు చేస్తున్న ప్రయత్నాలు సరికాదు. ఇది రాజ్యాంగ విధులను అడ్డుకోవడం తప్ప మరోటి కాదు. ఓటర్లు బూత్ లెవల్ అధికారుల ద్వారా అందజేయ బడిన ఎన్యూమరేషన్ ఫారాలను నింపి, తమ వివరాలను 2002–2005 నాటి ఓటర్ల జాబితాలతో సరిపోల్చాలి. 12 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎక్కువ మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశామని ఇసిఐ చెబుతున్నది. నిజమైన ఓటర్లు నింపాదిగా ఉండవచ్చు. వచ్చే నెలలో విడుదల కాబోయే ముసాయిదా జాబితాల్లో నమోదుకి అవసరమైన పత్రాలపై కూడా గందరగోళం లేకుండా చూడాలి. ఇంటింటికీ వెళ్లాలని చెప్పిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్తాయిలో బిఎల్‌వోలు పనిచేయాలి. పక్కాగా సమాచారం సేకరించాలి. ప్రతి ఓటరూ పాత రికార్డులు లేదా ఇసిఐ పేర్కొన్న పత్రాల ఆధారంగా తన చెల్లుబాటు నిరూపించాలి. సవరించిన జాబితాల్లో తప్పుడు నమోదు సమస్యలను కూడా పరిశీలించడం ద్వారా ఎక్కడా ఎలాంటి అపోహలకు తావులేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే. సార్వత్రిక వయోజన ఓటుహక్కును పరిరక్షించేందుకు, సాంకేతిక ఆధారిత డీ డూప్లికేషన్ తోపాటు, మరింత ఓర్పుతో ఇంటింటికీ వెళ్లి ధృవీకరణ చేసే పద్ధతిని ఇసిఐ ఎంచుకోవాలి. ప్రధానంగా టెక్నాలిజితీ నకిలీ ఓట్లకు చెక్ పెట్టవచ్చు. ఎఐ వినియోగం పెంచుకోవాలి. వయోజనులందరికీ ఓటుహక్కు పరిరక్షణ కంటే మరో ధర్మం ఉండరాదు. ఎన్నో సంవత్సరాలుగా ఓటర్ల జాబితాల్లో ఉన్న పౌరులు తమ అర్హతను నిరూపించుకోవాల్సిన పరిస్థితి రాకుండా చూడాలి. ఖచ్చితమైన నమోదు బాధ్యతను కేంద్ర ఎన్నికల సంఘం పాటించాలి. అంతేగాక గందరగోళానికి దారితీసేలా చర్యలు ఉండరాదు. ఈ క్రమంలో కేంద్రం కూడా చిత్తశుద్ధితో వ్యవహరించాలి. ఓటరు నమోదు అన్నది వ్యవస్థీకృతం కావాలి. పక్కాగా ఓటు నమోదు సాగాలి. ఎన్నికల సంస్కరణలపై చర్చలో ఇలాంటి అంశాలను అన్నింటినీ చర్చించాలి. విపక్షాల సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవాలి. దేశం అభివృద్ధి చెందాలంటే పక్కా ఓటు నమోదు వ్యవహారం ఉండాలి. లోటుపాట్లను చర్చించి సమగ్ర విధానంతో ముందుకు సాగేలా సవరణలకు వెనకాడరాదు.

# అడ్డూ అదుపులేని వెండి ధరలు

**న్యూఢిల్లీ:** వెండిధరలు అదరగొడుతున్నాయి. బంగారంతో నాకేంటి పోటీ అన్నట్లుగా అమాంతంగా పెరుగుతున్నాయి. పెరగడమే తప్ప తగ్గడం లేదు. సరిగ్గా ఏడాది క్రితం వెండి ధర కిలో తొలిసారి లక్ష రూపాయలు దాటితే అంతా అబ్బో అనుకున్నారు. కానీ, ఇప్పుడు అదే వెండి పసిడికి ఏమాత్రం తక్కువ కానంటోంది. పట్టపగ్గాల్లేకుండా దూసుకెళుతోంది. దేశీయంగా కిలో వెండి రూ.1.84 లక్షల వద్ద సరికొత్త రికార్డు గరిష్ఠాలను నమోదు చేసింది. అటు పసిడి సైతం రూ.1.30 లక్షల పైనే పలుకుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధర పెరగడానికి తోడు, రూపాయి విలువ పతనం కావడమూ ఈ లోహాల ధరల పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. వెండి అత్యధికంగా రూ.3,126 పెరిగి రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరింది. బుధవారం డాలరుతో రూపాయి మారకం విలువ 90 మార్కు దాటింది. దీంతో దేశీయంగా వీటి ధరలు పెరిగాయి. దీనికితోడు యూఎస్ ఫెడ్ వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు కూడా అంతర్జాతీయ మార్కెట్‌లో ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,204 వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 57.90 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.1.32 లక్షలు పలుకుతుండగా.. కిలో వెండి రూ.1.83 లక్షలుగా ఉంది. గతంలో దేవుళ్ల బొమ్మలు, పూజా సామగ్రి, సంపన్నుల ఇళ్లల్లో పళ్లాలు, గ్లాసు లకు వెండిని దేశీయంగా వినియోగించేవారు. కొవిడ్ తర్వాత పరిస్థితులు మారాయి. పారిశ్రామి కం గా వెండి వినియోగం పెరిగింది. సౌర విద్యుత్ రంగం, విద్యుత్ కార్లు, మొబైల్స్ తదితర రంగాల నుంచి దీనికి డిమాండ్ పెరిగింది. దీనికి తోడు చిన్న మదుపరులు పెట్టుబడి కోసం వెండిని కొనడం ప్రారంభించారు. ద్రవ్యోల్బణాన్ని తట్టుకునే శక్తి బంగారంతో పాటు వెండికీ ఉందని చెబుతుండటంతో, మదుపరుల్లో ఆసక్తి పెరుగుతోంది. దీంతో ఈటీ ఎఫ్‌ల లో పెట్టుబడులు పెడుతున్నారు.




# ఆ చట్టం...వ్యవసాయానికి ఉరితాడు




కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన '2025 విత్తన చట్టం' ముసాయిదా కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టడం కోసమే. ప్రతిపాదిత చట్టంలో కేంద్ర విత్తన కమిటీకి చైర్మన్ సహా మరో 27 మందిని ఎన్నుకోవాలనీ, షెడ్యూల్ 1 పార్ట్–ఎలో చూపిన నామినేట్ కమిటీలో మెజార్టీ కార్పొరేట్ సంస్థలకు అనుకూ లంగా ఉన్నవారినే నియమిస్తారని వేరే చెప్పనవసరం లేదు. సెక్షన్ 9 ప్రకారం రిజిస్ట్రేషన్, సబ్ కమిటీలు, సెక్షన్ 10 ప్రకారం వేసే రాష్ట్ర విత్తన కమిటీల ఎంపికలో పారదర్శకత ఉండదు. 1966 విత్తన చట్టం, సీడ్ కంట్రోల్ ఆర్డర్ 1983 బదులుగా... 2025 విత్తనాల ముసాయిదా బిల్లును మోదీ ప్రభుత్వం విడుదల చేసింది. రానున్న వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లో ఈ బిల్లును ఆమోదించటానికి ముందు డిసెంబర్ 11వ తేదీలోగా ప్రజల నుంచి అభిప్రాయాలను కోరుతూ ఈ ముసాయిదా బిల్లును ప్రకటించింది. టాటా, బిర్లా, ఐటీసీ లాంటి సంస్థలే కాక విదేశీ కార్పొరేట్ సంస్థలైన 'మోన్‌సాంటో, బేయర్, డుపాంట్, సింజెంటా, కార్గిల్' సంస్థలు విత్తనరంగంపై పూర్తి ఆధిపత్యాన్ని సంపాదించాయి. విత్తన ధరలను ఇష్టారీతిగా పెంచటం, నాణ్యత లేనివి, పాలినేషన్ తక్కువ ఉన్నవి రైతులకు అంటగట్టి లాభాలు పొందుతున్నాయి. వాస్తవానికి విత్తన చట్టం రాజ్యాంగం రీత్యా రాష్ట్ర జాబితా లోనిది. 2017లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని ఆమోదించకుండా కేంద్రం అడ్డుకున్నది. స్థానికంగా పరిశోధన జరిపిన విత్తనాలే రైతులకు ఉపయోగపడ్డాయి. విదేశీ వాతావరణంలో జరిపిన ప్రయోగాలు ఇక్కడ ఉపయోగపడవు. గతంలో బీటీ విత్తనాల వల్ల రైతులు అనేక విధాలుగా నష్టపోయారు. నాణ్యత లేని విత్తనాలు సరఫరా చేస్తే లైసెన్సులు రద్దు చేయటం, జైలుశిక్షలు విధించటం లాంటి పెనాల్టీలు ఈ ముసాయిదా చట్టంలో లేవు. రైతుల ప్రయోజనాలకు అనుకూలంగా దేశీయ టెక్నాలజీని వినియోగించి వాతావరణ జోన్లలో ప్రయోగాలు, పరిశోదనలు చేసి రైతులకు అందించే విధంగా విత్తన చట్టాన్ని రూపొందించినప్పుడే రైతులకు మేలు జరుగుతుంది. విత్తన నాణ్యతపైనా, జెర్మినేషన్ పైనా మరింత స్పష్టత కావాలి. రాష్ట్రాల స్థాయిలో నిపుణులతో సమావేశాలు ఏర్పాటు చేసి విత్తన చట్ట ముసాయిదాను రూపొందించటం అవసరం. కార్పొరేట్ సంస్థలు విత్తనాల వ్యాపారం ద్వారా ఏటా వేల కోట్లు రైతుల నుంచి దోచుకుంటున్నాయి. అందుకు అవకాశం లేకుండా రైతులకు రక్షణ కల్పించేలా చట్టంలో మార్పులు చేయాలి. రైతుల సృజనాత్మక చొరవను పెంచే గ్రామీణ విత్తన కేంద్రాల అభివృద్ధిని పాలకులు గాలికి వదిలేశారు. విత్తనాలను రైతులే సొంతంగా తయారు చేసుకునే హక్కును ప్రోత్సహించకపోగా, వారిపై దొంగ అనే ముద్రలు వేసే స్థితికి వెళ్లారు. భారతదేశ విత్తన సంపదను కాపాడవలసిన అవసరం గురించి ఏనాడో మరిచిపోయారు. విత్తన స్వావలంబనను అందుబాటులోకి తీసుకురావటం, విత్తన సరఫరాలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచటం ద్వారా రైతుల హక్కులను కాపాడే లక్ష్యాన్ని విస్మరించారు. రైతులు తయారు చేసిన విత్తనాలను ఏదో ఒక కంపెనీ కొనుక్కుని తమ బ్రాండ్ వేసుకుని మార్కెట్లో అమ్ముకుని పెద్దఎత్తున సొమ్ము చేసుకుంటున్నది. పేటెంట్ ఉన్న బ్రాండెడ్ విత్తనాలను మాత్రమే వాడాలనే ప్రమాదకరమైన అంశాన్ని ఈ ముసాయిదా బిల్లులో ప్రతిపాదించారు. ఈ బిల్లు విత్తన దిగుమతులను సరళీకరించి, బడా కార్పొరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చిపెట్టే విధంగా రూపొందించారు. ప్రపంచ విత్తన వెరైటీలను భారతదేశంలోకి విచక్షణారహితంగా అనుమతించి, దేశీయ విత్తనాభివృద్ధికి సమాధి కట్టే విధంగా ఈ బిల్లు ఉన్నది. ముసాయిదా చట్టంలో రూపొందించిన నిబంధనలన్నీ బడా కార్పొరేట్ కంపెనీలు భారతదేశ విత్తన మార్కెట్లో మరింత స్వేచ్ఛగా, దూకుడుగా ముందుకు వెళ్లటానికి ఉపయోగపడతాయి. రైతు ప్రయోజనాలకు, అంతిమంగా మన వ్యవసాయ రంగానికి ఉరితాడును బిగించే విధంగా ఉన్న ఈ విత్తన బిల్లును రైతు సంఘాలు సమైక్యంగా తిప్పికొట్టాలి.

# మోదీ సలహా విపక్షాలు పాటిస్తాయా



'ఇక్కడ శీతాకాలానిదే విజయం. అధికార సోపానాల మంచు సామ్రాజ్యాలకోసం పోటీపడాలంటే ఇక్కడ రక్తం చల్లపడాలి..' అని ఒక కవి రాసినట్లు బిహార్ ఎన్నికల తర్వాత ప్రారంభమైన పార్లమెంటు సమావేశాలు చాలా స్తబ్దంగా జరుగుతున్నాయి. ఇదే సమయంలో దేశ రాజధానిని, పొరుగు ప్రదేశాలను గజగజా వణికిస్తున్న చలి గాడ్పులు తీవ్రమవుతున్నాయి. మరోవైపు చలితో పోటీపడుతున్న వాయు కాలుష్యం మరింత దట్టమై ఊపిరితిత్తుల్లోకి దూసుకుపోయి శ్వాసించడాన్ని దుర్భరంగా మారుస్తోంది. కళ్ల ముందు పొగమంచు కమ్ముకుని ఉదయాలూ, సాయంత్రాలూ కారుమబ్బుల మధ్య ప్రయాణిస్తున్నట్టు అనిపించే వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఊపిరి పీల్చడానికి కష్టపడుతూనే కళ్లు మండుతున్నా ఢిల్లీ వాసులు తమ ప్రయాణాలు సాగిస్తున్నారు. 'కాలుష్య నివారణకు మీరేం చేస్తున్నారో చెప్పండి..' అని సుప్రీంకోర్టు కేంద్రంపై మరోసారి మండిపడింది! చాలా మంది మనుషుల మాదిరే సుప్రీంకోర్టుకూ జ్ఞాపకశక్తి తక్కువేనేమో? గత ఏడాది సరిగ్గా ఇవే రోజుల్లో వాయు కాలుష్యం నివారణ విషయమై కేంద్రాన్ని సుప్రీంకోర్టు గట్టిగా నిలదీసింది. న్యాయమూర్తులు మారుతున్నారు కాని ప్రజలకు న్యాయం మాత్రం గగన కుసుమంగా మారింది సుమా! ఈ ఏడాది పార్లమెంట్ శీతాకాల సమావేశాలూ ప్రభుత్వ, ప్రతిపక్షాల తీరుతెన్నుల్లో మార్పేమీ లేదన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. గత ఏడాది శీతాకాల సమావేశాల్లో ఉభయ సభల్లో ప్రశ్నోత్తరాల సమయం దాదాపు పూర్తిగా స్తంభించిపోయింది. మణిపూర్‌లో అల్లర్లు తదితర అంశాలపై చర్చకు అనుమతించలేదంటూ అప్పటి రాజ్యసభ చైర్మన్ దన్‌ఖడ్‌ను తొలగించేందుకు ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని సైతం ప్రవేశపెట్టాయి. ప్రతిపక్షాల అవిశ్వాస తీర్మానాన్ని అధికార పక్షం తిరస్కరించింది. అయితే ఆ తర్వాతి రోజుల్లో అదే చైర్మన్‌పై ప్రభుత్వమే విశ్వాసాన్ని కోల్పోయి ఆయనను ఇంటికి పంపిస్తుందని కానీ, ఈ ఏడాది శీతాకాల సమావేశాలు కొత్త చైర్మన్ ఆధ్వర్యంలో జరుగుతాయని కాని నాడు ఎవరూ ఊహించలేదు. గత ఏడాది హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం తర్వాత సమధికోత్సాహంతో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రతిపక్షాలను పూచికపుల్లల్లా పరిగణించింది. ఈ ఏడాది కూడా బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కనీవినీ ఎరుగని విజయం తర్వాత జరుగుతున్న ఈ శీతాకాల సమావేశాల్లో పాలకపక్షం సహజంగానే విజయోత్సాహంతో ఉన్నది. మరి మరింత బలహీనపడిన ప్రతిపక్షాలను బీజేపీ లెక్కచేస్తుందని మాత్రం ఎవరనుకుంటారు? ఎన్నికల్లో విజయాలు, చట్టసభల్లో సంఖ్యాబలం మాత్రమే ఒక పార్టీ జయాపజయాలకు కొలమానం కదా. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శీతాకాల సమావేశాల తొలిరోజే విపక్షాలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. 'బిహార్ ఎన్నికలకు ముందు దేశంలో తమకు అనుకూల వాతావరణాన్ని సృష్టించుకునేందుకు ప్రతిపక్షాలు వర్షాకాల సమావేశాలను ఉపయోగించుకోవాలని అనుకున్నాయని, ఇప్పుడు ఓటమి తర్వాత తమ నిరాశా నిస్పృహలను వ్యక్తం చేసేందుకు శీతాకాల సమావేశాలను ఉపయోగించుకోవాలని అనుకుంటున్నాయని' ఆయన వ్యంగ్యంగా విమర్శించారు. ప్రతిపక్షాలు తమ వ్యూహాన్ని, వైఖరిని మార్చుకోవాలని, కావాలంటే తాను అవి తమ పనితీరు మెరుగుపరుచు కునేందుకు వాటికి సలహాలు ఇస్తానని కూడా ఆయన అన్నారు. డ్రామాలు, నినాదాలకు పార్లమెంటు వెలుపల అనేక వేదికలు ఉన్నాయని, పార్లమెంట్ను ఎట్టి పరిస్థితులలోను వాటికి వేదికగా చేసుకోకూడదని ఆయన హితవు చెప్పారు. నిజానికి ఆపరేషన్ సిందూర్ విషయంలో ఇంటా బయటా అనేక ఒత్తిళ్లను ఎదుర్కొన్న మోదీ సర్కార్‌ను గత వర్షాకాల సమావేశాల్లో ప్రతిపక్షాలు నిర్దాక్షిణ్యంగా నిలదీశాయి. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై కూడా అవి గందరగోళం సృష్టించాయి. ప్రతిరోజూ పార్లమెంట్ ఆవరణలోనూ, ఉభయ సభల్లోనూ ప్లకార్డుల ప్రదర్శన, నినాదాలు చేయడం ద్వారా మోదీ సర్కార్‌ను ఆత్మరక్షణలో పడవేసినట్లు ప్రతిపక్షాలు భావించాయి. కేవలం ఆపరేషన్ సిందూర్‌పై మాత్రమే రెండున్నర రోజులు చర్చించిన ఆ సమావేశాలు అంతకు మించి ఒక్క రోజు కూడా సాగకపోయినప్పటికీ ప్రభుత్వం ఉభయ సభల్లోనూ 15 ముఖ్యమైన బిల్లులను గందరగోళం మధ్యే ఆమోదించుకోగలిగింది. వర్షాకాల సమావేశాల తర్వాత జరిగిన బిహార్ ఎన్నికల్లో ప్రతిపక్షాలు విజయం సాధించలేకపోవడం ఆశ్చర్యకరమైన విషయమే. ఆపరేషన్ సిందూర్‌ను ఆకస్మికంగా నిలిపివేయడంపై విపక్షాల విమర్శలను బిహార్ ప్రజలు పట్టించుకోలేదా? పెద్ద ఎత్తున ఓటర్లను తొలగించేందుకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను చేపట్టారని తీవ్ర రభస చేసిన విపక్షాలను ఓటర్లు ఎందుకు విస్మరించారు? పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలు ప్రజలపై ప్రభావం చూపించడం లేదా? పార్లమెంట్ లోపలే కాదు, బయట కూడా 'సర్'పై విపక్షాలు నిరసన యాత్రలు, సభలు నిర్వహించాయి. అయినా ఎన్నికల ఫలితాలు మాత్రం వారు ఊహించని విధంగా వచ్చాయి. అయినప్పటికీ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజు నుంచే 'సర్'పై విపక్షాలు ఉభయ సభలను స్తంభింపచేయడం మొదలుపెట్టాయి. ఢిల్లీలో ఎర్రకోట వద్ద బాంబు పేలుళ్లపై చర్చ జరగాలని డిమాండ్ చేశాయి పార్లమెంట్ ఆవరణలో సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకతో సహా ప్రతిపక్ష నేతలు అందరూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. మోదీ సర్కార్ వీటన్నింటినీ మాత్రం లెక్కచేయకుండా మొదటి రోజునుంచే గందరగోళం మధ్య బిల్లులను ఆమోదింపచేసుకోవడం మొదలుపెట్టింది. చివరకు 'సర్'పై నిర్దిష్టంగా కాకపోయినా స్థూలంగా ఎన్నికల సంస్కరణలపై వచ్చే వారం చర్చకు ప్రభుత్వం అంగీకరించింది. చర్చించినంత మాత్రాన ఏమి జరుగుతుంది? సవరణ పేరుతో దళితులు, ఓబీసీలు, అణగారిన వర్గాల ఓటర్లను తొలగిస్తున్నారని విపక్ష నేతలు చేసే ఆరోపణలను ప్రభుత్వం అంగీకరిస్తుందా? ఎన్నికల సంఘం ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ బీజేపీ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారన్న విపక్షాల విమర్శలకు ప్రభుత్వం ఏ విధంగా ప్రతిస్పందిస్తుంది? ఓటర్ల జాబితా సవరణను వేగవంతం చేయడంతో భయాందోళనలను, పని ఒత్తిళ్లను ఎదుర్కోలేక ఒక్క బెంగాల్‌లోనే నలుగురు బీఎల్‌ఓలతో సహా దాదాపు 39 మంది మరణించారని ప్రతిపక్షాలు చెప్పిన విషయాల్లో వాస్తవాలు ఉన్నాయని కేంద్రం ఏకీభవిస్తుందా? సర్‌పై చర్చకు ముందు ప్రభుత్వం ఈ నెల 8, 9 తేదీల్లో వందేమాతరం లిఖించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పార్లమెంట్‌లో చర్చను నిర్వహించడం ఈ శీతాకాల సమావేశాల్లో చెప్పుకోదగ్గ విశేషం. బంకించంద్ర ఛటర్జీ రచించిన ఈ గీతాన్ని రవీంద్రుడు తొలుత కాంగ్రెస్ సదస్సులో ఆలపించారు. తదాది ఆ గీతం భారత స్వాతంత్ర్య పోరాట చైతన్య గీతమై పల్లవించింది. వందేమాతరం ఆలపించినందుకే నిజాం ప్రభుత్వం పీవీ నరసింహారావుతో సహా పలువురు విద్యార్థులను ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బహిష్కరించింది. నిజానికి స్వాతంత్ర్య పోరాటం నిర్వహించిన చరిత్ర తమకు ఉన్నదని చెప్పుకుంటున్న కాంగ్రెస్ వందేమాతరం శతాబ్దిన్నర ఉత్సవాలను తానే ఘనంగా నిర్వహిస్తూ ప్రజల్లోకి వెళ్లాల్సిన విలువైన సందర్భమది. కానీ కాంగ్రెస్‌కు దక్కాల్సిన ఘనతను బీజేపీయే ఇప్పుడు దక్కించుకోవడమే కాక జాతీయవాద భావాలను పురికొల్పి తన రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకునేందుకు పెద్ద ఎత్తున సంకల్పించింది. పైగా మతశక్తులను బుజ్జగించేందుకు వందేమాతరంలో కొన్ని చరణాలను తొలగించడం ద్వారా దేశ విభజన బీజాలను కాంగ్రెస్ నాటిందని మోదీతో పాటు బీజేపీ నేతలు గుప్పించిన ఆరోపణలు కాంగ్రెస్‌ను మరింత ఆత్మరక్షణలో పడవేశాయి. ఏ చారిత్రక సందర్భంలో తాము అలా చేయవలసి వచ్చిందో, రాజ్యాంగ సభ దాన్ని ఎలా ఆమోదించిందో కాంగ్రెస్ సమర్థంగా సమర్థంగా వివరించలేకపోతున్నదా అన్న భావన కలుగుతోంది. ఇప్పుడు వందేమాతరంపై జరిగే చర్చను కూడా బీజేపీ పార్లమెంట్లో తమకే పూర్తిగా అనుకూలంగా, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మార్చేందుకు కచ్చితంగా ప్రయత్నిస్తుంది. ఇలాంటి విషయాల్లో కాంగ్రెస్‌కు కాలం అనుకూలంగా లేదన్న వాస్తవాన్ని ఆ పార్టీ నేతలు అంగీకరించలేకపోతున్నారు. పార్లమెంట్ సమావేశాల సమయంలోనే డిసెంబర్ 4, 5 తేదీల్లో రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌లో రెండు రోజులు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రష్యాతో కీలకమైన సైనిక, వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేయడం మోదీ సర్కార్‌కు మరింత ఆత్మస్థైర్యం కలిగించే విషయం. రష్యాతో సంబంధాలను తగ్గించుకోవాలని అమెరికా తీవ్ర ఒత్తిడి చేస్తున్న సమయంలో ఆ దేశంతో ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా పెంపొందించుకునేందుకు భారత్ నిర్ణయించుకోవడం ఒక కీలక పరిణామం, సందేహం లేదు. పుతిన్ పర్యటననూ మోదీ తన ప్రతిష్ఠను పెంచుకునేందుకు ఆయన సద్వినియోగం చేసుకుంటారనడంలో సందేహం లేదు. ఈ మొత్తం పరిణామాల క్రమంలో కాంగ్రెస్, ప్రతిపక్షాలు తమ భావి కార్యాచరణను ఏ విధంగా నిర్ణయించుకోవాలన్న విషయమై అయోమయంలో ఉన్నాయని చెప్పక తప్పదు. పార్లమెంటులో నినాదాలు చేస్తూ నిరసనలు వ్యక్తం చేయడం వల్ల సాధించేదేమీ ఉండదు. విపక్షాలను ఉద్దేశించి మోదీ చేసిన వ్యాఖ్యలను సలహాలుగా అవి ఎందుకు పాటించకూడదు? అందులో తప్పేమీలేదు. ప్రతిపక్షాలే కాదు, మన ప్రజాస్వామ్యం సుస్థిరంగా, క్షేమంగా ఉండాలని, ప్రజలు చైతన్యవంతులు కావాలని కోరుకునేవారంతా తమ పోరాట రూపాల్ని మరోసారి సమీక్షించుకోవాల్సిన అవసరం ఉన్నదేమో!

# తక్కువ వడ్డీతో లోన్ కావాలా.. ఇలా చేయండి!

జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా బంగారం ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఏడాది క్రితం రూ. 40 వేలు ఉన్న పసిడి ధర ప్రస్తుతం రూ. లక్షకు పైగా పెరిగిపోయింది. రోజురోజుకూ పెరుగుతున్న బంగారం ధరలతో పుత్తడి ప్రియులు షాక్‌కు గురవుతున్నారు. బంగారం కొందామంటే అందని ద్రాక్షలా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారతీయులు ముఖ్యంగా బంగారం అంటే చాలా విలువ ఇస్తారు. దేశంలోని మహిళలు బంగారు ఆభరణాలు ధరిస్తారు. పేదవారి నుంచి ధనికులు వరకు తమకు వీలైనంత బంగారం కొనుగోలు చేస్తారు.ముఖ్యంగా మహిళలకు సారీ ఫంక్షన్, పెళ్లి సమయంలో కట్నంగా బంగారు ఆభరణాలు అందజేస్తారు. దీంతో బంగారం వాడకం మిగితా దేశాలతో పోలిస్తే మనదేశంలోనే ఎక్కువ. ఇక డిమాండ్‌కు తగ్గట్టుగానే ధరలు కూడా ఆకాశాన్నంటున్నాయి. ధరల పెంపుతో ప్రతి ఒక్కరూ బంగారాన్ని ఇన్వెస్ట్ చేయడం ప్రారంభించారు. కేవలం ఆభరణంగా, పెట్టుబడిగానే కాకుండా ఆర్థిక అవసరాల్ని వేగంగా తీర్చే నగదు వనరుగా బంగారం మారడంతో తాకట్టు పెట్టడం ద్వారా కూడా లోన్లు పొందొచ్చు. గత జూన్ వరకు చూస్తే భారతీయుల దగ్గర బంగారం నిల్వలు 34,600 టన్నులకు చేరాయని.. దీని విలువ చూస్తే ఏకంగా రూ. 335 లక్షల కోట్లుగా ఉంటుందని అమెరికా ఆర్థిక సేవల సంస్థ మోర్గాన్ స్టాన్లీ అంచనా వేసింది. ఎక్కువ భాగం ఇంట్లోని లాకర్లలో నిరుపయోగంగా ఉంటున్నట్లు తెలిపింది. ఈ మధ్య బంగారం ధరలు పెరుగుతున్నందున గోల్డ్ ని అమ్మేందుకు బదులు లోన్ రూపంలో తీసుకునే వారి సంఖ్య పెరుగుతోంది. ముఖ్యంగా మధ్యత రగతి ప్రజలు గోల్డ్ లోన్ తీసుకు నేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సంస్థ తెలిపింది. ముఖ్యంగా లోన్ తీసుకునేవారు పర్సనల్ లోన్, క్రెడిట్ కార్డుల కంటే



బంగారం తాకట్టు పెట్టి లోన్ పొందుతున్నారు. పర్స నల్ లోన్, క్రెడిట్ కార్డుల ద్వారా ఎక్కవ వడ్డీ పడుతుంది. అదే గోల్డ్ లోన్ తీసుకుంటే వడ్డీ తక్కువగా ఛార్జ్ చేస్తారు. అధిక వడ్డీ కంటే తక్కువ వడ్డీ పడుతున్నందున బంగా రం తాకట్టుపెట్టి లోన్ తీసుకునేం దుకు ముందుగా ఆలోచిస్తున్నారు. మరో ముఖ్యమైన విషయం ఏంటం టే.. ఇక్కడ క్రెడిట్ స్కోర్, ఇన్ కమ్ ఉండాల్సిన పని లేదు. దీంతో బంగారంపై లోన్ కి ఎలాంటి రిస్క్ ఉండదు. బంగారం విలువను బట్టి అందులో 70-85 శాతం లోన్ ఇస్తారు. ఇక బ్యాంకులు లోన్ కూడా త్వర గానే ఇస్తారు. ఆభరణాల నాణ్య త పరిశీలించి.. బ్యాంకులు గంటల వ్యవధిలోనే లోన్ మంజూరు చేస్తా యి. ఇతర పర్సనల్ లోన్, ఎడ్యుకేషన్ లోన్, వెహికిల్ లోన్ వంటి వాటితో పోలిస్తే.. గోల్డ్ లోన్ వడ్డీ రేట్లు చాలా తక్కువగా (కనీసం 10-18 శాతం) ఉండనున్నాయి. బంగారు రుణాల చెల్లింపులపై ఈఎంఐ లేదా వడ్డీని నెలవారీగా కా కుండా 3/6 నెలలకు ఓసారి చెల్లిం చవచ్చు. అంతేకా కుండా లాస్ట్ పేమెంట్ లో అసలు చెల్లించే బుల్లెట్ పేమెంట్ ఆప్షన్ ద్వారా కూడా సెటిట్ మెంట్ చేసుకోవచ్చు.

## రోజుకు రూ. 200 మీద కాదనుకుంటే..

# లక్షన్నర మీ సొంతం.. ఎలాగంటే..




ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు భవిష్యత్తు అవసరాల కోసం నగదు పొదుపు చేస్తున్నారు. నగదు పొదుపు చేసేందుకు బ్యాంకుల్లో అనేక పథకాలు ఉన్నా.. చాలా మంది పోస్టాఫీస్‌లను ఆశ్రయిస్తున్నారు. ఇందులో నగదు పెడితే ఎక్కడికి పోదనే ఒక నమ్మకం ప్రజల్లో బలంగా ఉంది. నగదు పొదుపు కోసం పోస్టాఫీస్‌ల్లో చాలా పథకాలు ఉన్నాయి. అందులో ఒకటి ఆర్డీ.. అంటే రికరింగ్ డిపాజిట్ పథకం. కేవలం రోజుకు రూ. 200 కడితే.. నెలకు రూ. 6 వేలు అవుతుంది. అలా రెండేళ్లు కట్టాలి. మొత్తం రూ.1,44000 అవుతుంది. దీనికి 6.7 శాతం వడ్డి అదిస్తుంది. అంటే రూ.10,112 వస్తుంది. అంటే రెండేళ్ల తర్వాత మొత్తం రూ. 1,54112 వస్తుంది. ఒక వేళ.. మీకు అత్యవసరంగా నగదు అవసరమైతే.. మీ మొత్తం డిపాజిట్‌లో 50 శాతం వరకు రుణం పొందవచ్చు. ఇక పోస్టాఫీస్‌లో ఆర్డీ కట్టేందుకు ఏడాది, రెండేళ్లు, మూడేళ్లు, ఐదేళ్లు కాల పరిమితి ఉంటుంది. మనం ఎన్నేళ్లకు నగదు కడితే అందుకు తగ్గట్టుగా వడ్డీ వస్తుంది. ఉదాహరణకు.. ఐదేళ్లకు ఆర్డీ కడితే..60 నెలల తర్వాత తీసుకోవచ్చు. అలా కాకుండా దానిని మరో ఐదేళ్ల వరకు పెంచుకునే వెలుసుబాటు ఉంది. దీంతో అధిక వడ్డీ వస్తుంది. అలా లక్షాధికారిగా సులువుగా కావచ్చు. అయితే 18 సంవత్సరాల వయస్సు ఉన్నవారు.. ఈ ఆర్డీ ఒపెన్ చేసేందుకు అర్హులు. ఏ పోస్టాఫీస్‌లో అయినా ఈ ఖాతా తెరవవచ్చు. ఒక వేళ పిల్లలు మైనర్లు అయితే.. పిల్లల పేరు మీద వారి తల్లిదండ్రులు ఖాతా తెరవవచ్చు. ఇది నమ్మకమైన పొదుపునకు సులువైన మార్గం.

# భారత్‌కు బడా బ్యాంకులు కావాలి



ముంబై: భారత్‌లోనూ ప్రపంచ స్థాయి పెద్ద బ్యాంకు ల అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఇందుకోసం ప్రభుత్వం ఇప్పటికే భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ), సంబంధిత బ్యాంకులతో చర్చిస్తున్నట్టు వెల్లడించారు. ఎస్‌బీఐ 12వ బ్యాంకింగ్ అండ్ ఎకనామిక్ కాంక్లేవ్- 2025 సదస్సులో ఆమె ఈ విషయం చెప్పారు. మన దేశంలో ప్రపంచ స్థాయి పెద్ద బ్యాంకుల ఏర్పాటుపై తుది నిర్ణయం తీసుకునేందుకు చాలా కసరత్తు చేయాల్సి ఉంటుందని సీతారామన్ తెలిపారు. ఇందుకు అవసరమైన సలహాలు, సూచనల కోసం ఆర్‌బీఐ, బ్యాంకులతో చర్చిస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ లేదా విలీనాల ద్వారా ప్రభుత్వం ఇందుకు శ్రీకారం చుట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. అయితే ప్రపంచ స్థాయి పెద్ద బ్యాంకులను మన దే?శంలో ఏర్పాటు చేయడం ఎలా? అనే అంశాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి వెల్లడించలేదు. దీంతో ప్రస్తుతం ఉన్న 12 ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎసబీ)ను మరింత కుదించి ఏర్పాటు చేస్తారా? లేక వేరే మార్గమేదైనా ఆలోచిస్తారా? అనే అంశంపై స్పష్టత రావడం లేదు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐఓబీ) వంటి పీఎసబీల ప్రైవేటీకరణకు నీతి ఆయోగ్ నాలుగేళ్ల క్రితమే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఉద్యోగ సంఘాల వ్యతిరేకత, ఇతర సమస్యల కారణంగా గత నాలుగేళ్లుగా ఈ విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. దీంతో ఐఓబీ, సీబీఐతో పాటు మరో రెండు పీఎసబీలను ఆర్థికంగా బలంగా ఉన్న ఇతర పీఎసబీల్లో విలీనం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టు ఇప్పటికే వార్తలు వినిపిస్తున్నాయి. మరో ఐదేళ్లలో ప్రపంచంలోని టాప్-10 బ్యాంకుల్లో ఒకటిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఇదే సదస్సులో ప్రసంగించిన ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి చెప్పారు. గురువారం తమ బ్యాంకు షేర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ 10,000 కోట్ల డాలర్లకు (సుమారు రూ.8.86 లక్షల కోట్లు) చేరినట్టు ఆయన వెల్లడించారు. కాగా ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఎఫ్‌డీఐ పరిమితిని ప్రస్తుత 20 శాతం నుంచి 49 శాతానికి పెంచే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించాలని ఆయన కోరారు. దీనివల్ల ప్రభుత్వ-ప్రైవేట్ బ్యాంకుల మ?ధ్య మరింత సమతుల్యత ఏర్పడుతుందన్నారు.ఆ పీఎసబీల ప్రైవేటీకరణతో దేశ ప్రయోజనాలకు, ఆర్థిక సమ్మిళితానికి ఎలాంటి ముప్పు లేదని ఇటీవల కేంద్ర ఆర్తిక మంత్రి సీతారామన్ చేసిన వ్యాఖ్యలపై బ్యాంకింగ్ ఉద్యోగ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. పీఎసబీలను ప్రైవేటీకరించడం ముమ్మాటికీ దేశ, సామాజిక ప్రయోజనాలకు ముప్పని బ్యాంకింగ్ ఉద్యోగులకు సంబంధించిన తొమ్మిది యూనియన్లకు ప్రాతినిధ్యం వహించే యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫబీయూ) ఒక ప్రకటన లో తెలిపింది. దీనివల్ల ఉద్యోగ భద్రతతో పాటు బ్యాంకుల్లోని ప్రజల సొమ్ముకూ ఎలాంటి భద్రత ఉండదని హెచ్చరించింది. ప్రైవేటీకరణ కంపెనీలకు మేలు చేస్తుందే తప్ప, ప్రజలకు కాదని స్పష్టం చేసింది. ప్రభుత్వాలు బ్యాంకింగ్ రంగాన్ని సామాజిక, రాజ్యాంగ బాధ్యతగా చూడాలే తప్ప, లాభాల కోసం చేసే వ్యాపారంగా చూడకూడదని యూఎఫబీయూ కోరింది. ఏ పీఎసబీని ప్రైవేటీకరించబోమని ప్రభుత్వం హామీ ఇవ్వాలని డిమాండ్ చేసింది.

## రోజుకు రూ.6తో నుంచి రూ. 40 లక్షల లబ్ధి పొందవచ్చని మీకు తెలుసా?




రోజుకు కేవలం ఆరు రూపాయల కంటే తక్కువ.. రూ.5.48 ఖర్చుపెట్టండి. అదే మీకు ఆపదలో ఎంతో అండగా నిలుస్తుంది. మీ ఎస్బీఐ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ ద్వారానే రోజుకు ఈ మొత్తాన్ని చెల్లించి రూ.40 లక్షల బెనిఫిట్ పొందవచ్చు. ఈ పాలసీ పొందడానికి ఖాతాదారుడు ఏడాదికి రూ.2000 ప్రీమియం చెల్లించాలి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ ఖాతాదారులకు ఈ సౌకర్యాన్ని అందిస్తోంది.

మీరు ఏడాదికి రెండు వేలు చెల్లిస్తే, రూ. 40 లక్షలు, ఏడాదికి వెయ్యి చెల్లిస్తే రూ. 20 లక్షలు, లేదూ.. ఏడాదికి వంద రూపాయలు మాత్రమే చెల్లిస్తే, రూ.2 లక్షల ప్రమాద బీమా సౌకర్యం లభిస్తుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ అనుబంధ సంస్థ అయిన, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ భాగస్వామ్యంతో తమ ఖాతాదారులకు సమగ్రమైన, చౌకైన ఈ వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీని అందిస్తోంది. ఇది అనుకోని ప్రమాదాల బారిన పడ్డప్పుడు ఎంతో ఊరటనిస్తుంది. రోడ్డు, విద్యుత్తు ప్రమాదాలు, వరదలు, భూకంపాల వంటి ప్రకృతి విపత్తులు.. యాక్సిడెంట్స్, పాముకాటు వంటి కారణాలతో మరణించినా బాధితుడు సూచించిన నామినీకి రూ.40 లక్షలు, ఎస్‌బీఐ అందిస్తుంది. నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తుంది. 18 ఏళ్ల వయసు నుంచి 65 ఏళ్ల వయసు లోపు వారికి అర్హత ఉంటుంది. ఈ తరహా స్కీమ్స్ ఇతర బ్యాంకులు కూడా తమ ఖాతాదారులకు అందిస్తున్నాయి. హెల్త్ పరంగానే కాదు, ఇతర రంగాలకు కూడా తక్కువ ప్రీమియంతో ఎస్బీఐ ఇన్స్యూరెన్స్ సదుపాయం కల్పిస్తోంది.

# ధనవంతులు కావాలనుకుంటే..

# ఇవిగో సింపుల్ చిట్కాలు..



దేశంలో అత్యధిక శాతం మంది ప్రజలు మధ్య తరగతి జీవులే. ఉద్యోగంలో నెల నెల వచ్చే రాబడిలో ఎంతో కొంత దాచుకోవాలని అనుకుంటారు. తీరా జీతం వచ్చాక.. ఇంటి అద్దె, పాలు, నిత్యావసర వస్తువు కొనుగోలు చేయడానికే అది సరిపోతుంది. ఇక పండగ వేళ ఏదో ఆఫర్ ఇస్తున్నారంటూ ఫ్రిజ్, బైక్ లేదా మరో వస్తువు కొనుగోలు చేస్తారు. అది కూడా ఈఎంఐ పెట్టి మరీ కొంటారు. దీంతో ప్రతి నెలా ఈఎంఐ కింద కొంత నగదు తప్పకుండా చెల్లించాల్సి వస్తుంది. దాంతో నెల మధ్యలోనే జేబు ఖాళీ అయిపోతుంది. ఇంట్లో అవసరాల కోసం అప్పుల వేట ప్రారంభమవుతుంది. మధ్య తరగతి జీవులు ప్రతి నెలా పడే పాట్లే ఇవి. అయితే దీని నుంచి బయట పడాలంటే.. జీతం పెరగకపోయినా పర్వాలేదు. కానీ, కొన్ని అలవాట్లు మార్చుకోవాలని ఆర్థిక రంగ నిపుణులు సూచిస్తున్నారు. ఆ అలవాట్లను మార్చుకుంటే.. ధనవంతులుగా మారతారని వారు స్పష్టం చేస్తున్నారు. మరి మార్చుకోవాల్సిన అలవాట్లు ఏంటి.. నిపుణులు ఏం చెబుతున్నారనేది ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ మధ్యకాలంలో క్రెడిట్ కార్డులు వినియోగం భారీగా పెరిగిపోయింది. ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలు తమ అవసరాలను తీర్చుకోవడానికి, తమకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయడానికి క్రెడిట్ కార్డులు విచ్చలవిడిగా వాడేస్తున్నారు. క్రెడిట్ మొత్తాన్ని ఈఎంఐగా మార్చుకుని కట్టేస్తున్నారు. దీంతో నెలవారీ ఖర్చుల భారం భారీగా పెరిగిపోతుంది. ఇలా క్రెడిట్ కార్డులను విచ్చలవిడిగా వినియోగించడం, అప్పులు చేయడం వల్ల ఆర్థికంగా కుదేలవుతారని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. సంపాదనంతా అప్పులు తీర్చేందుకే సరిపోతుందని.. పొదుపు చేయడం కష్టతరం అవుతుందంటున్నారు. అత్యవసర నిధి ఉండాలి. ఎప్పుడైనా అనారోగ్య సమస్య తలెత్తవచ్చు. లేదా ఉద్యోగం కోల్పోవచ్చు. అలాంటి సమయంలో ఈ అత్యవసర నిధి కీలకంగా మారుతుంది. అయితే, కొందరి వద్ద అత్యవసర నిధి ఉండదు. దీంతో అవసరమైనప్పుడు అప్పుల కోసం చూస్తుంటారు. తెలిసిన వారిని, తెలియని వారిని అప్పులు అడుగుతుంటారు. మరి అప్పు దొరుకుతుందా అంటే కష్టమే అని చెప్పాలి. పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటాయో చెప్పలేం. అందుకే.. ముందు చూపుతో వ్యవహరిస్తూ కనీసం 6 నెలల ఖర్చులకు సంబంధించిన డబ్బును ఆదా చేసుకోవడం ఉత్తమమైన మార్గం. లేదంటే.. అత్యవసర సమయంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. మరికొందరు ప్రజలు.. ఇతరులతో పోల్చుకుంటూ సమస్యలను ఏరికోరి తెచ్చుకుంటారు. తమ పొరుగువారికి కారు ఉంటే.. మనకు కూడా ఆ వాహనం ఉండాలనుకుంటారు. ఆ క్రమంలో హోదా కోసం కార్లు, ఖరీదైన గాడ్జెట్‌లను కొనుగోలు చేస్తారు. సరిపడా డబ్బు, ఆదాయం లేకపోయినా రుణాలు తీసుకుని మరీ నచ్చినవి కొనుగోలు చేస్తుంటారు. దీని ఫలితంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుపోతారు. ఇంకేముంది.. ఆందోళన, ఒత్తిడి సదరు వ్యక్తుల జీవితంలో భాగమైపోతుంది. అందుకే.. గొప్పలకు పోవద్దని, ఉన్నదాంట్లో సర్దుకుని జీవించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇక ఎందులో అయినా పెట్టుబడి పెట్టేటప్పుడు ముందస్తు ప్లాన్ అనేది ఉండదు. క్రిప్టో, స్టాక్ ఎక్స్ఛేంజ్ఇ అంటూ బ్బుడిబుబ్బడిగా ఎందులోపడితే అందులో పెట్టుబడులు పెట్టేస్తుంటారు. కనీస అవగాహన, ప్లాన్ లేకుండా పెట్టుబడులు పెట్టడం వల్ల తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. అందుకే.. పెట్టుబడులు పెట్టేముందు ప్రణాళికాబద్దంగా వ్యవహరించాలని ఫైనాన్షియల్ ఎక్స్‌పర్ట్స్ సూచిస్తున్నారు. ఎందులో పెట్టుబడి పెడితే ప్రయోజనం కలుగుతుందో, లాభాలు వస్తాయో పరిశీలించాలి. ఆ తరువాత పెట్టబడులు పెట్టాలని హితవు చెబుతున్నారు. మ్యూచువల్ ఫండ్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఎస్ఐపీలలో ఇన్వెస్ట్‌మెంట్ల గురించి తెలుసుకుని ఇన్వెస్ట్ చేస్తే మధ్యతరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగవుతుందని అంటున్నారు. మొత్తం మీద మధ్యతరగతి ప్రజలు.. వచ్చిన జీతాన్ని చాలా జాగ్రత్తగా ఖర్చు చేయాలి. అంటే.. తొలుత చిన్న చిన్న అప్పులు ఉంటే వాటిని తీర్చేయాలి. ఆ తర్వాత ఇంటికి కావాల్సిన సరుకులు తెచ్చుకోవాలి. ఇక మిగిలిన నగదులో కొంత సొమ్ము బ్యాంక్ లేదా పోస్టాఫీసుల్లో నెలనెల దాచుకోవాలి. ఏ రోజు ఏ అనారోగ్యం మనల్ని చుట్టు ముడుతుందో తెలియదు. ఈ నేపథ్యంలో పదో పరకో దాచుకోవాలి. ఒక వేళ అత్యవసరమై అప్పు తీసుకోవాల్సి వస్తే మాత్రం తొలుత జీవిత భాగస్వామితో చర్చించి ఒక నిర్ణయానికి రావాలి. ఆ తర్వాత ముందుకు అడుగు వేయాలి. అప్పుగా తీసుకున్న నగదు.. చాలా జాగ్రత్తగా ఖర్చు చేయాలి. ఇలా ఒక పద్ధతి ప్రకారం ముందుకు వెళితే మధ్య తరగతి వారు సైతం సంపన్న వర్గం జాబితాలో చేరేందుకు ఎక్కువ సమయం పట్టదని నిపుణులు చెబుతున్న మాట.

## అధిక ఫ్యాట్ పాలు తాగితే గుండె ఆరోగ్యం పాడవుతుందా.. నిజాలు తేల్చేసిన నిపుణులు..



పాలు, పాల ఉత్పత్తులు ఎంత ముఖ్యమైనవో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. క్యాల్షియం, ప్రోటీన్లు, విటమిన్లు సహా శరీరానికి కావాల్సిన అనేక పోషకాలు వీటి నుంచి లభిస్తాయి. ముఖ్యంగా చిన్న పిల్లల ఎదుగుదలకు పాలు ఎంతగానో తోడ్పడతాయి. అయితే, చాలా మందిని ఓ భయం ఏళ్ల తరబడి నుంచి వెంటాడుతోంది. అధికంగా ఫ్యాట్ ఉన్న పాలు తాగితే దమనుల్లో కొవ్వు పేరుకుపోయి గుండె సంబంధిత సమస్యలు వస్తాయని ఆందోళనకు గురవుతుంటారు. అయితే, ఇందులో ఎంతవరకు నిజముందనే విషయాలను పరిశోధకులు తేల్చేశారు. తాజాగా జరిగిన అధ్యయనంలో దీనికి సంబంధించిన కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాలు, పాల ఉత్పత్తులు వినియోగించే వారిపై కార్డియా ఓ అధ్యయనం చేసింది. యుక్త వయస్సులో ఉన్నవారు పాలు, పాల ఉత్పత్తులు వినియోగించినప్పుడు వారి గుండె ధమనుల్లో కాల్షియం పేరుకుపోవడానికి గల సంబంధాన్ని సైంటిస్టులు పరిశోధించారు. ఎందుకంటే దమనుల్లో క్యాల్షియం పేరుకుపోవడం అనేది గుండె సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. అయితే, ఫుల్ ప్యాట్ పాలు గుండెకు ఎలాంటి నష్టం కలిగించకపోగా దమనుల్లో కాల్షియం పెరుకుపోకుండా కొంతమేర రక్షణ కల్పిస్తుందని తేల్చారు. 1980 దశకం నుంచి 3 వేల మందికి పైగా వ్యక్తు లను ఈ పరిశోధనలో భాగం చేశారు. దాదాపు 25 ఏళ్లపాటు వారిపై అధ్యయనం చేశారు. ప్రయోగంలో పాల్గొన్న 3,110 మందిలో కేవలం 904 మందిలోనే క్యాల్షియం పేరుకుపోయినట్లు గుర్తించారు. ఆ తర్వాత పరిశోధకులు మరింతగా అధ్యయనం చేసి వారి ఆహారపు అలవాట్లను పరిశీలించగా.. ఫుల్ ఫ్యాట్ పాలు, పాల ఉత్పత్తులు తీసుకున్న వారిని దమనుల్లో క్యాల్షియం అతి తక్కువగా పేరుకుపోయిందని గుర్తించారు. దీంతో తక్కువ ఫ్యాట్ కలిగిన పాలు, పాల ఉత్పత్తులు వాడిన వారితే పోలిస్తే ఎక్కువగా ఫ్యాట్ ఉన్న పాలు, పెరుగు, చీజ్ వంటివి వాడిని వారిలో నష్టం తక్కువగా ఉందని తేల్చారు. అయితే, ఫుల్ ఫ్యాట్ పాలు తాగడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుందని ఈ అధ్యయనం నిరూపించలేదని పరిశోధకులు చెబుతున్నారు. ఈ అధ్యయనం కేవలం ఫ్యాట్ పాలు, పాల ఉత్పత్తులు వినియోగించే వారి దమనుల్లో పేరుకుపోయే క్యాల్షియం గురించి మాత్రమే వివరిస్తుందని అంటున్నారు. ఆహారపు అలవాట్లు, వ్యాయామం, జన్యు సంబంధ అంశాలు గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని సూచిస్తున్నారు. సమతుల్య ఆహారంతో పాటు పాల ఉత్పత్తులు తీసుకోవాలే కానీ అధికంగా వాటిని వియోగించమూ మంచిది కాదని చెబుతున్నారు.

# వాళ్లు కొంటున్న బంగారం చూస్తే అబ్బురపడాల్సిందే..



బంగారం ధరలు ఇటీవలి కాలంలో చుక్కలనంటుతున్నాయి కదా.. దీనికి ప్రధాన కారణం అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ మేలిమి బంగారం ధర 4379 డాలర్ల స్థాయికి చేరడం. ఇక దేశంలో10 గ్రాముల బంగారం ధర 1.32 లక్షలకు చేరింది. ఎందుకిలా బంగారం ధర పైపైకి పోతోంది అన్నది తెలుసుకోవాల్సిన అవసరం ప్రతీ వినియోగదారుని మీదా ఉంది. దేశంలో బంగారం ధర బాగా పెరిగిపోవడానికి ఒక కారణం పండుగల సీజన్ అయితే, మెయిన్ రీజన్.. వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారం కొనడం.

ఈ ఏడాది 2025, సెప్టెంబర్ నెలలోనూ వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు భారీగానే బంగారం కొన్నాయి.

# ప్రపంచీకరణ రథచక్రం వెనక్కేనా




మూడున్నర దశాబ్దాల చరిత్రను ఒక్కమాటలో చెప్పుకోవటం కష్టం. కానీ ఆ ఒక్కమాట చుట్టూనే ఎన్నో వివాదాలూ విమర్శలూ విరామం లేకుండా చెలరేగుతూనే ఉన్నాయి. అందరూ వింటున్న పదమే అది. తేలికగా అర్థమయినట్లూ అనిపిస్తుంది. అందరి అనుభవంలోనూ ఉన్నట్లూ కన్పిస్తుంది. కానీ హాస్యం వెనకాల లోతైన గాంభీర్యం దాక్కొన్నట్లుగా ఆ పదం సూచించే పరిణామం ఆషామాషీ అయినది కాదు. గ్లోబలైజేషన్‌గా మనందరమూ పిలిచే ఆ పదం 1990ల నుంచి విపరీతంగా ప్రాచుర్యంలోకి వచ్చినా, అప్పటి నుంచి ఇప్పటి వరకూ ప్రపంచ పరిణామాలన్నీ దాని కేంద్రంగానే జరుగుతూనే ఉన్నా.. ఆ పదం విస్తృతార్థంలోకి వెళ్లగలిగితే వెనుకటి యుగాలు కనపడతాయి. 1990ల్లో బలం పుంజుకుని 2000ల నుంచి రాటుతేలిన గ్లోబలైజేషన్‌తో మనకు తెలిసేది ఒక యుగం చరిత్రే. ప్రపంచం చూసిన అనేక గ్లోబలైజేషన్లలో అది ఒకటి మాత్రమే. మన అనుభవంలోని గ్లోబలైజేషన్ ఎంతో ప్రగాఢమైంది. కాదనలేం. అన్ని సంస్కృతులనూ అది రోడ్డురోలర్‌లాగా సమం చేసేస్తోంది. అలవాట్లలో, ఆకాంక్షల్లో, కట్టూబొట్టులో, వేషభాషల్లో, విశ్వసించే విలువల్లో ఏకత దిశగా మనుషులను పరుగులు పెట్టిస్తోంది. సొంత సంస్కృతులను కోల్పోతున్న వారిలో ఒక పట్టాన అర్థంకాని అశాంతికీ, అభద్రతకూ కారణమూ అవుతోంది. ఒక మార్పునకు అనుగుణంగా మనుషులు కుదురుకునే లోపలే మరో మార్పును గ్లోబలైజేషన్ వారి నెత్తిమీదకు తీసుకువస్తోంది. ఇవ్వాల్టి ఉద్యోగం రేపు ఉంటుందో ఊడుతుందో తెలియదు. ఈ ఏడాది టెక్నాలజీ వచ్చే ఏడు బతికి బట్టకట్టగలదా? లేదా? అన్నది ఎవ్వరూ చెప్పలేరు. వ్యక్తులూ, కంపెనీలతో పాటు దేశాలూ ఎగుడుదిగుడులకు గురవుతున్నాయి. అందుకే డీగ్లోబలైజేషన్ కావాలంటూ దాన్ని వ్యతిరేకించే ధోరణులూ పెరుగుతున్నాయి. దేశాల మధ్య వాణిజ్యానికి అడ్డుగోడలు కట్టాలనే వాదనలూ ఎక్కువవుతున్నాయి. మనుషుల రాకపోకలపై కట్టడులూ మొదలవుతున్నాయి. ఇప్పటి గ్లోబలైజేషన్ అర్థంకావాలంటే దీనికంటే ముందు మనుషులను ప్రభావితం చేసిన ఆరు గ్లోబలైజేషన్ల వ్యవహారాలను తెలుసుకోవాలి. మొత్తంగా సప్త ప్రపంచీకరణల మంచిచెడులను స్థూలంగా అర్థం చేసుకుంటేనే భవిష్యత్తు రూపురేఖలు బోధపడతాయి. వర్తమానంలో ఏ అడుగులు వేయాలో తెలుసుకోగలం. కొందరు గాఢంగా కోరుకుంటున్నట్లుగా ప్రపంచీకరణ రథచక్రాన్ని వెనక్కి మళ్లించటం సాధ్యమో, అసాధ్యమో తేలిపోతుంది. భౌగోళికంగా విడివిడిగా ఉన్న సమాజాల మధ్య వస్తువులూ, భావాలూ, సాంకేతిక పరిజ్ఞానాల మార్పిడులూ, మనుషుల రాకపోకలూ చరిత్ర పొడవునా ఏదో ఒకస్థాయిలో జరుగుతూనే ఉన్నాయి. అందుకే వస్తు, భావాల మార్పిడితో, మనుషుల రాకపోకలతో జన సమూహాల మధ్య సంబంధాలు బలంగా ఏర్పడటమే గ్లోబలైజేషన్ అని స్థూలంగా చెప్పుకోవచ్చు. అయితే అది అన్ని సందర్భాల్లోనూ ప్రశాంతంగా జరగలేదు. ఇచ్చిపుచ్చుకునే రీతిలో మొదలవ్వలేదు. యుద్ధాలు, ఆధిపత్యాలు, అణచివేతలు, కిరాతకాలతో గ్లోబలైజేషన్లు ముడిపడిపోయాయి. రక్తాలూ, కన్నీళ్లతోనే దాని చరిత్ర తడిసింది. సుదీర్ఘ దృష్టితో చూస్తే మానవ సమాజాలన్నీ కాలక్రమంలో ప్రగతిమెట్లు ఎక్కినట్లు కనపడతాయి. కానీ ప్రతి ప్రగతిమెట్టు కిందా కొందరు నలిగిపోయారు. విజేతలూ, పరాజితులూ లేకుండా గ్లోబలైజేషన్ లేదు. సప్తప్రపంచీకరణల్లో ఈ రెండు సమూహాలూ ఉన్నాయి. వేల సంవత్సరాల చరిత్రలో ప్రపంచీకరణలు అనదగిన పరిణామాలను విడివిడిగా వివరించే రచనలు బోలెడు ఉన్నాయి. వాటికి భిన్నంగా ప్రపంచీకరణను ఏడుయుగాలుగా (ద ఏజెస్ ఆఫ్ గ్లోబలైజేషన్) వర్గీకరించి బాగా ప్రాచుర్యంలోకి తీసుకువచ్చింది ప్రముఖ అమెరికన్ ఆర్థికవేత్త జఫరీ డి.శాక్స్ అనే చెప్పుకోవాలి. ఏడు గ్లోబలైజేషన్లలో మొదటిది పాతరాతియుగం, రెండోది కొత్తరాతియుగం... మూడోది గుర్రాల యుగం. నాలుగోది సంప్రదాయ (క్లాసికల్) యుగం. అయిదోది సముద్రాన్వేషణ యుగం. ఆరోది పారిశ్రామిక యుగం. ఏడోది డిజిటల్ యుగం. పాతరాతియుగంలో మానవసమూహాలు ఆహార అన్వేషణ కోసం ఒకచోట నుంచి ఇంకోచోటికి వెళ్లటం చాలా సాధారణం. ఆ క్రమంలోనే కొత్త వాతావరణ పరిస్థితులనూ, కొత్త జంతుప్రపంచాన్నీ, కొత్త సూక్ష్మక్రిములనూ, కొత్త వైరస్‌ల లోకాన్నీ ఎదుర్కొన్నారు. వాటి ప్రభావానికీ గురయ్యారు. వారికి తారసపడ్డ నియాండర్తల్, డెనిసోవన్స్ లాంటి పురాతన మానవ జాతులు కొన్ని అంతరించిపోయాయి.

కొత్తవారితో యుద్ధాలూ, కొట్లాటలూ జరిగాయి. బతికిబట్టకట్టిన వారితో క్రమేపీ సాంస్కృతిక, శారీరక సంపర్కాలూ జరిగాయి. క్రీస్తుపూర్వం 70వేల సంవత్సరాల నుంచి 10,000 సంవత్సరాల వరకూ అంటే 60 వేల ఏళ్ల మనుషులు రాతి ఆయుధాలతో కొత్త ప్రాంతాలకు సంచరిస్తూనే ఉన్నారు. అప్పుడే ఒక విచిత్రం జరిగింది. మానవప్రమేయం లేకుండానే జరిగిన ఒక పరిణామం రెండో గ్లోబలైజేషన్‌కు కారణమైంది. క్రీస్తుపూర్వం 10,000 ఏళ్ల నాటికి మంచుయుగం ముగిసింది. వాతావరణం వేడెక్కింది. వ్యవసాయానికి అనువైన పరిస్థితులు ఏర్పడ్డాయి. జంతువులను మచ్చికచేసుకోవటం మొదలైంది. ఆహార అన్వేషణ పోయి ఆహార ఉత్పత్తి మొదలైంది. స్థిరనివాసం కోసం గ్రామాలు ఏర్పడ్డాయి. శ్రమవిభజన సర్వసామాన్యమైంది. దీన్నే కొత్తరాతి యుగంగా పిలిచారు. ఇది ఏడువేల ఏళు (క్రీస్తుపూర్వం 10,000 నుంచి 3,000 వరకూ) కొనసాగింది. సుదూరప్రాంతాలతో వ్యాపారాలు కూడా మొదలయ్యాయి. గ్రామాల మధ్య వస్తుమార్పిడులూ సాధారణమయ్యాయి. వ్యవసాయ గ్రామాలు విస్తరిస్తున్న కొద్దీ ఆదిమతెగలతో యుద్ధాలూ మొదలయ్యాయి. మార్పును అంగీకరించకుండా పాతజీవితాన్ని అంటిపెటుకున్న తెగలు ఆ యుద్ధాల్లో అంతరించటమో, దూర ప్రాంతాలకు తరలివెళ్లటమో జరిగింది. కొత్త జీవితాన్ని అంగీకరించిన తెగలు వ్యవసాయాన్ని నేర్చుకుని గ్రామాల్లో కుదురుకున్నాయి. రాగి, కాంస్యం లాంటి లోహాల వాడకంతో సమాజం కొత్త మలుపు తిరిగిందని మనందరమూ భావిస్తాం. కానీ వాటి కంటే గుర్రాలను మచ్చికచేసుకోవటంతోనే ప్రపంచీకరణ మూడో యుగం మొదలైందని శాక్స్ కొత్త ప్రతిపాదన చేశారు. ఆ అశ్వయుగం క్రీస్తు పూర్వం 3000%-%1000 వరకూ అంటే రెండువేల ఏళ్లు కొనసాగింది. దీని అర్థం తదనంతర కాలంలో గుర్రాల పాత్ర తగ్గిందని కాదు. వేరే ఇతర పరిణామాలకు ప్రాధాన్యం లభించింది. అశ్వయుగంతో రథాలు వాడుకలోకి వచ్చాయి. గుర్రాలపై సవారీ మొదలైంది. సుదూర ప్రాంతాల మధ్య సమాచార సౌకర్యాలు మెరుగుపడ్డాయి. నేలను దున్నటంలో గుర్రాలు కీలకపాత్రను పోషించాయి. ఇక గుర్రాల ప్రవేశంతో యుద్ధరీతులే మారిపోయాయి. తెగల పెద్దల పెద్దరికం స్థానంలో రాజులు వచ్చి రాజ్యాలు ఏర్పడటంలో గుర్రాలు కీలకపాత్రను పోషించాయి. మంచి గుర్రాలు అందుబాటులో ఉన్న రాజ్యాలు ఇతర ప్రాంతాల మీద ఆధిపత్యాన్ని సంపాదించాయి.

గుర్రాలతోనే గ్రామాలపై ప్రభుత్వాలు అదుపుఆజ్ఞలను సాధించగలిగాయి. క్రీస్తుపూర్వం 1000 ఏళ్ల నుంచి క్రీస్తుశకం 1500 దాకా కొనసాగిన సంప్రదాయ యుగంలో రాజ్యాలూ సామ్రాజ్యాలూ విజృంభించాయి. ఇప్పుడు ప్రపంచంలో ప్రబలంగా ఉన్న మతాలన్నీ ఈ యుగంలో పుట్టి, బలపడి, విస్తరించినవే. తత్వశాస్త్రాలు, రాజకీయ సిద్ధాంతాలు అప్పుడే తలెత్తాయి. రాజరికాలు నిలదొక్కుకునేందుకు అవి ఎంతగానో తోడ్పడ్డాయి. రాజులు దైవాంశసంభూతులనే భావాలకు ప్రాచుర్యం అలాగే వచ్చింది. సామ్రాజ్యాలతో విడివిడి సమాజాల మధ్య సంబంధాలు బలపడి సంస్కృతులు విపరీతంగా ప్రభావితం అయ్యాయి. మధ్యప్రాచ్యంలో పుట్టిన క్రైస్తవం యూరప్ అంతటా విస్తరించటమూ అందులో భాగమే. ఇస్లాం ఆసియా, ఆఫ్రికాలకు శరవేగంగా పాకింది. బౌద్ధం భారత్‌ను దాటి తూర్పు, ఆగ్నేయాసియాలను విపరీతంగా ప్రభావితం చేసింది. సముద్రయాన యుగంలో (1500%-%1800) యూరప్ దేశాలు అమెరికా ఖండాన్ని కనుగొనటమే కాదు ఆసియా, ఆఫ్రికా దేశాలపై ఆధిపత్యాన్ని సాధించాయి. బానిసలుగా లక్షలాది ఆఫ్రికన్లను అమెరికాకు తరలించారు. ఖండాతర యుద్ధాలు మొదలయ్యాయి. యూరోపియన్లు అంటించిన జబ్బులతో, చేసిన యుద్ధాలతో అమెరికా ఖండంలో స్థానికజాతులన్నీ అంతర్థానమైపోయాయి. బలవంతపు వ్యాపారలావాదేవీలు అన్నిచోట్లా మొదలయ్యాయి. చైనా, భారత్ లాంటి సుదీర్ఘ నాగరికత గల దేశాల ప్రాబల్యం క్షీణించింది. తుపాకీ, మరఫిరంగులు, శతఘ్నుల ధాటికి ఆసియా, ఆఫ్రికాలు కకావికలయ్యాయి. పారిశ్రామిక యుగంతో (1800%-%2000) ప్రపంచమే కుగ్రామంగా మారిపోయింది. బొగ్గు వినియోగంతో మొదలైన పారిశ్రామిక విప్లవం ఆవిరియంత్రంతో వడివడిగా అడుగులు వేసి.. మోటారు వాహనాలు, కరెంటు, రైళ్లు, విమానాలు, టెలిఫోన్లు, అత్యాధునిక యుద్ధ ఆయుధాల వినియోగంతో ప్రపంచ చిత్రాన్నే మార్చివేసింది. రెండు వందల ఏళ్ల చరిత్రలో రెండు దేశాలకు (బ్రిటన్, అమెరికా) అది ప్రపంచ ఆధిపత్యాన్ని కట్టబెట్టింది. దానికి వ్యతిరేకంగా ఉద్యమాలు తలెత్తాయి. వలసపాలనలు అంతమయ్యాయి. ఆ రెండు వందల ఏళ్లలోనే ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగింది. దేశాల మధ్య అసమానతలు గతంలో ఎన్నడూ లేనంతగా తలెత్తాయి. పర్యావరణ విధ్వంసమూ పతాకస్థాయికి చేరింది. 2000 సంవత్సరం నుంచి ఇప్పటి వరకూ ఉన్నది డిజటల్ యుగం. కంప్యూటర్లు, ఇంటర్‌నెట్, మొబైల్స్, కృత్రిమమేధతో దేశాల మధ్యా, దేశాల లోపలా సంబంధాలు, పరస్పర ఆధారితాలు పెరిగిపోయాయి. బొగ్గు స్థానంలో సౌర, పవన విద్యుత్తు ప్రాధాన్యం పెరుగుతోంది. ఏ దేశమూ మరో దేశంపై ఆధారపడకుండా మనగలిగే పరిస్థితి వచ్చేసింది. ఏకదేశ ఆధిపత్యానికీ కాలం చెల్లుతోంది. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాల మీద గుత్తాధిపత్యం కొనసాగించే పరిస్థితి కనపడటం లేదు. అమెరికాను అన్నింటా సవాల్ చేస్తున్న చైనా పురోగతే దీనికి నిదర్శనం. ప్రపంచంపై ఆధిపత్యాన్ని చెలాయించిన అమెరికా, బ్రిటన్‌లకు ఉన్న అనుకూల పరిస్థితులు చైనాకు ఎన్నడూ లేవు. దోపిడీ చేయటానికి బ్రిటన్‌లాగా వలసరాజ్యాల్లేవు. అమెరికాకు లభించిన ఆఫ్రికా బానిసల శ్రమ చైనాకు లేదు. విలువైన వనరులున్న సువిశాల భూభాగాన్ని స్థానిక జాతుల నుంచి అమెరికాలాగా దక్కించుకునే అవకాశమూ రాలేదు. అయినా చైనా అమెరికాను అన్నింటా దాటిపోయే పరిస్థితే కనిపిస్తోంది. ఏడో ప్రపంచీకరణ యుగం అంతులేని సంపదను సృష్టిస్తోంది. అదే సమయంలో ఆదాయంలో తీవ్ర అసమానతలు, పర్యావరణ విధ్వంసం, అణ్వస్త్ర యుద్ధభూతం అనేవి తీవ్ర అస్థిరతకు కారణం అవుతున్నాయి. ప్రపంచాన్ని ప్రమాదం అంచున నిలబెడుతున్నాయి. వీటిని పరిష్కరించగలిగిన స్థాయిలో సామాజిక, వైజ్ఞానిక అవగాహనా సంపద మనకుంది. ధనిక వర్గాల మితిమీరిన స్వార్థం, లాభకాంక్షలు ఆ సంపదను ఉపేక్షిస్తే భవిష్యత్తు అగమ్యగోచరమే! ప్రపంచీకరణ రథాన్ని వెనక్కితిప్పలేం. కానీ నిర్లక్ష్యం వహించి, యథాతథస్థితిని కొనసాగిస్తే దాని రథచక్రాల కింద అందరమూ నలిగిపోయే ప్రమాదాన్నీ కొట్టేయలేం!

# పేరుమార్పుతో సరా

వలసపాలనాకాలపు వాసనలను వదిలించుకొనే పేరిట కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. గవర్నర్ల అధికారిక నివాసం రాజ్‌భవన్ పేరును లోక్‌భవన్‌గా మార్చాలని కేంద్రం నుంచి సూచన పేరిట ఆదేశాలు అందడంతో రాష్ట్రాలు ఆ పనిలో ఉన్నాయి. పేరులో ఏమున్నది, మార్చితే పోయేదేమున్నది అనుకోవచ్చును గానీ, అంతా పేరులోనే ఉందని అనుకోబట్టే కేంద్రం ఈ పథకాన్ని ప్రకటించినమాట నిజం. పేరు మార్చినంతనే ప్రయోజనం లేదు, పేరు కాదు, ముందు బుద్ధి మారాలి, మీ తీరుమారాలి అని తమిళనాడు పాలకుడు స్టాలిన్ వంటివారు గిల్లుతున్నారు కానీ, పేరు మార్పుతో తమకు మరింత మన్నన దక్కుతుందని, రాజకీయ పెన్నిధి సమకూరుతుందని బీజేపీ నమ్ముతోంది. కొత్త నామఫలకం తీర్చిదిద్దిన ఆ భవనంలో ఇకముందు కూడా ఉండేదీ, ఉండబోయేది ఆ గవర్నరే. మారింది నివాసం పేరే కానీ ఆ వ్యవస్థ కాదు. గవర్నర్ వ్యవస్థే బ్రిటిష్ వలసపాలనా కాలం అవశేషం. బ్రిటిష్‌కాలంలో గవర్నర్లంటే అధికారం, అహంకారం, అణచివేత, అమానుషత్వాల కలబోత. ఆ వ్యవస్థను మనం ఇంకా కొనసాగించుకుంటూ, మరోపక్క కేవలం పేరుమార్చడం ద్వారా అది ప్రజలపక్షమని సందేశం ఇవ్వదల్చుకున్నట్టు ఉంది. రాజ్ స్థానంలో లోక్ అనడం ద్వారా దీనిని జనభవనంగా జనులందరూ విశ్వసించాలని కేంద్రం ఆలోచన కావచ్చు. బాగానే ఉంది కానీ, జనంతో ప్రత్యక్ష సంబంధం లేని, వారు నేరుగా ఎన్నుకోని, ఇంకా చెప్పాలంటే ప్రజలకు పరిచయం కూడా లేని గవర్నర్ అధికారిక నివాసాన్ని ప్రజాభవనంగా నామకరణం చేయడంలో ఔచిత్యమేమిటని లోకుల అనుమానం. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఇష్టాయిష్టాలకు అనుగుణంగా, తమకు నచ్చినవారిని, సైద్ధాంతికంగా తాము మెచ్చినవారిని ఈ పదవిలో నియమిస్తుంది. వారు మేధావులు కావచ్చు, సకలవిద్యాపారంగతులు కావచ్చును కానీ, ప్రధానంగా ప్రధాని ఎంపికలో తమ మాట వినే లక్షణం పనిచేస్తుంది. ఆయన సూచనమేరకు రాష్ట్రపతి వద్దు కాదు లేదు వంటి సంశయాలకు తావు ఇవ్వకుండా ఆ నియామకాలు జరుపుతారు. రాష్ట్రపతికి నచ్చినంతకాలం గవర్నర్లు పదవిలో ఉంటారు తప్ప, ప్రజలు మెచ్చినంతకాలం కాదు. తన నియామకంతో సంబంధంలేని ప్రజలకు సహజంగానే గవర్నర్ జవాబుదారీ కాదు. వారు తనకు ఓటువేయరు కనుక, నేరుగా బాధ్యత వహించాల్సిన బాధ కూడా లేదు. ఆయన జవాబు చెప్పుకోవాల్సింది రాష్ట్రపతికీ, కట్టుబడాల్సింది రాజ్యాంగానికే. ప్రజలు ఎన్నుకొనే పార్టీలు, అవి ఏర్పాటు చేసే ప్రభుత్వాలు, మంత్రివర్గాలు మాత్రం ప్రజలకు తలవంచాలి, శాసనసభకు జవాబు చెప్పుకోవాలి, ప్రజాభీష్టానికి తలొగ్గాలి. కేవలం సమన్వయకర్తగా, కేంద్రం దూతగా, నామమాత్రపు పాలకుడుగా ఉంటున్న గవర్నర్ ఇంటిని జనభవనం అనడం జనానికి సరైనదిగా కనిపించడం లేదు. విపక్షాల విమర్శలను అటుంచితే, కేంద్రం ప్రతిపాదించిన ఈ మార్పుకు పౌరసమాజం నుంచి, సామాన్యజనం నుంచి సానుకూల స్పందన రాకపోవడానికి కారణం గవర్నర్ వ్యవస్థ పనితీరు. అస్మదీయులే గవర్నర్లుగా నియమితులవుతారు కనుక డబుల్ ఇంజన్ సర్కార్లకు ఏ సమస్యా రాకపోవడం సహజం. కానీ, విపక్షపార్టీల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్లు మరొక ప్రత్యామ్నాయ పాలనావ్యవస్థగా తయారై, ఎలా వ్యవహరిస్తున్నారో చూస్తున్నాం. తమిళనాడు నుంచి పశ్చిమబెంగాల్ వరకూ గవర్నర్లు తామే ప్రతిపక్షంగా, ప్రతిపక్షనాయకుడిలాగా వ్యవహరిస్తూ, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను విమర్శించడం, ఘర్షణపడుతూండటం, బిల్లులను తొక్కిపెట్టి, ఎటూ తేల్చకుండా వదిలేసి పాలనను స్తంభింపచేయడం గమనిస్తున్నాం. 'రాజ్' అన్నది రాజరికాన్నో, బ్రిటిష్ రాజ్యాన్నో ప్రతిబింబిస్తున్నదని, గవర్నర్‌ను అలా చూడటం, ఆయన నివాసాన్ని రాజభవనం అనడం తగదని కేంద్రం అనుకుంటున్నందుకు సంతోషించాల్సిందే. అది పాలకుడి భవనం కాదు, ప్రజల భవనమనీ, ప్రజాసేవకుడి భవనమనీ కేంద్రం సందేశాన్ని ఇవ్వదల్చుకున్నందుకు మెచ్చాల్సిందే. తదనుగుణంగా ఈ అమృతభారతంలో గవర్నర్ వ్యవస్థను ప్రజానుకూల, ప్రజాకేంద్రిత వ్యవస్థగా సరిదిద్దాలి. గవర్నర్ అధికారాలు, విధులు, బాధ్యతల్లో మార్పులేవీ లేకుండా, వారి వ్యవహారశైలి అలాగే కొనసాగుతూంటే, కేవలం ఇంటిపేరుకు జనాన్ని తగిలించినమాత్రాన వారు పండుగ చేసుకోలేరు. 'లోక్‌భవన్' అన్నందుకు ఆ మార్పు కనబడాలి.

## హామీ ఇచ్చారు నెరవేరుస్తారా

గత సాధారణ ఎన్నికల సమయంలో రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాజంపేట బహిరంగ సభలో హామీ ఇచ్చారు.

ఇప్పుడు వారు ముఖ్యమంత్రిగా, ఉప ముఖ్య మంత్రులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అత్యంత క్లిష్టమైన సూపర్ సిక్స్ హామీలనే స్వల్ప వ్యవధిలో నెరవేర్చిన వీరు, ఈ హామీని కూడా కచ్చితంగా నెరవేరుస్తారని రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలలో గంపెడు ఆశలు రేకెత్తాయి. కానీ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు పరిశీలిస్తే వారికి మళ్లీ ఆశాభంగం కలిగేటట్లు కనిపిస్తోంది. చరిత్రాత్మకంగా, మౌలికవసతుల పరంగా, నైసర్గికంగా జిల్లా కేంద్రానికి అన్ని అర్హతలు కలిగిన రాజంపేట... గత పాలకుల నిర్లక్ష్యానికి గురైంది. గతంలో జగన్మోహన్‌రెడ్డి రాజంపేటకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ మంజూరు చేస్తున్నట్లు ముఖ్య మంత్రి హోదాలో ప్రకటించి, జీఓ కూడా విడుదల చేశారు. కానీ కొద్ది రోజులకే ఆ మెడికల్ కాలేజీని మదనపల్లికి తరలిం చారు. దానికి ప్రతిగా రాజం పేటను జిల్లా కేంద్రం చేస్తామని వైసీపీ ప్రజాప్రతినిధులు ప్రజలకు కంటి తుడుపు మాటలు చెప్పారు. కానీ సుదూర ప్రాంతమైన రాయచోటిని జిల్లా కేంద్రం చేసింది వైసీపీ ప్రభుత్వం.



## జీవితాన్ని కళ్లకుకట్టే బయోపిక్ ఇది

మహారాష్ట్ర మహోన్నత జానపద కళాకారిణి, దేశభక్తురాలు విఠాబాయి భౌమాంగ్ నారాయణగాంకర్ జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న బాలీవుడ్ పానిండియా చిత్రం 'విఠా'. ఇందులో విఠాబాయిగా శ్రద్ధాకపూర్ కనిపించనున్న విషయం తెలిసిందే. మరాఠీ దర్శకుడు సంజయ్ జాదవ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని లోక్‌మాన్య ప్రొడక్షన్స్ నిర్మిస్తున్నది. ఇదిలావుంటే.. విఠాబాయి పాత్ర గొప్పదనం గురించి ఇటీవల శ్రద్ధాదాస్ మాట్లాడుతూ 'పుణ్యం చేసుకుంటే తప్ప ఇలాంటి పాత్రలు దక్కవు. ఈ విషయంలో నేనెంతో ఆనందిస్తున్నా, గర్విస్తున్నా. విఠాబాయి గురించి పూర్తిగా తెలుసుకున్న తర్వాత ఒక నటిగా నాకు ఇంతకు మించిన ఛాలెంజ్ మరొకటి లేదని అర్థమైంది. కళను ఓ తపస్సుగా, వేదికను ఓ దేవాలయంలా భావించిన గొప్ప కళాకారిణి విఠాబాయి. స్టేజ్‌పై ప్రదర్శన ఇస్తుండగా ప్రసవవేదన మొదలైతే.. ఏమాత్రం తడబడకుండా, వేదిక వెనక్కు వెళ్లి, ఓ బిడ్డకు జన్మనిచ్చి, సర్జికల్ పరికరాలు అందుబాటులో లేకపోవడంతో రాతితో బొడ్డు పేగును కోసి, బిడ్డను భద్రం చేసి, ఆ వెంటనే ఏమీ జరగనట్టుగానే తిరిగొచ్చి, మిగిలిన ప్రదర్శనను పూర్తిచేసిన గొప్ప కళాకారిణి విఠాబాయి. భారత్-చైనా యుద్ధ సమయంలో ఆమె కళారూపాలు జనంలో దేశభక్తిని పురిగొల్పాయి. యుద్ధభూమిలో అలసిన సైనికులకు విఠాబాయి ప్రదర్శనలు మానసిక ఉల్లాసాన్నిచ్చాయి. జానపద కళల్ని బతికించడం కోసం ఆమె పడ్డ తపన, ఎదుర్కొన్న పేదరికం, సామాజిక వివక్ష ఇవన్నీ ఈ బయోపిక్ కళ్లకు కడుతుంది' అని తెలిపింది శ్రద్ధాకపూర్.

## పొగడ్తల వెనక అంతర్యమేమిటి?



ప్రస్తుతం 'ధురంధర్: ది రివేంజ్' సినిమా బాక్సాఫీస్ రేసులో దూసుకుపోతున్నది. పలువురు అగ్ర హీరోలు సోషల్‌మీడియా వేదికగా ఈ సినిమాపై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. బాలీవుడ్ మొదలుకొని దక్షిణాది వరకు ఇదే ధోరణి కనిపిస్తున్నది. మరోవైపు 'ధురంధర్: ది రివేంజ్' ప్రాపగాండా మూవీ అని, ఓ రాజకీయ పార్టీ భావజాలాన్ని వ్యాప్తి చేయడానికి ఉద్దేశించినదని సోషల్‌మీడియాలో పెద్ద ఎత్తున చర్చ నడుస్తున్నది. గత కొన్నేళ్లుగా ప్రణాళిక ప్రకారం వస్తున్న ప్రాపగాండా సినిమాల పరంపరలో 'ధురంధర్' ఒకటని సామాన్య ప్రజానీకంతో పాటు పలువురు మేధావులు సైతం అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ నటుడు ప్రకాష్‌రాజ్ తన ఎక్స్ ఖాతాలో ఈ సినిమా గురించి ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు.కొందరు తెలుగు అగ్ర హీరోలు 'ధురంధర్' చిత్రాన్ని అదే పనిగా పొగడటం వెనకున్న ఆంతర్యమేమిటని పరోక్షంగా ప్రశ్నించారు. 'తెలుగు హీరోలు జూనియర్ ఎన్టీఆర్, విజయ్ దేవరకొండ, రామ్‌చరణ్ 'ధురంధర్' సినిమాను ప్రశంసిస్తూ ట్వీట్‌లు చేశారు. ఇదే స్థాయిలో ఏ బాలీవుడ్ హీరో అయినా ట్వీట్ చేశాడా? అని ఓ ఎక్స్ యూజర్ చేసిన పోస్ట్‌పై ప్రకాష్‌రాజ్ స్పందించారు. ' ఆబ్లిగేషన్ (తప్పనిసరిగా పూర్తి చేయాల్సిన బాధ్యత లేదా పని) తాలూకు సంకేతాలు దక్షిణాదికి కూడా వ్యాపించాయని అర్థమవుతున్నది' అంటూ ప్రకాష్‌రాజ్ వ్యంగ్యాత్మక ధోరణిలో ఆ పోస్ట్‌పై ప్రతిస్పందించారు. ఓ రాజకీయ పార్టీ ప్రోద్బలంతోనే 'ధురంధర్: ది రివేంజ్' చిత్రంపై సినిమా తారలు మూకుమ్మడిగా పొగడ్తలు కురిపిస్తూ సోషల్‌మీడియాలో పోస్ట్‌లు పెడుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రకాష్‌రాజ్ చేసిన ట్వీట్ వైరల్‌గా మారింది.

## అమ్మమ్మ ఇచ్చిన చీర అప్పుడు కట్టుకుంటా!



లేడీ పవర్‌స్టార్ సాయి పల్లవి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. టాలీవుడ్, కోలీవుడ్‌లతో తనకంటూ ప్రత్యేక క్రేజ్‌ను సొంతం చేసుకొని బాలీవుడ్‌లోనూ పాగా వేసింది. బాలీవుడ్ రామాయణ్‌తో పాటు ఆమిర్‌ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ మూవీలోనూ నటిస్తుంది. జునైద్, సాయిపల్లవి జంటగా నటించిన 'ఏక్‌దిన్'తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ నటి పంచుకున్న కబుర్లివి... ఈరోజు ఈ స్థాయిలో ఉన్నామంటే మన అభిమానులే కారణం. మనల్ని వారు అనుసరిస్తుంటారు. మనం తీసుకునే ఆహారం, వాడే సౌందర్య సాధనాలు సహా.. అభిమానులకు మనం ఆదర్శంగా ఉండాలి. అందుకే రూ.2 కోట్లు ఆఫర్ చేసినా ఓ ఫెయిర్‌నెస్ క్రీమ్ యాడ్‌ను తిరస్కరించాను. రంగు అనేది అందానికి కొలమానం కాదన్నదని నా భావన. మేకప్ లేకుండా తెరపై కనిపించినప్పుడే మనలోని ఆత్మవిశ్వాసం రెట్టింపవుతుంది. మాది ఊటీకి దగ్గర్లోని కోటగిరి గ్రామం. మా అమ్మ నర్తకి. ఆమె పుట్టపర్తి సాయిబాబా భక్తురాలు కావడం వల్ల నా పేరు సాయి పల్లవి అని పెట్టింది. చిన్నప్పటినుంచి అమ్మ నాట్యం చూస్తూ పెరగడం వల్ల నాకూ ఆ కళపై ఆసక్తి కలిగింది. అలా నాట్యం నేర్చుకొని స్కూల్లో జరిగే పోటీల్లో బహుమతి దక్కించుకునేదాన్ని. ఓసారి నా డ్యాన్స్ చూసిన ఓ సినిమా ఏజెన్సీ వాళ్లు చిన్నపాత్ర కోసం అడిగారు. ఇంట్లోవాళ్లు వద్దన్నా.. లెక్కల క్లాస్ తప్పించుకోవచ్చనే ఆలోచనతో అమ్మను బలవంతంగా ఒప్పించి తెరపై తొలిసారి కనిపించా.సినిమాల్లోకి రావాలని కోరిక ఉన్నా.. నా వాయిస్, వస్త్రధారణ, ముఖంపైన మొటిమలు, ఇవన్నీ చూసి ప్రేక్షకులు నన్ను ఆదరిస్తారా? లేదా? అనే ఆందోళన ఉండేది. నాకు నేనే నచ్చకపోతే ఇక ప్రేక్షకులకు ఏం నచ్చుతాననే ఆత్మన్యూనతతో ఉండేదాన్ని. కానీ, 'ప్రేమమ్' దర్శకుడు ఎంతో నమ్మకంతో నన్ను ఆ సినిమాకు ఎంపిక చేశారు. ఆ చిత్రం చూసిన వాళ్లంతా 'సాయి పల్లవి మా ఇంటి అమ్మాయిలా కనిపించింది' అని చెబితే సంతోషం కలిగింది. నాకు 21 ఏళ్లున్నప్పుడు, పెళ్లికి కట్టుకోమని అమ్మమ్మ ఒక చీరను బహుమతిగా ఇచ్చింది. అప్పుడు నేను ఎంబీబీఎస్ చదువుతున్నా. ఏదో ఒకరోజు జాతీయ అవార్డు అందుకుంటానని సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పుడే అనుకున్నాను. అ సమయంలో కచ్చితంగా అమ్మమ్మ ఇచ్చిన చీర కట్టుకొని ఆ అవార్డు అందుకోవాలని నిర్ణయించుకున్నా. అది నా కోరిక. సినిమా అవకాశాల కోసం పొట్టి డ్రెస్ వేసుకోవడం, స్కిన్ షో చేయడం వంటి వాటికి నేను దూరం. లగ్జరీలకు దూరంగా సింపుల్ లైఫ్ అంటేనే నాకు ఇష్టం. నేను ధరించే దుస్తులే నన్ను రక్షిస్తాయని నమ్ముతా. వాటినే ఇష్టపడతాను కూడా. 'ఏక్‌దిన్' సినిమాలో నా నటనను కొత్తగా చూడబోతున్నారు. ఇందులో రోహన్‌గా జునైద్, మీరా పాత్రలో నేను సహోద్యోగులుగా మీకు కనిపిస్తాం. నటనతో పాటు ఇతర అభిరుచులకూ ప్రాధాన్యం ఇస్తుంటాను. తేనెటీగల పెంపకం పట్ల ఆసక్తి పెంచుకున్నా. బన్‌మస్కా, కొబ్బరినీళ్లు అంటే ఎంతో ఇష్టం. ఫ్రెండ్స్‌తో బయటికి వెళ్లిన ప్రతిసారీ వాటిని రుచిచూస్తా. నిద్రకు చాలా ఇంపార్టెన్స్ ఇస్తా. రోజూ రాత్రి తొమ్మిదింటికే పడుకుంటా. డ్యాన్స్, యాక్టింగ్ కాకుండా యోగా, ధ్యానం అంటే కూడా ఇష్టమే. ఒత్తిడిని దూరం చేసే ఈ రెండిటి గురించి లోతుగా తెలుసుకుంటుంటాను.

## కాశీపుర వీధుల్లో పోరాటాలు..



'వారణాసి' షూటింగ్‌ను చకచకా పరుగులు పెట్టిస్తున్నారు దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి. ఇప్పటికే సౌతాఫ్రికాలోని దట్టమైన అడవుల్లో, ఐరోపా మంచు కొండల్లో.. జార్జియా, అంటార్కిటికా తదితర ప్రాంతాల్లో నెలల తరబడి మకాం వేసి మరీ 70శాతం చిత్రీకరణను పూర్తి చేశారు రాజమౌళి. కథానుగుణంగా వీటిలోని కొన్ని ప్రాంతాల్లో మహేష్ సరికొత్త మేకోవర్‌లో కనిపిస్తారట. ఓ ఎపిసోడ్‌లో లాంగ్ హెయిర్‌తో, మరో ఎపిసోడ్‌లో గడ్డంతో కనిపిస్తారని, అది కూడా కథలో భాగమేనని మేకర్స్ చెబుతున్నారు. విజువల్ ఎఫెక్ట్స్‌కి ఈ కథలో బోల్డంత ప్రాధాన్యత ఉన్నా కూడా, సహజత్వం కోసం ఎక్కువశాతం లైవ్ లొకేషన్స్‌లోనే రాజమౌళి చిత్రీకరణ జరిపినట్టు తెలిసింది. ఇక తదుపరి షెడ్యూల్ వివరాల్లోకెళ్తే.. ఈ షెడ్యూలంతా వారణాసిలోనే జరుగుతుందట. గంగాఘాట్‌లలో కీలక సన్నివేశాలను చిత్రికరించబోతున్నారట. అలాగే.. కాశీలోని కొన్ని పురాతన కట్టడాలు, గంగాహారతి, కాశీ పురవీధుల్లో మహేష్ యాక్షన్ సన్నివేశాలు ఈ షెడ్యూల్‌లో పూర్తి చేస్తారట. దీంతో షూటింగ్ దాదాపు పూర్తవుతుందని తెలిసింది. తర్వాత ఈ గ్లోబల్ అడ్వెంచర్ కోసం వియత్నాం, థాయిలాండ్‌ల్లోని జలపాతాలు, గుహల నేపథ్యంలో కొన్ని సాహసోపేతమైన సన్నివేశాలను తీస్తారట. దాంతో సినిమా పూర్తవుతుంది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా శరవేగంగా జరుగుతోంది. 2027 ఏప్రిల్ 7న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న విషయం తెలిసిందే.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103